# ప్రజాశక్తి

బుధవారం 12 ఏప్రిల్ 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

# నిధుల కొరత

◆ రూ.33 కోట్లకు ఆర్‌డబ్ల్యుఎస్ ప్రతిపాదనలు ◆ విడుదల చేయని జెడ్‌పి
◆ వేసవొచ్చినా కదలని తాగునీటి పథకాల పనులు

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

వేసవి రోజులు రావడానికి ముందే తాగునీటి వనరులను సిద్ధంచేయాల్సిన గ్రామీణ తాగునీటి సరఫరా (ఆర్‌డబ్ల్యుఎస్) విభాగం డబ్బుల్లేక చతికిలపడింది. తాగునీటి వనరుల మరమ్మతులకు ప్రభుత్వం నుంచి డబ్బులురాక, జిల్లా పరిషత్ నిధులు విడుదల కాక రక్షిత మంచినీటి పథకాలు (సిపిడబ్ల్యు) మరమ్మతులు, నిర్వహణ చేయలేని అచేతనస్థితిలో వుంది. వేసవి రోజుల్లో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా బోర్లు, బావులు, సిపిడబ్ల్యు, పిడబ్ల్యుఎస్ పథకాల తీరు మెరుగుపర్చే పని ఫిబ్రవరి నెలాఖరుకు పూర్తిచేయాల్సి వుంది. డబ్బుల్లేకపోయినా తమ పరిధిలో చేయదగిన క్రాస్ ప్రోగ్రాం కింద బోర్ల నిర్వహణ వరకు అనకాపల్లి ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు చేపట్టారు. తెలిసిన కాంట్రాక్టర్, వ్యాపారులను బతిమలాడుకొని పనిముట్లు, బోర్ల మరమ్మతు పనుల వరకు చేయగలిగారు. తలకు మించిన భారం కావడంతో సిపిడబ్ల్యుఎస్ పథకాల నిర్వహణను వదిలేశారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలోని 43 సిపిడబ్ల్యు పథకాల నిర్వహణకు జిల్లా పరిషత్ నుంచి నిధులు రాకపోవడంతో ఆ పథకాల పనుల జోలికి వెళ్లలేదు.

ఉమ్మడి విశాఖ జిల్లాలో 43 సిపిడబ్ల్యు పథకాల నిర్వహణకు దాదాపు రూ.33 కోట్లు అవసరమని ప్రతిపాదనలు ఆర్‌డబ్ల్యుఎస్ మిగతా 2లో..

## నేడు జి.సుబ్బారావు సంతాప సభ

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు రాక**

ప్రజాశక్తి - గాజువాక : సిపిఎం గాజువాక సీనియర్ నాయకులు జి.సుబ్బారావు సంతాప సభ బుధవారం ఉదయం 10:30 గంటలకు షీలానగర్‌లోని ఆయన స్వగృహానికి సమీపంలో ఉన్న పోస్ట్ ఆఫీస్ గ్రౌండ్ వద్ద జరుగనుంది. ఈ సభకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గు నాయుడు, తదితరులు హాజరుకానున్నారు.

దీనికి సంబంధించిన ఏర్పాట్లను మంగళవారం సిపిఎం గాజువాక జోన్ కార్యదర్శి ఎం.రాంబాబు, ప్రజాశక్తి బ్రాంచి మేనేజర్ ఎం.వెంకటేశ్వరరావు పరిశీలించారు. సభకు పెద్ద ఎత్తున ప్రజలు రానుండటంతో ఇప్పటికే సుబ్బారావు కుటుంబీకులు పెద్ద ఎత్తున టెంట్లు వేశారు. ఇతర సౌకర్యాలు కల్పించారు. ఈ క్రమంలోనే పలువురు సుబ్బారావుతో ఉన్న అనుబంధాన్ని వివరించారు. ఆయన మృతి మిగతా 2లో..

మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు

## ఉక్కుపై తెలంగాణ ప్రభుత్వ ప్రకటన హర్షణీయం

▶ వార్త మెయిన్‌లో...

## స్టీల్‌ప్లాంట్‌కు సింగరేణి డైరెక్టర్ల బృందం

▶ వార్త మెయిన్‌లో...







## మొదటి పేజీ తరువాయి..

### నిధుల కొరత

విభాగ అధికారులు జిల్లా పరిషత్‌కు పంపారు. వేసవి రోజులొచ్చినా ఇంతవరకు ఆర్‌డబ్ల్యుఎస్ ప్రతిపాదిత నిధులకు పరిపాలనా ఆమోదం ఇవ్వలేదు. దీంతో సిపిడబ్ల్యుఎస్ పథకం పనుల మరమ్మతులు, విడిభాగాల కొనుగోలు వంటి పనులేవీ చేపట్టలేదు. బిల్లులు సకాలంలో విడుదలకానందున తెలిసిన కాంట్రాక్టర్లు కూడా పనులు చేసేందుకు ముందుకురావడంలేదు. అనకాపల్లి జిల్లాలో 29, పాడేరు డివిజన్‌లోని 11, విశాఖపట్నం జిల్లాలోని మూడు రక్షిత మంచినీటి పథకాల నిర్వహణకు రూ.33 కోట్లు అవసరంకానుంది. ఈ పథకాల నిర్వహణ చూడాల్సిన జిల్లా పరిషత్ వద్ద కూడా నిధుల్లేకపోవడంతో ప్రతిపాదిత పనులకు నిధులు ఇవ్వలేదు. 15వ ఆర్థిక సంఘం నిధులు జెడ్‌పికి సరిగా జమకావడంలేదు. 2021-22లో జమైన రూ.26 కోట్లలో మార్చి నెలాఖరున పాత బకాయిల్లో పది కోట్ల రూపాయలు చెల్లించింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో పైసా కూడా జెడ్‌పి ఖాతాలో జమకాలేదని అధికారులు చెబుతున్నారు. దీంతో జెడ్‌పి కింద చేపట్టాల్సిన పనులేవీ చేపట్టలేకపోతున్నామని తెలిపారు. తాగునీటి పథకాలు నిర్వహణ వీలైనంత తొందరగా మెరుగుపర్చకపోతే, రాబోయే వేసవి రోజుల్లో తాగునీటి సమస్య గ్రామీణ ప్రాంతాల్లో తీవ్రంకానుంది. సిపిడబ్ల్యు పథకాల నిర్వహణ, మరమ్మతుల నిమిత్తం వచ్చిన రూ.33 కోట్ల ప్రతిపాదనలపై త్వరలో నిర్ణయం తీసుకొని నిధులు విడుదల చేస్తామని జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వహణాధికారి పి.శ్రీరామమూర్తి 'ప్రజాశక్తి'కి తెలిపారు.



ఏర్పాట్లును పరిశీలిస్తున్న రాంబాబు, వెంకటేశ్వరరావు

### నేడు జి.సుబ్బారావు సంతాప సభ

తీరని లోటని పేర్కొన్నారు.

**సుబ్బారావు పోరాట యోధుడు**

సుబ్బారావు అలుపెరగని పోరాటయోధుడు. నిరంతరం ప్రజల కోసం పనిచేసిన వ్యక్తి. ఎంత పెద్ద సమస్య అయినా పరిష్కరించే వరకూ నిద్రపోయేవారు కాదు. ఆయన నాకు 1985 నుంచి పరిచయం. నేను డాక్‌యార్డులో ఉద్యోగం చేస్తూ సుబ్బారావుగారితో పలు కార్యక్రమాల్లో పాల్గొనేవాడిని. చాలా మంచి వ్యక్తి. పేదల ఇళ్ల తొలగింపు సమయంలో పారిశ్రామిక ప్రాంతంలో గట్టిగా పోరాడారు. చాలా మందికి ఉచితంగా ఇళ్ల స్థలాలు ఇప్పించారు. ఆయన మృతికి నివాళి అర్పిస్తున్నా.

**దాసరి అప్పారావు, సిపిఎం నాయకులు, అక్కిరెడ్డిపాలెం**

**దశిమకొండ నిర్మాణంలో కీలక పాత్ర**

దశిమికొండ నిర్మాణంలో సుబ్బారావు కీలకపాత్ర పోషించారు. ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నారు. చివరకు పాకలు వేసి నిర్మాణం చేపట్టారు. తర్వాత మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేశారు. ఎర్రగడ్డ కాలనీ, స్వతంత్ర నగర్, దశిమకొండ, రాసాలమ్మ కాలనీల్లో పట్టాల కోసం తీవ్ర కృషి చేశారు. గాజువాకలో సిఐటియు భవన నిర్మాణంలో కీలకపాత్ర పోషించారు. జీవితాంతం పేదల పక్షానే నిలిచారు. ఆయనతో భూ పోరాటంలో కలిసి పనిచేశాం. నిర్బంధాన్ని ఎదుర్కొన్నాం. గొప్ప నిబద్ధత కలిగిన వ్యక్తి.

**పి.శేషారత్నం, సిపిఎం నాయకులు**

### కెజిహెచ్‌కు బారికేడ్లు అందజేత

**ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ :** నగరంలోని కళా హాస్పిటల్ యాజమాన్యం సామాజిక బాధ్యతలో భాగంగా కింగ్ జార్జ్ హాస్పిటల్ (కెజిహెచ్)కు పది ట్రాఫిక్ బారికేడ్లు అందించింది. అంబులెన్స్, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ సజావుగా వెళ్లేందుకు ఉపయోగపడే ఈ బారికేడ్లను విరాళంగా అందించిన కళా హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ పివి.రమణమూర్తిని కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్ కుమార్ అభినందించారు.

కళా ఆసుపత్రి అందజేసిన బారికేడ్లు

# ఉక్కుపై కేంద్రం కుట్రలను తిప్పికొడతాం

**ప్రజాశక్తి - కలెక్టరేట్ :** వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పన్నుతున్న కుట్రలను తిప్పికొడతామని సిఐటియు మద్దిలపాలెం జోన్ కార్యదర్శి పి.వెంకటరావు అన్నారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన రిలే దీక్షలు మంగళవారానికి 740వ రోజుకు చేరాయి. దీక్షల్లో సిఐటియు మద్దిలపాలెం జోన్ నాయకులు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న కార్మికులు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ప్రైవేట్‌పరం కాకుండా రక్షించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఆశించిన స్థాయిలో చొరవ చూపడం లేదన్నారు. పొరుగునున్న తెలంగాణ ప్రభుత్వం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేస్తున్న పోరాటాన్ని జగన్ ప్రభుత్వం గమనించాలన్నారు. ప్రభుత్వ రంగంతోనే దేశ ఆర్థిక వ్యవస్థ బాగుపడుతుందన్నారు. కార్యక్రమంలో సంఘం జోన్ నాయకులు వి.కృష్ణారావు, కె.కుమారి, అనపర్తి అప్పారావు, పితాని అప్పారావు, ప్రొఫెసర్ ఎస్.సూరప్పడు, డి.విజ్ఞానంద్ పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధి శిక్షణకు ఎంఒయు

**ప్రజాశక్తి-అచ్యుతాపురం, విశాఖ కలెక్టరేట్**

ఎంఎస్ఎంఇ టెక్నాలజీ సెంటర్, విశాఖపట్నం బిఎస్ఎన్ఎల్ మధ్య మంగళవారం ఎంఒయు కుదిరింది. నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగాలలో బిటెక్, డిప్లొమా చదువుతున్న విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్స్ ఎంఒయు ప్రకారం అందజేయనున్నట్లు ఎంఎస్ఎంఇ టెక్నాలజీ సెంటర్ డిజిఎం జి.ప్రసాదరెడ్డి తెలిపారు. ఈ సదావకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు, చదువుతున్న విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జి.ప్రసాదరెడ్డి, బిఎస్ఎన్ఎల్ తరపున డిజిఎం సత్యప్రసాద్, ఎజిఎం బిఎస్ శ్రీనివాస్, ఎస్‌డిఇ తిరుపతినాయుడు తదితరులు పాల్గొన్నారు. 2019లో అచ్యుతాపురం సెజ్‌లో 20 ఎకరాల విస్తీర్ణంలో రూ. 250 కోట్లతో ఎంఎస్ఎంఇ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటైంది. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు కావలసిన టెక్నాలజీ సహకారం అందిస్తోంది. పరిశ్రమలకు అవసరమైన యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తోంది.

ఒప్పంద పత్రాలతో ప్రతినిధులు

### అంబేద్కర్ జయంతి వేడుకలకు ఏర్పాట్లు

**ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ :** అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో బిఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఈ నెల 14న విశాఖ నగరంలో ఘనంగా నిర్వహిస్తున్నట్టు సొసైటీ అధ్యక్షులు బొడ్డు కల్యాణరావు తెలిపారు. ఆరోజు ఉదయం 8 గంటలకు ఎఐసి కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాల వేని వేడుకలను ప్రారంభిస్తామన్నారు. సాయంత్రం 4 గంటలకు అక్కడి నుంచి ఆశీల్‌మెట్ట మీదుగా రామాటాకీస్ వద్ద ఉన్న అంబేద్కర్ భవన్ వరకూ ర్యాలీ చేపడతామన్నారు. 6 గంటలకు అక్కడ సభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జున, జివిఎంసి కమిషనర్, అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ కోశాధికారి జి.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ తదితరులు హాజరవుతారన్నారు. వీరితోపాటు ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రతినిధులు భయ్యా మల్లయ్య, కె.వెంకటేశ్వర్లు, కె.దేవుడు, కె.అప్పలకొండ, మాస ప్రకాష్ రావు, వి.దామోదరం తదితరులు పాల్గొంటారని తెలిపారు.

### జిఎస్ఎన్.రాజుతో విక్రమ్ భేటీ

**ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ :** సెంచూరియన్ యూనివర్సిటీ ఆహ్వానం మేరకు వైసిపి యూత్ వింగ్ జోనల్ ఇన్‌చార్జ్ అవనాపు విక్రమ్ మంగళవారం వర్సిటీని సందర్శించారు. ఆయనకు వీసీ జిఎస్ఎన్. రాజు, వర్సిటీ సిబ్బంది ఘన స్వాగతం పలికారు.

# జి 20 పనుల్లో అవినీతిపై విచారణ జరపండి

**ప్రజాశక్తి - కలెక్టరేట్ :** జి 20 సన్నాహక సదస్సు సందర్భంగా జివిఎంసి చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల్లో జరిగిన భారీ అవినీతి, అక్రమాలపై న్యాయ విచారణ జరిపి వాస్తవాలను నగర ప్రజలకు తెలియజేయాలని సిపిఐ నగర కార్యదర్శి ఎం.పైడిరాజు డిమాండ్ చేశారు. మంగళవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ఆ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. పనుల విషయంలో జివిఎంసి చట్ట విరుద్ధంగా వ్యవహరించిందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రెహమాన్, కె.సత్యాంజనేయ, జి.రాంబాబు పాల్గొన్నారు.

**రూ.100 కోట్లు దోపిడీ**

జి 20 సదస్సు నిర్వహణ పేరుతో రూ.100 కోట్లను జివిఎంసి కమిషనర్, షాడో మేయర్ కలిసి దోచుకున్నారని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఆరోపించారు. మంగళవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతిని ప్రశ్నిస్తున్న తనను జివిఎంసి కమిషనర్ పిచ్చికుక్క, నాన్సెన్స్ అంటూ సంబోధించడం దారుణమన్నారు. తాను వాస్తవాలు చెబుతుంటే రూ.కోట్లు డబ్బులు వసూలు చేస్తున్నానని, బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడుతున్నానని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. తాను డబ్బులు అడిగిన ఆధారాలు ఉంటే చూపాలని నిలదీశారు. సమావేశంలో పార్టీ నాయకులు భోగిల శ్రీనివాస పట్నాయక్, రూప, బంటు రవి, పోతు ప్రకాష్ పాల్గొన్నారు.

### నేడు ఎస్‌పి మురళీకృష్ణ బాధ్యతల స్వీకరణ

**ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి :** అనకాపల్లి జిల్లా ఎస్‌పిగా కెవి మురళీకృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇక్కడ ఎస్‌పిగా పనిచేసిన గౌతమి శాలిని ఎపిఎస్‌పి 16వ బెటాలియన్ కమాండెంట్‌గా ప్రభుత్వం బదిలీచేసింది. ఆమె స్థానంలో మరళీకృష్ణ వస్తున్నారు. అలాగే జాయింట్ కలెక్టర్‌గా ఎం.జాహ్నవి గురువారం బాధ్యతలు చేపట్టనున్నారు.

### రోబోటిక్ ప్రాజెక్టు ప్రారంభం

**ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ :** కెకెఎల్ ఎలక్ట్రికల్ లిమిటెడ్‌గా గతంలో పేరుగాంచిన ఎడ్వెన్సా ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ బిగ్ ఫోర్ కన్సల్టింగ్ కంపెనీతో వ్యూహాత్మక రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్ స్పేస్‌లో ప్రాజెక్టు ప్రారంభించింది. ఈ సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఉప్పులూరి శ్రీనివాస శ్రీకాంత్ విశాఖలో మీడియాతో మాట్లాడారు. ఆల్ ఫిజికల్ రోబోట్‌లతో కూడిన డిజిటల్ వర్క్‌ఫోర్స్‌తో శ్రామిక శక్తి ఉత్పాదకతను పెంపొందించే విధానాన్ని మార్చడానికి చొరవ ప్రారంభించామన్నారు. మనుషుల మాదిరిగానే సాఫ్ట్‌వేర్ రోబోట్లు అన్నీ అర్థం చేసుకుంటాయన్నారు.

**IN THE HONOURABLE COURT OF SENIOR CIVIL JUDGE NARSIPATNAM**
**O.S. 4 / 2023**

**Between:**
Bavirisetti Venkata Narayana Murthy @ Nanaji and 2 others . . . Plaintiffs
**And:**
Bavirisetti Bapanna Setti & another . . . Defendants
To,
**D-2: Baviriseeti Nageswara Rao @ Nagu**
S/o. Muthannna Seeti, 57 years, Hindu, Anakapalle District (whereabouts not known)
In the above O.S. 4/2023 summonses were not served on you. Hence as per the orders of the Honourable Court, you are requested to appear before the Honourable Court in order to defend your case. The above matter is stands posted to **24-4-2023** for your appearance this publication is issued by way of substituted service. On your failure, you will be set exparte
**K.SREE RAMAMURTHY**
Advocate for Plaintiffs
Narsipatnam
Cell : 9247474234
Narsipatnam
Dt. 11-4-2023

**IN THE HONOURABLE COURT OF THE X ADDITIONAL DISTRICT JUDGE AT ANAKAPALLI**
**O.S. No. 28 / 2022**

**Between :**
**Jajula Satya Rao (Aadhaar Card No. 5976 5111 2175)**
S/o. J.Venkata Ramana @ Chinna Ramana Late, Hindu, aged 63 years Residing at D.No. 4-62/B, Jajulavanipalem, Desapatrunipalem Post, Paravda Mandal, Visakhapatnam - 531021 (Earlier Visakhapatnam District), Anakapalli District and 4 others ...Plaintiffs
**And:**
**(7) Jajula Jagadeesh Kumar**
S/o. J.Venkata Ramana, Hindu, aged about 32 years Residing at behind Ramalayam, Desapatrunipalem Post, Paravda Mandal, Visakhapatnam - 531021 (Earlier Visakhapatnam District), Anakapalli District . . . Defendant-2
I, M.V.Jagannadha Rao, Advocate D.No. 29-2-34, Opp. Dist. Court Main Gate, Visakhapatnam, filed the above suit i.e. O.S. 28/2022 against the defendant-7, which is pending the Honourable Court of X Additional District Judge at Anakapalli. The Defendant-7 is avolding to take summons of the said court, therefore this paper publication given, the ADJOURMENT DATE IS 18-04-2023 at 10-30 A.M. you or your advocate has to attend before the said court without fail or else the above suit will be decided in your absence.
(By Order of the Hon'ble Court)
**M.V.JAGANNADHA RAJU**
Advocate for the Plaintiff
Visakhapatnam.
**Cell: 8074599693.**

**IN THE COURT OF THE VIII ADDITIONAL DISTRICT JUDGE AT VIJAYAWADA.**
**MVOP No.524/2018**

Between:-
Kota Jaya Prakash ...Petitioner
And
1)M.Krishnaiah
2)T.Krishna Prasad
3)M/s National Insurance Co.Ltd,
4)Pasina Chinna Appanna, S/o Dasu Driver, D.No.2-15-33, MVP Colony, Visakhapatnam.
...Respondents
పై నంబరు గల పిటీషన్‌ను తనకు జరిగిన యాక్సిడెంటు ద్వారా తగిలిన దెబ్బలకు సంబంధించి జరిగిన నష్టమునకు గాను నష్టపరిహారం నిమిత్తం పిటీషనరు శ్రీ కోర్టువారి ఎదుట పిటీషన్‌ను దాఖలు చేసినారు. సదరు యాక్సిడెంటు చేసిన బండి తాలూకా డ్రైవరు అయిన Pasina Chinna Appanna, S/o Dasu Driver, D.No.2-15-33, MVP Colony, Visakhapatnam. శ్రీ కోర్టువారి నోటీసులు అందుకొనక జాప్యం చేయుచున్నారు. సదరు రెస్పాండెంటు నెం.4 హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు 20-04-2023 వాయిదా వేసినారు. కావున రెస్పాండెంటు నెం.4 స్వయముగా గాని ప్లీడరు గారి ద్వారా కాని శ్రీ కోర్టువారి ఎదుట తేది:20-04-2023 ఉదయం 10-30నిIIలకు హాజరు కావలెను. అట్లు హాజరు కాని ఎడల రెస్పాండెంటు నెం.4 పరోక్షమున శ్రీ కోర్టువారు తీర్మానించెదరు.
వాయిదా తేది:20-04-2023
(శ్రీ కోర్టువారు ఉత్తర్వులతో ప్రకటించడమైనది)
**Mr.R.V.Rama Krishna,**
**J.Dilip Kumar,**
**Advocates,**
**Kaspavari Street,**
**Governorpet,**
**Vijayawada-520002,**
**Cell.No.9440175910.**

# తగరపువలస హైవేలో అవస్థలు

- జంక్షన్‌కు రావాలంటే ప్రయాస
- బస్ కోసం డివైడర్లు దాటాల్సిందే..
- ఇబ్బంది పడుతున్న వృద్ధులు

ప్రజాశక్తి -తగరపువలస : జాతీయ రహదారుల విస్తరణతో తగరపువలసలో ఇంతవరకు లేని ఇబ్బందులు వచ్చిపడ్డాయి. స్థానిక వెంకటేశ్వర మెట్ట, జీడి పప్పుల దుకాణాల వద్ద బస్సుల కోసం నిల్చునే ప్రయాణికులు పడుతున్న అవస్థలు అన్నీ ఇన్నీ కావనే చెప్పాలి. విశాఖ నుంచి విజయనగరం, శ్రీకాకుళం వెళ్లేందుకు స్థానిక జంక్షన్ నుంచి అనేక వ్యయ ప్రయాసలకోర్చి వెళ్లే ప్రయాణికులు అవసరమైన బస్ కోసం గంటల తరబడి ఎదురు చూడాల్సిందే. తగరపువలసలో దిగే ప్రయాణికులు ఉంటేనే ఇక్కడ బస్ ఆగుతుంది. లేకుంటే ఆగే పరిస్థితి లేదని పలువురు ప్రయాణికులు అంటున్నారు. వెంకటేశ్వర మెట్ట వద్ద బస్ షెల్టర్ ఉంది. జీడి పప్పు దుకాణాల వద్ద బస్టాప్ లేక పోవడంతో బస్సుల కోసం ఎండ, వానల్లో ఉండాల్సిందే.

**బస్సులు నిలిపేది ఓ చోట.. షెల్టర్ మరో చోట...**

నాలుగు లైన్ల జాతీయ రహదారి విస్తరణ ఎవరి ప్రయోజనాల కోసం చేశారన్న విమర్శలు ఉండనే ఉన్నాయి. విమర్శలకు ఆస్కారమిచ్చేలా ఉంది ప్రస్తుత పరిస్థితి. నాలుగో లైన్ రోడ్డు వెంకటేశ్వర మెట్ట బస్ షెల్టర్ వద్ద విజయనగరం, శ్రీకాకుళం వెళ్ళే ప్రయాణికులు ఉంటే, మూడో లైన్‌లో ఒక్కోసారి బస్సులు వస్తున్నాయని, ఇక్కడ ఉంటే వేరే లైన్‌లో బస్సులు వస్తున్నాయని, వచ్చే బస్సులు నిలుపుతారన్న నమ్మకం లేక ఒక్కో సారి ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తుందని పలువురు ప్రయాణికులు వాపోయారు.

**జంక్షన్‌కు రావాలంటే అవస్థలే...**

స్థానిక జంక్షన్ నుంచి అటు వెంకటేశ్వర మెట్ట, ఇటు జీడి పప్పు దుకాణాల వద్దకు బస్సు కోసం వెళ్ళాలన్నా, అక్కడ బస్సు దిగి జంక్షన్‌కు వెళ్ళాలన్నా సుమారు 2 కిలోమీటర్ల పైగా దూరం ఉంటుంది. ప్రస్తుత ఎండాకాలంలో ఇంత దూరం నడచి వెళ్ళాలంటే ఎంత ఇబ్బందో వేరేగా చెప్పనక్కరలేదు.

**దూర దృష్టి లేకనే...**

జాతీయ రహదారులే కాదు సాధారణ రోడ్డైనా అభివృద్ధి చేయాల్సిందే. ఇందులో వేరే అభిప్రాయానికి తావు లేదు. అయితే రోడ్ల విస్తరణ, అభివృద్ధి మెజారిటీ ప్రజలకు ఉపయోగపడాలి. ప్రస్తుత 4 లైన్ల రహదారి చూస్తే ఆ పరిస్థితి లేదనే చెప్పాలి. హైవే అధికారులకు దూర దృష్టి లేకనే అస్తవ్యస్తంగా 4 లైన్ల రహదారి విస్తరణ చేపట్టారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. అండర్ పాత్‌వేల నిర్మాణం సైతం అస్తవ్యస్తంగా, అశాస్త్రీయంగానే నిర్మించారని ప్రయాణికులు చెబుతున్నారు.

### అవస్థలు పడుతున్నాం

తగరపువలస జంక్షన్‌లోకి ఆర్‌టిసి ఎక్స్‌ప్రెస్, సాధారణ బస్సులు రాకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నాం. విజయనగరం, శ్రీకాకుళం వెళ్లాలంటే అటు జీడిపప్పు దుకాణాల వద్దకు, ఇటు వెంకటేశ్వర మెట్ట వద్దకు వెళ్లాలంటే సుమారు రెండు కిలోమీటర్ల దూరం నడిచి వెళ్ళాలి. చాలా ఇబ్బందులు పడుతున్నాం.

**జోగ వెంకటరావు**
**తగరపువలస**

### జంక్షన్ నుంచి బస్సులు నడపాలి

తగరపువలస జంక్షన్‌లో నుంచి ఆర్టీసీ బస్సులు నడపాలి. తద్వారా ఆర్టీసీకి ఆదాయం వస్తుంది. ప్రయాణికులకు సౌలభ్యం ఉంటుంది.

**కాసా శేఖర్**
**తగరపువలస**

### ఏ బస్సు ఎక్కడ ఆగుతుందో..

వెంకటేశ్వర మెట్ట వద్ద వున్న బస్ షెల్టర్ వద్ద నిల్చుంటే వేరే రోడ్డులో నుంచి బస్సులు వెళ్తున్నాయి. ఆ రోడ్డులో నిల్చుంటే బస్ షెల్టర్ ఉన్న రోడ్డులో బస్సులు వెళ్తున్నాయి. ఏ రోడ్డులో బస్సులు వెళ్తాయో తెలియని పరిస్థితి. ఆర్టీసీ అధికారులు స్పందించి గందరగోళానికి తెరదించాలి.

**ఎస్.అప్పలనాయుడు**
**చిట్టివలస**

## నేరాలు ఘోరాలు

### గల్లంతైన విద్యార్థి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం మండలం గంభీరం రిజర్వాయర్‌లో సోమవారం గల్లంతైన విద్యార్థి తరుణ్ కుమార్ మృతదేహం మంగళవారం లభ్యమైనట్లు సిఐ రామచంద్రరావు తెలిపారు. ఎన్‌డిఆర్‌ఎఫ్‌కు చెందిన 15 మంది గాలింపుచేపట్టగా మంగళవారం 10.30 గంటల సమయంలో మృతదేహాన్ని గుర్తించినట్లు చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

### విల్లాలో చోరీ

ప్రజాశక్తి -మధురవాడ : పోతిన మల్లయ్యపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ విల్లాలో చోరీ జరిగినట్లు పిఎం పాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. సిఐ రామకృష్ణ కథనం ప్రకారం... జివిఎంసి ఆరో వార్డు పరిధి మారికవలస సమీపంలో రామదుర్గ రెసిడెన్స్ విల్లాల సముదాయం ఉంది. విల్లా నంబరు 26లో చెట్టూరి సాయికృష్ణ తన కుటుంబ సభ్యులతో నివాసం ఉంటున్నాడు. కుటుంబ సభ్యులందరూ భోజనం చేసి రాత్రి నిద్రపోయారు. ఉదయం చూసేసరికి ఇల్లు చిందరవందరగా ఉంది. గుర్తుతెలియని వ్యక్తులు రాత్రి మెట్లు మార్గం ద్వారా ఇంట్లోకి ప్రవేశించి మూడు సెల్ ఫోన్లు, ఒక కెమెరా తోపాటు నాలుగున్నర తులాల బంగారం చోరీ చేసినట్లు గుర్తించి పోలీసులకు సాయికృష్ణ ఫిర్యాదు చేశారు. నేరవిభాగపు ఎస్ఐ రంభ శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రామకృష్ణ తెలిపారు.

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి- ఆనందపురం: ఆనందపురం మండలం వెల్లంకి ఎన్‌హెచ్ 16 రోడ్డులో ఎర్నిమాంబ గుడి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. ఆనందపురం నుంచి తగరపువలస వైపు వెల్లంకి సర్వీసు రోడ్డులో మరమ్మతులు చేస్తున్నారు. ఈ కారణంగా మధ్యలో సిమెంట్ దిమ్మలు పెట్టారు. ఈ రహదారిలో ప్రయాణిస్తున్న టాటా ఏసీ వాహన డ్రైవర్ నిర్లక్ష్యంగా నడిపి సిమెంట్ డివైడర్ దిమ్మను బలంగా ఢీకొట్టాడు. దీంతో వాహనం బోల్తా పడింది. డ్రైవర్ పీతల మహేష్ (38) ప్రమాద స్థలంలోనే మృతిచెందాడు. క్యాబిన్‌లో ఉన్న ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. గాయాలైన ఇద్దరిని 108లో ఎన్నార్ై హాస్పిటల్‌కి తరలించారు. డ్రైవర్ మృతదేహాన్ని భీమిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ రఘురాం ఆధ్వర్యాన సిఐ రామచంద్రరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### దొంగతనం కేసులో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఎంవిపి పోలీస్ స్టేషన్ పరిధిలో గత నెల 28న జరిగిన దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు. కేసు వివరాలను మంగళవారం సాయంత్రం నగర పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విశాఖపట్నం క్రైమ్ డిసిపి గంధం నాగన్న వెల్లడించారు. గత నెల 28న గుర్తు తెలియని వ్యక్తి కోనాడ ప్రమీల ఇంట్లో ప్రవేశించి బీరువాలోని రూ.87 వేలు విలువ చేసే 39 గ్రాముల బంగారు గొలుసును దొంగిలించాడు. ఈ మేరకు బాధితురాలు ఈ నెల 3న ఫిర్యాదు చేసింది. ఎంవిపి ఎస్ఐ కె.సురేష్ కుమార్ దర్యాప్తు జరిపి నిందితుడు గణప లక్ష్మణరావును అరెస్టు చేశారు. చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు.

### కేంద్రకారాగారం డిఎస్‌గా రత్నరాజ్

ప్రజాశక్తి - ఆరిలోవ : విశాఖ కేంద్రకారాగారం డిఎస్‌గా రత్నరాజ్ బదిలీపై వచ్చారు. విజయవాడ కేంద్రకారాగారంలో జైలర్‌గా విధులు నిర్వర్తించిన రత్నరాజ్ ప్రమోషన్‌పై విశాఖ కేంద్రకారాగారానికి వచ్చి విధుల్లో చేరారు. గతంలో విశాఖ కేంద్రకారాగారంలో డిఎస్‌గా విధులు నిర్వర్తించిన ఎం.వెంకటేశ్వరరావు అడిషనల్ ఎస్‌పిగా ప్రమోషన్ పొందారు.

### అంబేద్కర్‌పై వ్యాస రచన పోటీలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవిత విశేషాలు అంశంపై మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు క్యాంప్ కార్యాలయంలో ఆదర్శ హిందీ ప్రేమీ మండలి ఆధ్వర్యాన మంగళవారం విద్యార్థులకు తెలుగు, హిందీ భాషల్లో వ్యాస రచన పోటీలు నిర్వహించారు. భారత రాజ్యాంగరచనలో అంబేద్కర్ పాత్ర అంశంపై వక్తృత్వ పోటీలు జరిగాయి. ఆదర్శ హిందీ ప్రేమీ మండలి గౌరవాధ్యక్షులు గంటా నూకరాజు, అధ్యక్షులు కెవిఎస్ఆర్.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ పార్కు పునర్నిర్మాణం

ప్రజాశక్తి-పద్మనాభం : పద్మనాభం జంక్షన్‌లోని అంబేద్కర్ మెమోరియల్ పార్కును మండల పరిషత్ నిధులు రూ.3లక్షలతో పునర్నిర్మాణ పనులు చేపట్టినట్లు ఎంపిపి కె.రాంబాబు తెలిపారు. పాత విగ్రహాన్ని తొలగించి కొత్తది ఏర్పాటు, పార్కు అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 14న పున:ప్రారంభించనున్నట్లు తెలిపారు.

## అడవివరం ఆసుపత్రిలో కరెంట్ కష్టాలు

ప్రజాశక్తి-సింహాచలం: సింహాచలంలోని గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో మంగళవారం కరెంటు లేక రోగులు, డాక్టర్లు, సిబ్బంది ఉక్కపోతతో తీవ్ర అవస్థలు పడ్డారు. గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో జనరేటర్ ఉన్నా మెయింటెనెన్స్ లేక మూలకు చేరింది. ఉదయం 9:00 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కరెంటు లేకపోవడంతో అవస్థలు తప్పలేదు. గతంలో జనరేటర్ నిర్వహణ కోసం కొంత నిధులు సమకూర్చుకునేవారు. ప్రస్తుత వైద్యాధికారులు ఆ విధంగా దృష్టి సారించలేదు. కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స సమయంలో కరెంటు పోతే పరిస్థితి ఏమిటని రోగులు ప్రశ్నిస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని రోగులు, స్థానికులు కోరుతున్నారు.

## వెలమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి -మధురవాడ : మధురవాడ జోన్ కేంద్రంలోని గ్రేటర్ విశాఖ వెలమ సంక్షేమ సంఘం సర్వ సభ్య సమావేశంలో మంగళవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం పూర్వ అధ్యక్షుడు కరణం రామ్మోహన నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘ గత కార్యకలాపాలపై చర్చించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గ్రేటర్ విశాఖ వెలమ సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులుగా ఆనందబాబు, వంటాకుల శ్రీనివాసరావు, బండారు అనీల్ కుమార్, కరణం రామ్మోహననాయుడు, అధ్యక్షునిగా చలుమూరి నాయుడుబాబు, ఉపాధ్యక్షులుగా జక్కన దేముడునాయుడు, రంధి నాయుడు, సూరెడ్డి సత్యనారాయణ, గుళ్లపల్లి తిరుపతినాయుడు, గురువు నారాయణరావు, చొక్కాపు మన్మధరావు, కళ్ల రమణమూర్తి, తానారి రమణ, ప్రధాన కార్యదర్శిగా దొగ్గ దుర్గాప్రసాద్, సహాయ కార్యదర్శులుగా మడక ఈశ్వరరావు, బైపరెడ్డి రమేష్‌నాయుడు, కొల్లు సత్యనారాయణ, కోశాధికారిగా శిరపరపు గౌరీశంకర్, యూత్ ప్రెసిడెంట్‌గా దొగ్గ గణేష్ ఎన్నికయ్యారు.

## రాజకీయంగా ఎదుర్కోలేక ఆరోపణలు

ప్రజాశక్తి-పద్మనాభం : రాజకీయంగా ఎదుర్కోలేక మాజీ ఎంపిపి గోపిబాబు ఆరోపణలు చేస్తున్నారని ఎంపిపి కె.రాంబాబు విమర్శించారు. పద్మనాభం జంక్షన్‌లోని వైసిపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జెడ్‌పిటిసి సభ్యులు సుంకర గిరిబాబుపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు. వైసిపిని, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావును కించపరిచేలా మాట్లాడటం తగదన్నారు. ఒక ఎంపిపిగా పనిచేసిన వ్యక్తి చౌకబారు రాజకీయాలు మానుకోవాలని హితవుపలికారు. ఈ కార్యక్రమములో జెడ్‌పిటిసి ఎస్.గిరిబాబు, వైసిపి మండల అధ్యక్షులు కోరాడ లక్ష్మణరావు, నాయకులు ఈర్ల ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### ఘాట్ రోడ్‌లో 'మా నమ్మకం నువ్వే జగనన్న'

ప్రజాశక్తి-సింహాచలం: జివిఎంసి 98వ వార్డు వైసిపి అధ్యక్షులు కొలుసు ఈశ్వరరావు ఆధ్వర్యాన మంగళవారం సింహాచలం ఘాట్ రోడ్డులో 'మా నమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు తీరును, స్థానిక సమస్యలనడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కర్రి అప్పలస్వామి, పీతల అప్పలరాజు గుడ్ల గురునాథరావు బోర కృష్ణారెడ్డి ఆదినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### టీమ్ తారక్ ట్రస్ట్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం మండలం రామవరంలో ఇటీవల ప్రమాదం జరిగి తన ఒక కన్ను కోల్పోయిన నమ్మి గురువునాయుడుకు టీమ్ తారక ట్రస్ట్ సభ్యులు ఆర్థిక సాయం అందజేశారు. రామవరం గ్రామానికి చెందిన జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు టీమ్ తారక్ ట్రస్ట్ ఆధ్వర్యాన పరామర్శించి, రూ.15 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కన్ను కోల్పోయిన గురువునాయుడు కొన్ని నెలలుగా ఇంటి దగ్గరే ఉండటంతో ఆర్థిక ఇబ్బందులను గమనించిన మరో జూనియర్ ఎన్‌టిఆర్ అభిమాని నమ్మి అద్దు తన సొంత నిధులతో బియ్యం, నూనె, నెలకు సరిపడా ఇతర కిరాణా సరుకులను అందజేశాడు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు బొట్ట అప్పలరాజు మాట్లాడుతూ, దాతలెవరైనా ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమరపల్లి రాంబాబు, నమ్మి గౌరినాయుడు, అమరపల్లి దేముడు, గండ్రెడ్డి లక్ష్మణరావు, రెహమాన్, గండ్రెడ్డి శ్యామలరావు, నమ్మి స్వామినాయుడు, గొలగాని బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డ్రెయిన్లు, కల్వర్టుల నిర్మాణానికి శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న కెకె.రాజు

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 26వ వార్డు పరిధి శాంతిపురంలో డ్రెయిన్లు, కల్వర్టుల నిర్మాణానికి, చిన్నూరు మసీదులో మరుగుదొడ్లు, వాజుఖానా నిర్మాణాలకు వార్డు వైసిపి ఇన్‌చార్జి పీలా వెంకటలక్ష్మి సమక్షంలో నియోజకవర్గ సమన్వయకర్త కెకె.రాజు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కెకె.రాజు మాట్లాడుతూ, వార్డు అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కార్పొరేటర్ కె.అనీల్‌కుమార్‌రాజు, మాజీ కార్పొరేటర్ పోతు సత్యనారాయణ, బులుసు జగదీష్, ఫరూకి, ఎం.సునీల్, బొడ్డేటి కిరణ్, చిన్నూరు మసీదు ప్రెసిడెంట్ నవాబ్, ఎఇ శ్రీరామూర్తి తదితరులు పాల్గొన్నారు.

**ప్రొటోకాల్ పాటించరా? : కార్పొరేటర్**

తన వార్డులో అభివృద్ధి పనులు చేసేటప్పుడు ప్రొటోకాల్ పాటించరా అని 26వ వార్డు టిడిపి కార్పొరేటర్ ముక్కా శ్రావణి అధికారులను ప్రశ్నించారు. తన వార్డులో వైసిపి నాయకులతో శంకుస్థాపన చేయించడం బాధాకరమన్నారు. చిన్నూరు మసీదు అభివృద్ధికి రూ.20 లక్షలతో వార్డు అభివృద్ధి పనుల కింద గతంలో తాను శంకుస్థాపన చేసిన పనికే మళ్లీ వారు చేయడం రాజకీయ లబ్ధికేనని ఆరోపించారు. ప్రొటోకాల్ ఉల్లంఘనకు పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని జివిఎంసి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆమె తెలిపారు.

# పోరాట యోధుడు సుబ్బారావు

ప్రజాశక్తి - ములగాడ : ప్రజల మనిషి, పోరాట యోధుడు జి.సుబ్బారావు అని వక్తలు కొనియాడారు. జివిఎంసి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన సిఐటియు మల్కాపురం కార్యాలయంలో మంగళవారం సంతాపసభ నిర్వహించారు. ముందుగా సుబ్బారావు చిత్రపటానికి జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు పి.వెంకటరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిఐటియు మల్కాపురం జోన్ అధ్యక్షులు కె.పెంటారావు అధ్యక్షతన జరిగిన సంతాప సభలో వెంకటరెడ్డి మాట్లాడుతూ, అనుకున్న పని అయినంతవరకు సుబ్బారావు నిద్రపోయేవాడు కాదని పేర్కొన్నారు. జివిఎంసి కార్మికుల సమస్యలే కాకుండా గాజువాక, విశాఖ నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాలు, తాగు నీరు, విద్యుత్, చిరు వ్యాపారుల సమస్యలపై అనేక పోరాటాలు చేశారని తెలిపారు. నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకూ పోరాడారన్నారు. ఆయన ఆశయాల బాటలో మనమంతా నడుద్దాం అన్నారు.

సిఐటియు మల్కాపురం జోన్ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణమూర్తి మాట్లాడుతూ, తన ఆరోగ్యాన్ని లెక్క చేయకుండా నిరంతరమూ ప్రజా సేవకే అంకితమై ప్రజల మనిషిగా నిలిచారన్నారు. జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ మల్కాపురం జోన్ అధ్యక్షులు కె.రమణ, నాయకులు బి.రాంబాబు, డి.రాము, బి.సూరిబాబు, ఎ.తిరుపతిరావు, ఎన్.ఉమ, బి.శ్రీను, రవి, ఏడు వార్డుల జివిఎంసి కార్మికులు పాల్గొన్నారు.

జి.సుబ్బారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న వెంకటరెడ్డి

## మెగా కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-గాజువాక: పిఎఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యాన గాజువాక రాజీవ్ మార్గ్, భానోజీ కాలనీలో బెస్ట్ విజన్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో మంగళవారం మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి వచ్చిన పలువురికి నేత్ర పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వైసిపి గాజువాక ఇన్‌ఛార్జి తిప్పల దేవన్‌రెడ్డి, 65వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నర్సింహపాత్రుడు మాట్లాడుతూ, దుమ్ము, ధూళి, కాలుష్యం ఉన్న ప్రాంతాల్లో కంటిని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. చిన్నారుల విషయంలో తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలన్నారు. చూపు మందగించినా, తరచూ తలనొప్పి, ఇతర సమస్యలతో బాధపడుతుంటే నేత్ర వైద్యులను సంప్రదించి తగు సూచనలు, సలహాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధులు గొందేశి ధనప్రకాష్‌రెడ్డి, రామలింగరెడ్డి, ధర్మాల శ్రీనివాస్, లోకనాథం, మద్దాల అప్పారావు, నాగిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

అనకాపల్లిలో పాల్గొన్న ఎంపీ సత్యవతి, కలెక్టర్ రవి పటాన్ శెట్టి

ప్రజాశక్తి-యంత్రాంగం

**సామాజికతత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడు జ్యోతి రావు పూలే జయంతిని విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో పలుచోట్ల మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.**

**భీమునిపట్నం** : స్థానిక టిడిపి కార్యాలయంలో పార్టీ నియోజక వర్గ ఇంఛార్జి కోరాడ రాజబాబు ఆధ్వర్యాన పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గంటా నూకరాజు, పతివాడ రాంబాబు, పిట్టా సురేష్, గొలగాని నరేంద్రకుమార్, కసిరెడ్డి దామోదరరావు, బోయి వెంకటరమణ, ఎస్.జోగారావు, గండిబోయిన పోలిరాజు పాల్గొన్నారు.

స్థానిక ఎంఎంసి కార్యాలయం ఎదురుగా అంబేద్కర్ కాలనీలో పూలే జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు భాగం గోపాలరావు, భాగం లక్ష్మి, బోని ఈశ్వర్‌కుమార్, జివి.రమణ పాల్గొన్నారు.

సంగివలస అనిల్ నీరుకొండ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పూలే జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కాల్వ శ్రీరామకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయం వద్ద పూలే జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కోండ్రు రామసూరప్పడు, తమ్మిన రామలక్ష్మణరావు, అల్లిపిల్లి నరసింగరావు పాల్గొన్నారు

**సీతమ్మధార** : ముడసర్లలోవ రోడ్డులో చిట్టూరి సత్యనారాయణ ఇంటి వద్ద ఉత్తరాంధ్ర యాత సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యాన జ్యోతిరావు పూలే జయంతి నిర్వహించారు. సంఘం ఉత్తరాంధ్ర అధ్యక్షులు పిల్లి నూకరాజు, ఈశ్వరరావు, సంపంగి మంగరాజు, లావేటి నాగరాజు, పాలికల చలం, నొట్ల వరహాలు పాల్గొన్నారు.

ఉత్తర నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పార్టీ సమన్వయకర్త కెకె.రాజు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చొక్కాకుల వెంకటరావు, బాణాల శ్రీనివాసరావు, అల్లు శంకరరావు, సారిపిల్లి గోవింద్, కె.అనీల్‌కుమార్‌రాజు పాల్గొన్నారు.

**ములగాడ** : మల్కాపురం పరిధి ప్రకాష్‌నగర్ శాఖా గ్రంథాలయంలో జ్యోతి రావు పూలే చిత్రపటానికి ప్రముఖ రచయిత న్యాయవాది జికెవి.రాజు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్.భాగ్యలక్ష్మి, వై.అనసూయాదేవి, రచయిత కె.సత్తిరాజు, కార్మిక నాయకులు పి. సత్యానందం, గ్రంథాలయాధికారి అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

మల్కాపురంలో జ్యోతి రావు పూలే చిత్రపటానికి సిపిఐ ఆధ్వర్యాన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సత్యాంజనేయ, గుడాల రాంబాబు, భగ్గం సత్యానందరావు, దీవెన, గుడాల జయ, వలసన్న, డి.కనకేశ్వరరావు, నూకరాజు, రంగేలా అప్పారావు పాల్గొన్నారు

**ఉక్కునగరం** : కూర్మన్నపాలెంలోని జ్యోతి రావు పూలే విగ్రహానికి స్టీల్ ప్లాంట్ ఒబిసి ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బి.అప్పారావు, హెచ్‌ఆర్ సిజిఎం కల్లూరు శ్రీనివాసరావు, ఎస్.శ్రీనివాసరావు, ఉండవల్లి శ్రీనివాసరావు, వైఎల్.నాయుడు, కె.శ్రీనివాసరావు, ఆర్‌వి.నారాయణ, వైటి.దాస్, తౌడన్న తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న అక్కరమాని విజయనిర్మల తదితరులు

**విశాఖపట్నం:** తూర్పు నియోజకవర్గం వైసిపి కార్యాలయంలో జ్యోతి రావు పూలే చిత్రపటానికి విఎంఆర్‌డిఎ చైర్‌పర్సన్ అక్కరమాని, విజయనిర్మల, 18వ వార్డు పార్టీ అధ్యక్షులు పుక్కళ్ల ధనలక్ష్మి శంకర్ పూలమాలవేసి నివాళులర్పించారు.

**ఆరిలోవ** : జివిఎంసి 13వ వార్డు పరిధి ఎస్‌కెఎంఎల్.నగర్‌లో జ్యోతి రావు పూలే విగ్రహానికి వార్డు వైసిపి ఇన్‌ఛార్జి కెల్ల సత్యనారాయణ ఆధ్వర్యాన పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కె.శిరీషా, పిల్లి వీర్రాజు, బేత దుర్గారావు, అప్పలనాయుడు, పోలారావు తదితరులు పాల్గొన్నారు.

12వ వార్డు వైసిపి అధ్యక్షులు కన్నేటి సుబ్బారెడ్డి ఆధ్వర్యాన పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పిఐ.బాలరాజు, మోహన్, అర్జున్, రొంగళి శ్రీను పాల్గొన్నారు.

**విశాఖ కలెక్టరేట్** : జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా గ్రీన్ పార్క్ హోటల్ జంక్షన్‌లో ఉన్న ఆయన విగ్రహానికి జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, రాజాబాబు, జాయింట్ కలెక్టర్ కె.విశ్వనాథ్, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అక్కడే జరిగిన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణమూర్తి, జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు పాల్గొన్నారు. టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పూలే చిత్రపటానికి పల్లా శ్రీనివాసరావు, జిల్లా పరిషత్‌లో జరిగిన కార్యక్రమంలో జెడ్‌పి సిఇఒ మల్లికార్జునరావు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

**ఎంవిపి.కాలనీ** : వైసిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు, మాన్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు. బిజెపి కార్యాలంలో జరిగిన వేడుకల్లో ఎంపీ జివిఎల్.నర్సింహారావు మాట్లాడారు. ఏయూలోని పూలే విగ్రహానికి రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.

**నర్సీపట్నం టౌన్** : స్థానిక వైసిపి కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమాజంలో మహిళలకు సమాన గౌరవం కల్పించాలని కృషి చేసిన వ్యక్తుల్లో పూలే అగ్రస్థానంలో ఉంటారన్నారు. పూలే సేవలను కొనియాడారు.

**నర్సీపట్నం రూరల్** : జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా తన నివాసంలో పూలే చిత్రపటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**గొలుగొండ** : గొలుగొండ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకులంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి ప్రిన్సిపాల్ రామకృష్ణ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పూలే జయంతి సందర్భంగా ఏఎల్ పురం మేజర్ పంచాయతీ సర్పంచ్, జిల్లా ఎస్‌సి సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత ఘన నివాళులర్పించారు.

**అనకాపల్లి** : మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ స్ఫూర్తితో అసమానతలు రూపుమాపాలని ఎంపీ డాక్టర్ బీవీ సత్యవతి, కలెక్టర్ రవి పటాన్ శెట్టి పిలుపునిచ్చారు. స్థానిక గుండాల వీధి జంక్షన్ జీవీఎంసీ సమావేశ మందిరంలో బీసీ సంక్షేమ శాఖ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పూలే వేషధారణ చేసిన విద్యార్థినిని, పూలేపై అద్భుత ప్రసంగాలు చేస్తున్న విద్యార్థులు హర దీపిక, జ్యోత్స్నలను అభినందించారు. కార్యక్రమంలో జెడ్‌పి వైస్ చైర్పర్సన్ బివి సత్యవతి, గవర కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ బొడ్డేడ ప్రసాద్, డిఆర్‌ఒ వెంకటరమణ, బీసీ సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి, తెలుకుల కార్పొరేషన్ డైరెక్టర్ జగదీష్ పాల్గొన్నారు.

టిడిపి పార్లమెంటరీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ నారాయణరావు, కుప్పిలి జగన్మోహన్, బోడి వెంకటరావు, చదరం శివ అప్పారావు, పాల్గొన్నారు. జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ దేవరశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పూలే జీవితం అందరికీ ఆదర్శమని తెలిపారు. స్కూల్ కమిటీ చైర్మన్ కర్రి గంగాధర్ పాల్గొన్నారు.

**సబ్బవరం** : స్థానిక కెజిబివిలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి ప్రిన్సిపాల్ ఎ.మృదుల పూలమాల వేసి నివాళులర్పించారు.

**సిఐటియు ఆధ్వర్యాన**

**పరవాడ** : పరవాడ మండల కేంద్రంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి సిఐటియు ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ పూలే గొప్ప సాంఘిక విప్లవకారుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సుందరప్పు, శ్రీనివాసరావు, బలిరెడ్డి సూరి అప్పారావు, సుందరప్పు, కష్ట అప్పారావు, మంగళ శ్రీను, పి.రాంబాబు, జగప్పారావు, హేమంతు తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నంలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్ తదితరులు

# రుషిల్ డెకార్ ముఠా కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

**ప్రజాశక్తి-అచ్యుతాపురం**

స్థానిక ఎస్ఇజెడ్‌లోని రుషిల్ డెకార్ యాజమాన్యం మొండివైఖరికి నిరసనగా మంగళవారం ముఠా కార్మికులు అర్ధ నగ్న ప్రదర్శన చేశారు. గత ఏడు రోజులుగా తమకు న్యాయం చేయాలని కార్మికులు పరిశ్రమ ఆవరణలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా పట్టించుకోకపోవడంపై మండిపడ్డారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము మాట్లాడుతూ 2019 నుండి ఇస్తున్న కూలి రేట్లు యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఎస్ఇజెడ్‌లకు భూములు సేకరించే సమయంలో స్థానిక నిర్వాసితులకు 75 శాతం ఉపాధి కల్పిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, కాని నేడు ఉన్న ఉపాధిని తీసేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. పరిశ్రమ యాజమాన్యం స్థానిక ఎమ్మెల్యే కొమ్మక్కై నిర్వాసితులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. కలెక్టర్, ఏపీఐఐసీ, లేబర్ అధికారులు జోక్యం చేసుకొని నిర్వాసిత మరాఠా కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంది అప్పలనాయుడు, సిహెచ్ వెంకన్న, బి రమణ, జి సత్తిబాబు, ఆర్ సత్యనారాయణ, జి సూరిబాబు, నిర్వాసిత కార్మికులు పాల్గొన్నారు.

అర్ధనగ్నంగా నిరసన తెలుపుతున్న ముఠా కార్మికులు

సదరం క్యాంపులో పరీక్షలు చేస్తున్న వైద్యులు

## సదరం సేవలను వినియోగించుకోండి

**ప్రజాశక్తి- కె.కోటపాడు :** నిరుపేద వికలాంగుల కోసం ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న సదరం సేవలను వినియోగించుకోవాలని ఎంపీపీ రెడ్డి జన్మోహన్, జెడ్పిటిసి ఈర్లే అనురాధ అన్నారు. మంగళవారం స్థానిక ముప్పై పడకల ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన సదరం శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఆన్లైన్లో ముందుగా నమోదు చేసుకున్న 20 మందికి పరీక్షలు చేసి ధ్రువపత్రాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీలక్ష్మి, వైద్యులు పాల్గొన్నారు.

## లొడగలవానిపాలెంలో 'గడపగడపకు'

**ప్రజాశక్తి -ఆనందపురం :** ఆనందపురం మండలం లొడగలవానిపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అర్హులదరికీ అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బంక సత్యం, వైస్ ఎంపీపీ పాండ్రంగి శ్రీను, సర్పంచ్ లొడగల రాజేశ్వరి, మాజీ సర్పంచ్ లొడగల రమణ, రౌతు వెంకట్రావు, పాండ్రంగి అప్పారావు, బంటుబిల్లి మణిశంకర్ నాయుడు, బొట్ట రామకృష్ణ, తహశీల్దార్ రామారావు, ఎంపిడిఒ లవరాజు పాల్గొన్నారు.

## పశువుల ఆసుపత్రి పునర్నిర్మాణ పనులు ప్రారంభం

**ప్రజాశక్తి-వడ్డాది :** బుచ్చయ్యపేట మండలం వడ్డాది మేజర్ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పశువుల ఆసుపత్రి శిథిలావస్థకు చేరుకోవడంతో విశాఖ డెయిరీ నిధులతో పునర్నిర్మాణం పనులు విశాఖ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ మంగళవారం ప్రారంభించారు. పశువుల పరిస్థితిని గేదెల సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన రూ.10 లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఆడారి ఆనంద్ కుమార్‌కు, డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణకు వైస్ ఎంపీపీ దొండా లలిత నారాయణమూర్తికి, పాడి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

పనులు ప్రారంభిస్తున్న ఎంపిపి గొర్లి సూరిబాబు

## రూ.36 లక్షలతో జల్ జీవన్ మిషన్ పనులు

**ప్రజాశక్తి-అనకాపల్లి :** మండలంలోని పిసినికాడ గ్రామంలో జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా రూ.36 లక్షలతో ఇంటింటికి కుళాయిల ఏర్పాటు పనులను మంగళవారం ఎంపిపి గొర్లి సూరిబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లపు రమేష్, దాడి రాము, ఎంపీటీసీ సభ్యులు ముల్లేటి హైమ శివాజీ, దాడి రామ త్రినాథ్, వెలగా కోటి దాడి ప్రసాద్, బొడ్డేడ లక్ష్మి, మల్ల నరసింగరావు, మల్ల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## 16న నవోదయ నమూనా పరీక్ష

**ప్రజాశక్తి-అచ్యుతాపురం :** మండలంలోని హరిపాలెం సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో ఈ నెల 16న ఆదివారం ఉదయం 10 గంటలకు నవోదయ నమూనా పరీక్ష నిర్వహిస్తున్నట్లు భజన మండలి కన్వీనర్ కర్రి ఆది నాగేశ్వరరావు తెలిపారు. పరీక్షల్లో హాజరు కాబోయే విద్యార్థులు ముందుగా పేర్లు నమోదు చేయించుకోవాలని సూచించారు. 9581418675, 9949260753 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## బెండ సాగులో సస్యరక్షణపై అవగాహన

**ప్రజాశక్తి-అచ్యుతాపురం**

బెండ సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని నైరా వ్యవసాయ కళాశాల విద్యార్థులు తెలిపారు. మండలంలోని హరిపాలెం గ్రామంలో మంగళవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బెండ సాగులో పసుపు నీళ్ల రంగు జిగురు పలకలను ఉపయోగించడం ద్వారా రసం పీల్చే పురుగులు తామర పురుగుల సంఖ్య తెలుసుకోవచ్చని తెలిపారు. పురుగుల సంఖ్య అధికంగా ఉంటే మందులను పిచికారి చేయవచ్చని సూచించారు. నీలిరంగు పలకలను తామర పురుగుల నివారణకు, పసుపు రంగు పలకలను పచ్చ దోమ, తెల్ల దోమ నివారించడానికి ఉపయోగపడతాయని చెప్పారు. ఒక ఎకరాకు 12 నుంచి 15 జిగురు పలకలు పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు కె. రాము, కె.కన్నా రావు , కె.వీరు నాయుడు, నైరా కళాశాలట విద్యార్థులు ఎం.తులసి, బి.శ్రావణి, కె.ప్రమీల, టి.యామిని, సిహెచ్. నీరజ పాల్గొన్నారు.

బెండసాగులో సస్యరక్షణపై అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

### విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై

## కెసిఆర్ ప్రకటన చూసైనా జగన్‌కు బుద్ధి రావాలి

**ప్రజాశక్తి-అనకాపల్లి**

విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణపై తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ప్రకటన చూసైనా ఎపి ముఖ్యమంత్రి జగన్ రెడ్డిలో మార్పు రాలేదని టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు విమర్శించారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దేశంలోనే అతి బలహీన ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి పేరు పొందారని, ఇది ముమ్మాటికి అతని అసమర్థతకు నిదర్శనమని పేర్కొన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను నిరసిస్తూ ఉద్యోగులు, ప్రజా సంఘాలు సంవత్సరాల తరబడి ఉద్యమిస్తుంటే జగన్ రెడ్డిలో కనీసం చలనం రాలేదన్నారు. వైసిపికి 32 మంది పార్లమెంటు సభ్యులు ఉన్న ఒక్కరోజు కూడా స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై నోరు ఎత్తకపోవడం, ప్రశ్నించకపోవడం దారుణమన్నారు. విశాఖ ఉక్కుపై జగన్ రెడ్డి కపటనాటకం ఆడుతున్నారని ఆరోపించారు. తనపై ఉన్న కేసుల మాఫీ కోసం ఢిల్లీ పలుమార్లు వెళ్లారే తప్ప విశాఖ ఉక్కుపై అఖిలపక్షాన్ని ఏనాడు తీసుకెళ్లలేదన్నారు. తన తమ్ముడు అవినాష్ రెడ్డిని కాపాడుకోవడంపై ఉన్న శ్రద్ధ స్టీల్ ప్లాంట్ పరిరక్షణపై లేదన్నారు. టిడిపి పట్టణ అధ్యక్షులు డాక్టర్ కేకేవిఏ నారాయణరావు మాట్లాడుతూ విశాఖ స్టీలు ప్రైవేటీకరణపై కేసీఆర్ స్పందిస్తే రాష్ట్ర పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆ రాష్ట్రం స్పందించలేదని చెప్పడం తన దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. సమావేశంలో టిడిపి నాయకులు దొడ్డి జగదీశ్వరరావు, సాలాపు నాయుడు, డివివి అప్పారావు, మల్ల శివన్నాయుడు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి జిల్లా అధ్యక్షులు నాగజగదీశ్వరరావు

## ఢిల్లీలో న్యాయవాది హత్యపై నిరసన

**ప్రజాశక్తి-చోడవరం**

ఇటీవల ఢిల్లీలో న్యాయవాది హత్యకు నిరసనగా చోడవరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ముందు మంగళవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాండ్రేగుల డేవిడ్ మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణకు అసెంబ్లీలో బిల్లు పెట్టాలన్నారు. కేసు గురించి వాదించినప్పుడు సాక్షా సాక్షాలు ద్వారా వాదించడం జరుగుతుందని, అంతే తప్ప వ్యక్తిగతంగా ఏమి ఉండదని తెలిపారు. కేసులు విషయమై న్యాయవాదులపై కక్షలు పెంచుకోవడం సరికాదన్నారు. ఇదే పునరావృతమైతే న్యాయవ్యవస్థకు కలంకమని పేర్కొన్నారు. అనంతరం విధులను బహిష్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎం సింహాచలం నాయుడు, ఆర్ఎస్‌పి నాయుడు, జి కృష్ణవేణి, కే నళిని, బి రాజు పాల్గొన్నారు.

కోర్టు ఆవరణలో నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

## ఉపాధి హామీ పనులు ప్రారంభం

**ప్రజాశక్తి,-బుచ్చయ్యపేట :** మండలంలోని ఐతంపూడి గ్రామంలో మంగళవారం ఉపాధి హామీ పనులలో భాగంగా పూడికతీత పనులను స్థానిక సర్పంచ్ పెద్దడ నాయుడుబాబు, ఎంపీటీసీ దేవర అప్పారావు ప్రారంభించారు. ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేసవికాలం కావడంతో తగు జాగ్రత్తలు తీసుకుని పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అప్పన నానాజీ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పనులను ప్రారంభిస్తున్న నాయుడుబాబు, అప్పారావు

## మెయిన్ రోడ్డులో ఆక్రమణల తొలగింపునకు చర్యలు

**ప్రజాశక్తి-వడ్డాది**

బుచ్చయ్యపేట మండలం వడ్డాది నాలుగు రోడ్ల కూడలిలో ఆక్రమణలు తొలగింపుకు అధికారులు చర్యలు చేపట్టారు. కూడలిలో ఇటీవల రూ.70 లక్షలతో రోడ్డు అభివృద్ధి చేసి రెండు వైపులా డ్రైనేజీలు నిర్మించారు. అయితే మళ్లీ వ్యాపారులు రోడ్డు కిరువైపులా డ్రైనేజీ ఇవతలకు వచ్చి వ్యాపార దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. దీంతో మళ్లీ ట్రాఫిక్ సమస్యలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శి లోవరాజు ఆధ్వర్యంలో వీఆర్వో శ్రీకాంత్, ఇతర సిబ్బంది వ్యాపారులకు నోటీసులు ఇచ్చారు. డ్రైనేజీ దాటి రోడ్డు ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేస్తే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రైనేజీ కాలువపై పలకలు కూడా తొలగించారు. నిబంధనలు ఉల్లంఘించి రోడ్డు ఆక్రమించిన వారిపై శాఖాపరమైన చర్యలతో పాటు రోజుకి రూ.వెయ్యి జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

వ్యాపారులతో మాట్లాడుతున్న పంచాయతీ అధికారులు

## పట్ట పగలు మూడిళ్లలో చోరీ

**ప్రజాశక్తి- కె.కోటపాడు :** మండల కేంద్రం కె.కోటపాడులో మంగళవారం పట్టపగలు పక్క పక్కనే ఉన్న మూడిళ్లలో చోరీ చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం... ఎ.కోడూరు వెళ్లే మార్గంలో తారురోడ్డు పక్కన ఉన్న చల్లా రామునాయుడు ఇంట్లో ఎనిమిది తులాలు బంగారు నగలు, రూ.1,90లక్షల నగదు, చల్లా వెంకట సత్యంకు చెందిన రూ.50 వేలు నగదు, చల్లా నారాయణమ్మ ఇంటిలో రూ.2వేలు నగదు దుండగులు అపహరించారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఇళ్లలో చోరీ జరగడంతో తెలిసిన వారే ఈ చోరీకి పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. మూడేళ్ల క్రితం చల్లా వెంకటసత్యం ఇంటిలో ఇదే తరహాలో చోరీ జరిగింది. అప్పట్లో రూ.70 వేలు ఎత్తుకెళ్లిన ఇప్పటివరకు ఆచూకీ తెలియరాలేదు. మంగళవారం ఉదయం అందరూ పొలం పనులకు వెళ్లడంతో ఇదే అదునుగా భావించి వరుస చోరీలు చేశారు. ఇంటిపై ఇల్లు నిర్మించుకునే నిమిత్తం డబ్బులు సిద్ధం చేసుకుని బీరువాలో ఉంచానని, వాటితోపాటు ఎనిమిది తులాల బంగారు ఆభరణాలను కూడా ఎత్తుకెళ్లారని చల్లా రామనాయుడు భార్య దేవుడమ్మ పోలీసుల వద్ద లబోదిబోమంది. ఎస్ఐ ధనుంజయ్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. అనకాపల్లి నుండి క్రైమ్ సిబ్బంది క్లూస్ టీం సంఘటనా స్థలానికి వచ్చి వేలిముద్రలు సేకరించారు.

## జులై 31 వరకు పశువులకు ఉచితంగా కృత్రిమ గర్భధారణ ఇంజక్షన్లు

**ప్రజాశక్తి- అనకాపల్లి :** జాతీయ కృత్రిమ గర్భధారణ కార్యక్రమం నాల్గవ దశలో భాగంగా ఈనెల 1 నుంచి జులై 31 వరకు ఉచితంగా పశువులకు కృత్రిమ గర్భధారణ ఇంజక్షన్లు వేయనున్నట్టు పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ ప్రసాద్ తెలిపారు. స్థానిక విలేకరులతో మంగళవారం ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రం, గోపాలమిత్ర, పశు వైద్య కేంద్రంలో ఇంజక్షన్లను అందుబాటులో ఉంచామన్నారు. పశువు తప్పనిసరిగా ఐఎన్ఏపిహెచ్ టాగ్ కలిగి ఉండాలని, తమ అధికార పరిధిలో నమోదు చేసుకుని ఉండాలని, టాగ్ లేనట్టయితే ఇంజక్షన్లకు డబ్బు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి పాడి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఫొటో, వీడియో గ్రాఫర్ల సంఘం కార్యవర్గం ఎన్నిక

**ప్రజాశక్తి-అచ్యుతాపురం :** అచ్యుతాపురం ప్రాంత ఫొటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు సంఘం నూతన కార్యవర్గాన్ని ఎస్సై సన్యాసినాయుడు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొండకర్ల ఆవ ఆవరణలో మంగళవారం జరిగిన ఆత్మీయ కలయికలో ఈ ఎన్నిక జరిగింది. సంఘం గౌరవ అధ్యక్షులుగా ధర్మిరెడ్డి చిరంజీవి, అధ్యక్షులుగా దుడ్డి మహాలక్ష్మి నాయుడు, ఉపాధ్యక్షులుగా పెదపాటి త్రినాధరావు, కార్యదర్శిగా నాగిరెడ్డి కళ్యాణ్ సాయి, కార్యదర్శిగా రాజన అప్పారావు, కోశాధికారిగా రాజా నర్సింగ్‌రావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై సన్యాసినాయుడును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పత్రిక విలేకరులు ధర్మిరెడ్డి అప్పలనాయుడు, ఎం నరేష్, ఫొటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

## నిజాయితీగా ఉపాధి హామీ పనులు చేపట్టాలి

**ప్రజాశక్తి- కె.కోటపాడు :** పేదలకు ఉపాధి హామీ పనులు ఎంతో ఉపయోగపడుతున్నాయని, వాటిని నిజాయితీ చేపట్టాలని ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ అన్నారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయ ఆవరణలో 14వ సామాజిక తనిఖీ ప్రజావేదికలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో చెరువులు కాలువలు రోడ్లు తదితర పనులు ఉపాధి నిధులతో పూర్తవుతున్నాయని తెలిపారు. 2021-22 సంవత్సరానికి 716 పనులు చేపట్టి రూ.9.50 కోట్లు ఖర్చు చేసినట్లు డ్వామా అడిషనల్ పిడి రోజా రాణి తెలిపారు. సామాజిక తనిఖీల్లో కొద్దికొద్దిగా మస్టర్ల తేడాలు ఉన్నందున ప్రతి తేడాకు రూ.500 అపరాధ రుసుము విధించామని తెలిపారు. జెడ్పిటిసి సభ్యురాలు అనురాధ, విజిలెన్స్ అధికారి సిహెచ్ నిర్మలాదేవి, క్లస్టర్ ఏపీడి శ్రీనివాసరావు, ఎంపీడీవో శచిదేవి పాల్గొన్నారు.

## మారణాయుధాలతో దాడి సరికాదు

**ప్రజాశక్తి -బుచ్చయ్యపేట :** చోడవరం మండల గవరవరం గ్రామంలో తహశీల్దార్ సమక్షంలో యాదవ కులస్తులపై మారణాయుధాలతో దాడులు చేయడం అత్యంత దురదృష్టకరమని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా యువజన నాయకులు, ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షుడు దేవర అప్పారావు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గవరవరం గ్రామానికి చెందిన ఉప్పల అప్పారావుకి చెందిన భూమిని అధికార పార్టీకి చెందిన సర్పంచ్ వర్గీయులు దౌర్జన్యానికి లాక్కోవాలని చూస్తున్నారని తెలిపారు. అధికారులు సమగ్రమైన విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు బందులు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# మాజీ సర్పంచ్‌పై వాలంటీరు, వైసిపి కార్యకర్తల దాడి

- బాధితునికి తీవ్ర గాయాలు
- నీలకంఠాపురంలో పోలీసు పికెట్

**ప్రజాశక్తి - బుచ్చయ్యపేట**

మండలం నీలకంఠాపురంలో టిడిపికి చెందిన మాజీ సర్పంచ్ కోట సత్యనారాయణపైనా, టిడిపి కార్యకర్త పడాల అచ్చం నాయుడుపైనా గ్రామ వాలంటీరు, వైసిపి కార్యకర్తలు మంగళవారం దాడి చేశారు. ఈ దాడిలో కోట సత్యనారాయణకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితుల కథనం ప్రకారం... గ్రామ వాలంటీరు పడాల శివ మంగళవారం మాజీ సర్పంచ్ కోట సత్యనారాయణ ఇంటికి వచ్చి ఇంటి పన్ను చెల్లించాలని కోరాడు. తన భార్యకు చెందిన ఆరోగ్యశ్రీ కార్డు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టావని, ఇంటి పన్ను వసూలుకు ఎలా వచ్చావని సత్యనారాయణ ప్రశ్నించారు. దీంతో శివ మాజీ సర్పంచ్‌పై దుర్భాషలాడుతుండగా, సమీపంలో ఉన్న టిడిపి కార్యకర్త పడాల అచ్చం నాయుడు జోక్యం చేసుకున్నాడు. ఈ సమయంలో శివ బీరు బాటిల్‌తో అచ్చం నాయుడుపై దాడి చేశాడు. ఈ దాడి విషయంపై సత్యనారాయణ బుచ్చయ్యపేట ఎస్సైకి ఫోన్లో తెలపగా స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. దీంతో సత్యనారాయణ ద్విచక్ర వాహనంపై బుచ్చయ్యపేట వస్తుండగా, వెదుర్లగెడ్డ బ్రిడ్జి వద్దకు వచ్చేసరికి వాలంటీరు పడాల శివ, వైసిపి కార్యకర్తలు పడాల కుమార్, పడాల సూర్యనారాయణ, పడాల మల్లేష్ తదితరులు వాహనాన్ని అడ్డగించి చేతులు, కర్రలతో దాడి చేశారు. కత్తితో చంపే ప్రయత్నం చేయగా, చేతులు అడ్డంగా పెట్టడంతో చేతులకు తీవ్రంగా గాయాలయ్యాయి. ఈ మార్గంలో వాహనదారులు రాయడంతో దాడి చేసినవారు అక్కడ నుండి పరారయ్యారు. సమాచారం తెలుసుకున్న బుచ్చయ్యపేట ఎస్సై కుమారస్వామి వెదుర్లగెడ్డ వద్ద ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన సత్యనారాయణను ఆటోలో అనకాపల్లి ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలించారు. ఈ దాడిపై బుచ్చయ్యపేట ఎస్ఐ కుమారస్వామిని వివరణ కోరగా ఇరు వర్గాలు ఫిర్యాదు చేశారని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ సంఘటన నేపథ్యంలో నీలకంఠాపురంలో మంగళవారం పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. పలువురు ఎస్సైలు, పోలీసులు గ్రామంలో పహరా తిరుగుతున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.

సంఘటనా స్థలంలో గాయపడి ఉన్న సత్యనారాయణ, ఎన్‌టిఆర్ ఆసుపత్రిలో పరామర్శిస్తున్న టిడిపి నాయకులు

### టిడిపి నేతల పరామర్శ

ఎన్టీఆర్ వైద్యాలయంలో చికిత్స పొందుతున్న కోట సత్యనారాయణను టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు, చోడవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్తుల తాతయ్య బాబు తదితరులు పరామర్శించి దాడికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అధికార పార్టీ అరాచకాలు పెరిగిపోతున్నాయని వారు పేర్కొన్నారు. పార్టీ అండగా ఉంటుందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

# ఇసుక తవ్వకాలను అరికట్టాలని ధర్నా

**ప్రజాశక్తి-చోడవరం**

మండలంలోని గజపతినగరం గ్రామంలో ఇసుక తవ్వకాలను అరికట్టాలని కోరుడూ చోడవరం తహసీల్దార్ కార్యాలయం ముందు మంగళవారం మహిళలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమయ పాలన లేకుండా రాత్రి, పగలు తేడా లేకుండా నిత్యం ఇసుకను తరలిస్తున్నారని, ఈ ఇసుకను లారీలు ద్వారా పట్టణాలకు రవాణా అవుతుందని తెలిపారు. గ్రామస్తులు ఎవరైనా అడిగితే వారిపై తగాదాలకు దిగుతున్నారని, గ్రామ మధ్యలో నుండి బండ్లు వెళ్లడం వల్ల రోడ్లు పాడవ్వడమే కాకుండా కాకుండా నీటి కుళాయిలు కోసం ఏర్పాటు చేసిన పైపులు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. ప్రతిరోజు మహిళలు నదిలోకి వెళ్లి కాలకృత్యాలు తీర్చుకునే సమయంలో ట్రైరుబండ్లతో ఇసుకను తీసివేయడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సచివాలయంలో ఫిర్యాదు చేసిన, పెద్దలకు చెప్పిన ఫలితం లేకపోవడంతో ఆందోళనకు దిగవలసి వచ్చిందని మహిళలు తెలిపారు. అనంతరం తహశీల్దారు కార్యాలయంలో ఉద్యోగులకు వినతి పత్రం అందించారు. అనంతరం చోడవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావుకు వినతిపత్రం ఇచ్చారు. తమ గ్రామంలో ఇసుక రవాణాను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎ.రామకృష్ణ, పి వెంకట అప్పారావు, ఏ ధనలక్ష్మి, పి పూర్ణ, పి సత్యవతి, ఏ నాగమణి, బి నాగమణి, వి కోటేశ్వరి, పలువురు మహిళలు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న గజపతినగరం గ్రామస్తులు

అమ్మవారికి పూజలు చేస్తున్న గ్రామస్తులు

## ఘనంగా పరదేశిమాంబ పండగ

**ప్రజాశక్తి-సబ్బవరం :** సబ్బవరం పంచాయతీ శివారు ఆదిరెడ్డి పాలెం గ్రామంలో పరదేశిమాంబ అమ్మవారి పండగ మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి వైసిపి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కోటాన రాము, ఎంపీటీసీ బైలపూడి దేముడు బాబు, ప్రతిభ స్కూల్ అధినేత ఆదిరెడ్డి రమణ తొలి పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారికి పూజలు చేశారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

### పైడితల్లి అమ్మవారి పండగ

**బుచ్చయ్యపేట :** మండలంలోని కందిపూడి గ్రామంలో మంగళవారం పైడితల్లి అమ్మవారి పండగ ఘనంగా జరిగింది. జడ్పిటిసి సభ్యులు దొండ రాంబాబు, చిన్నప్పన్నపాలెం సర్పంచ్ కోవిల ఈశ్వరరావు, మాజీ సర్పంచులు గొంప అప్పారావు, పెద్దడ అప్పలనాయుడు, భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి ఎడ్ల పరుగు పందెం పోటీలు నిర్వహించారు. పోలేపల్లి సర్పంచ్ సీతా బుజ్జి, కొన్నంపూడి సర్పంచ్ ఆది సత్యనారాయణ, గుద్దేటి శ్రీను, పాల్గొన్నారు

# గొర్రెలు, మేకల పెంపకందారుల సహకార సంఘం ఎన్నికలు

**ప్రజాశక్తి- కె.కోటపాడు**

గొర్రెలు, మేకల పెంపకందారుల సహకార సంఘాల ఎన్నికలు జిల్లాలోని కె.కోటపాడు, కశింకోట మండలాల్లో మంగళవారం జరిగాకి. కె.కోటపాడు మండలం గొల్లపాలెంలో జరిగిన శ్రీకృష్ణ యువజన గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం అధ్యక్షులుగా పళ్ళ రాజబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గొల్లపాలెం గ్రామస్తులందరూ ఏకగ్రీవంగా రెండోసారి రాజబాబును ఎన్నుకున్నారన్నారు. ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ తమ సహకార సంఘంలో 25 మంది సభ్యులు ఉన్నారని వారికి ప్రభుత్వం గొర్రెలు మేకల పెంపకం దారులకు అందిస్తున్న వివిధ పథకాలు తమ సంఘం సభ్యులకు అందించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి ఎర్రి నాయుడు, సంఘం సభ్యులు, సచివాలయ వెటర్నరీ సహాయకులు శివకుమార్ పాల్గొన్నారు.

పళ్ల రాజబాబు

### శ్రీనూకాలమ్మ తల్లి సంఘం కార్యవర్గం

**కశింకోట :** మండలంలోని ఉగ్గినపాలెం గ్రామంలో మంగళవారం శ్రీనూకల తల్లి గొర్రెలు పెంపకం దారులు సంఘం కార్యవర్గం ఎన్నిక జరిగింది. సంఘం అధ్యక్షులుగా కరక గంగరాజు, ఉపాధ్యక్షులుగా కర్రి రాజు, కార్యదర్శిగా పల్లా చిరంజీవి, సభ్యులుగా ఎదురు అప్పారావు, ఎదిరి ఈశ్వరరావు, ఒమ్మి చిన సింహాచలం, బొట్టా సింహాచలం ఎన్నికయ్యారు. ఎన్నికలు అధికారిగా కశింకోట పశు వైద్య అధికారి అల్ఫహన్స్ జార్జ్ వ్యవహరించారు. వీరిని మండల పరిషత్ అధ్యక్షురాలు కలగా లక్ష్మి సర్పంచ్, కలగా గున్నయ నాయుడు అభినందించారు.

### మురళీకృష్ణ సంఘం కార్యవర్గం

**కశింకోట :** మండలంలోని నరిశింగబిల్లి గ్రామం శ్రీమురళీకృష్ణ గొర్రెలు పెంపకం దారులు సంఘం ఎన్నికలు మంగళవారం పశువైద్య అధికారి చైతన్య మణి ఆధ్వర్యంలో జరిగాయి. సంఘం అధ్యక్షురాలుగా ఈపు చినమ్మలు, ఉపాధ్యాక్షులుగా ఒమ్మి గంగరాజు, కార్యదర్శిగా ధూళి అప్పారావు, కోశాధికారిగా పక్కర్తు నాగేశ్వరరావు, సభ్యులుగా ఇసరపు రాజు, కొండ్ర దేముడు, పక్కుర్తి అప్పలరాజు ఎన్నికయ్యారు. వీరిని సర్పంచ్‌లు కోన అరుణ, కొట్టే రాము, వైసిపి నాయకులు కోన నాగేశ్వరరావు అభినందించారు

కొత్త కార్యవర్గాన్ని అభినందిస్తున్న ఎంపిపి కలగా లక్ష్మి

## జగనన్న ఇంటి బిల్లులు చెల్లించండి..

ఎమ్మెల్యే బాబూరావును వేడుకుంటున్న మహిళ

ప్రజాశక్తి -కోటవురట్ల : జగనన్న ఇళ్ల కాలనీ బిల్లులను తక్షణమే చెల్లించాలని స్థానిక ఎమ్మెల్యే గొల్ల బాబూరావుకు లింగాపురం గ్రామంలో పలువురు లబ్ధిదారులు వేడుకున్నారు. మంగళవారం జగనన్న నువ్వే మా నమ్మకం కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేకు స్థానికులు సమస్యలతో స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటా స్టిక్కర్లను అంటించారు.మాజీ ఎమ్మెల్యే డివి సూర్యనారాయణ రాజు, మండల వైస్ ఎంపిపి దత్తుడు రాజు, ఎంపిటిసి సుజాత పాల్గొన్నారు.

**షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభం**

లింగాపురం జంక్షన్ లో పంచాయతీ, మండల పరిషత్ నిధులతో నిర్మించిన 14 షాపులను ఎమ్మెల్యే గొల్ల బాబురావు ప్రారంభించారు. ఇఒపిఆర్‌డి ప్రేమసాగర్ వైసిపి నేతలు, పాల్గొన్నారు.

## విద్యుత్ సౌకర్యం కల్పించరూ..!

ప్రజాశక్తి - రావికమతం : జగనన్న కాలనీలో తక్షణమే విద్యుత్ సౌకర్యం కల్పించాలని మండల విద్యుత్ శాఖాధికారి నందన్‌ను మండల కన్వీనర్, మండల పార్టీ మాజీ అధ్యక్షులు కంచిపాటి జగన్నాధరావు కోరారు. జగనన్న కాలనీలో 30 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, ప్రభుత్వ ఆశయం మేరకు ఆయా కాలనీల్లో మౌలిక సౌకర్యాల కల్పనలో భాగంగా విద్యుత్ సౌకర్యాన్ని కూడా కల్పించాలని కోరారు. ఇళ్ల నిర్మాణం పూర్తయిన కొంతమంది లబ్ధిదారులు అక్కడే జీవనం సాగిస్తున్నారని, విద్యుత్ సౌకర్యం లేక రాత్రి వేళల్లో అంధకారంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యుత్ సౌకర్యం తక్షణమే కల్పించాలని కోరారు.

## భూముల రీసర్వే వేగవంతం చేయాలి

ప్రజాశక్తి -నక్కపల్లి : మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో భూముల రీసర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని తహశీల్దార్ నీరజ ఆదేశించారు. మంగళవారం విఆర్ఒలతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతూ.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భూముల రీసర్వేకు సంబంధించి నెలాఖరు నాటికి ప్రతి ఒక్కరూ పురోగతి సాధించాలన్నారు. వివాదాలకు తావు లేకుండా రీసర్వే ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. నెలాఖరున మరలా సమీక్ష నిర్వహిస్తామన్నారు .రైతుల నుండి వచ్చిన దరఖాస్తులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించా లన్నారు. విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు సకాలంలో అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ అశోక్ పాల్గొన్నారు.

## 494వ రోజుకు మత్స్యకారుల దీక్షలు

ప్రజాశక్తి -నక్కపల్లి : హెటిరో ఫైప్ లైన్ అనుమతులు రద్దు చేయాలని మత్స్యకారులు డిమాండ్ చేశారు. హెటిరో మందుల కంపెనీ కొత్తగా వేస్తున్న పైపులైన్‌కు వ్యతిరేకంగా మత్స్యకారులు చేపడుతున్న శాంతియుత మహా ధర్నా 494 వ రోజుకు చేరింది. మంగళవారం శిబిరం వద్ద మత్స్యకారులు ఫైప్ లైన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో మత్స్యకారులు గోసల స్వామి, పిక్కి రమణ ,వాసపల్లి నూకరాజు, బొంది నూకరాజు, పిక్కి కాశీ, మైలపల్లి నల్ల, పిక్కి సత్తిరాజు, చొడిపల్లి రాజు, చోడిపల్లి దసమ్మ, ఏరుపల్లి చిట్టెమ్మ, మైలపల్లి శివ, మైలపల్లి జాను, మైలపల్లి బైరాగి రాజు పాల్గొన్నారు .

## వంద మందికి ఉచిత కంటి పరీక్షలు

ప్రజాశక్తి -నక్కపల్లి : మండలంలోని పెదతీనార్ల గ్రామంలో మంగళవారం సర్పంచ్ మైలపల్లి శ్రీనివాసరావు, ఎంపిటిసి ఎం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కాకినాడ అంజు కంటి ఆసుపత్రి డాక్టర్ తేజ సౌజన్యంతో స్థానిక పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 100 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి , మందులు అందజేశారు. కంటి ఆపరేషన్లు అవసరమైన వారిని కాకినాడ అంజు ఆసుపత్రికి తరలించారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు శ్రద్ధ, స్వామి, వందన పాల్గొన్నారు.

# మొక్కుబడిగా గొలుగొండ మండల సమావేశం

శాఖలవారీ నివేదిక వివరిస్తున్న అధికారి

ప్రజాశక్తి-గొలుగొండ : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి మణికుమారి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. ప్రతిపక్షాలు ఎవరూ హాజరు కాకపోవడంతో అధికారుల సమీక్షలు కూడా మొక్కుబడిగానే సాగాయి. శాఖలవారీగా సమీక్షలు పూర్తయిన వెంటనే సంబంధిత శాఖాధికారులు ఇష్టానుసారంగా సమావేశం మందిరం విడిచిపెట్టి వెళ్లిపోవడం గమనార్హం. అధికారులు కూడా సమావేశంలో బాధ్యతాయుతంగా ఉండకపోవడం విశేషం.

**ప్రజాప్రతినిధుల ఫోన్ నెంబర్లతో నాకు పనేంటి?**

ప్రజాప్రతినిధుల నెంబర్లతో తనకు అవసరం లేదని విద్యుత్‌శాఖ ఎఇ నిర్లక్ష్యపు సమాధానంతో మండల సమావేశంలో గందరగోళం నెలకొంది. జెడ్‌పిటిసి సుర్ల గిరిబాబు అధికారుల సమీక్ష జరిపిన సమయంలో గ్రామాల్లో విద్యుత్‌కు సంబంధించి ఏదైనా సమస్య ఉత్పన్నమైతే ఆయా గ్రామాలకుసంబంధించి ప్రజాప్రతినిధులు ఫోను నెంబర్లు ఉండాలి కదా; మీ దగ్గర ప్రజాప్రతినిధుల ఫోన్ నెంబర్లు ఉన్నాయా అంటూ ప్రశ్నించగా, వాటితో తనకు అవసరమేంటని విద్యుత్ ఎఇ దురుసు సమాధానంతో పలువురు సభ్యులు అసహనం, ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపిలు సుర్ల ఆదినారాయణ, జక్కు నాగమణి, ఎఎంసి చైర్మన్ కొల్లు సత్యనారాయణ, ఎంపిడిఒ డేవిడ్‌రాజు, తహశీల్దార్ ఆనందరావు, గృహనిర్మాణశాఖ ఎఇ మధు, ఏపిఎం మంగ, ఇఒపిఆర్‌డి రఘురామ్ పాల్గొన్నారు.

# రెవెన్యూ సరిహద్దుల విభజనపై గ్రామసభ

గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపిడిఒ సీతారామరాజు

ప్రజాశక్తి -నక్కపల్లి : మండలంలోని బంగారమ్మపేట,గునుపూడి రెవెన్యూ సరిహద్దులపై మంగళవారం ఎంపిడిఒ సీతారామరాజు, రెవిన్యూ అధికారుల సమక్షంలో బంగారమ్మ పేటలో గ్రామసభ నిర్వహించారు. దాదాపు 30 ఏళ్ల కిందట గునుపూడి పంచాయతీ శివారు గ్రామమైన బంగారమ్మ పేట ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటైనప్పటికీ, గునుపూడి రెవిన్యూ పరిధిలోనే నేటికీ కొనసాగుతోంది. బంగారమ్మపేటను ప్రత్యేక రెవెన్యూ గ్రామంగా గుర్తించాలన్న స్థానికుల అభ్యర్థన మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గ్రామసభ నిర్వహించారు. రెండు గ్రామాల రెవెన్యూ సరిహద్దులపై గ్రామస్తులకు వివరించారు. గ్రామసభలో వారి ఆమోదంతో కలెక్టర్‌కు నివేదిస్తామని అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో ఎస్ఐ శిరీష, ఇఒపిఆర్‌డి వెంకటనారాయణ, సర్వేయర్ మూర్తి, పంచాయతీ కార్యదర్శి నరసింహారావు ,విఆర్ఒ బాలు పాల్గొన్నారు .

## 'మిషన్ వాత్సల్య' దరఖాస్తు గడువు పెంచాలి

ప్రజాశక్తి -నక్కపల్లి : మిషన్ వాత్సల్య పథకం దరఖాస్తు గడువు ఈనెల 15తో ముగియనున్న నేపథ్యంలో గడువు తేదీని పొడిగించాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం అప్పలరాజు కోరారు . కేంద్ర ప్రభుత్వం తల్లి ,దండ్రులు లేని అనాథ పిల్లలకు, తల్లిదండ్రులు విడిగా ఉంటున్న ఒంటరి మహిళల పిల్లలకు నెలకు రూ.4 వేలు మిషన్ వాత్సల్య పించను పథకం ద్వారా ఆర్థికసాయం అందించనుందన్నారు. దరఖాస్తుపై ప్రజల్లో అవగాహనతోపాటు అవసరమైన పత్రాలను సకాలంలో చేసుకోవడంలో ఆలస్యం వల్ల అనేకమంది లబ్ధికి దూరమయ్యే పరిస్థితి ఉన్నందున గడువు తేదీని పెంచాలని కోరారు.

## మోదకొండమ్మ ఘటాల పండగ

ప్రజాశక్తి-మాడుగుల : స్థానిక మాదమాంబ కాలనీలో మంగళవారం మోదకొండమ్మ ఘటాల పండుగను వైభవంగా నిర్వహించారు. వందలాది మంది మహిళలు ఘటాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు తలపై ఘటాన్ని పెట్టుకుని ఆలయ ప్రదక్షిణ నిర్వహించి మోదమ్మకు సమర్పించారు. కాలనీలో సహపంక్తి భోజనాల్లో పాల్గొన్నారు.

## మత్స్యకారులందరికీ భరోసానివ్వాలి

ప్రజాశక్తి -నక్కపల్లి : చేపల వేటపై ఆధారపడ్డ మత్స్యకారులందరికీ మత్స్యకార భరోసా అందించాలని మత్స్యకార జెఎసి రాష్ట్ర అధ్యక్షులు కంబాల అమ్మోరయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మాట్లాడుతూ సముద్రం, కాలువలు, చెరువులు, నదులలో చేపల వేట జీవనాధారంగా జీవిస్తున్న 14 ఉప కులాల మత్స్యకారులందరికీ వేట నిషేధ కాలానికి నెలకు 10వేలు చొప్పున, రెండు నెలలకు రూ.20 వేలు ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు. తీర ప్రాంతాల్లో రసాయన పరిశ్రమల వ్యర్థాలను సముద్రంలోకి వదలడంతో మత్స్యకారులకు ఉపాధి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్‌టి జాబితాలో చేర్చాలన్న మత్స్యకారుల చిరకాల డిమాండ్ నెరవేర్చాలని కోరారు.

## ఘనంగా పరదేశమ్మ పండగ

ప్రజాశక్తి-కోటవురట్ల: మండలంలో రామచంద్రపాలెం గ్రామంలో పరదేశమ్మ పండగ మంగళవారం ఘనంగా నిర్వహించారు. భక్తులకు స్థానిక సర్పంచ్ పరదేశమ్మ, నిర్వాహక కమిటీ ప్రతినిధులు తగు ఏర్పాట్లు చేశారు. గ్రామంలో డాన్స్ బేబీ డాన్స్, కోలాటం, పూసల డాన్స్ వంటి పలు కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

# గబ్బాడ పంచాయతీలో అక్రమాలపై చర్యలు చేపట్టండి

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : మండలంలో గబ్బాడ పంచాయతీలో జరిగిన అవినీతిపై వివరణ ఇవ్వాలని సిపిఐ నాయకురాలు గంగాభవాని డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ సిపిఐ నాయకులు మాకిరెడ్డి దేవుడు ఏకగ్రీవంగా 35ఏళ్ల సర్పంచిగా గబ్బాడను ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దారని, నేడు అవినీతి అక్రమాలకు నిలయంగా మారిందన్నారు. గబ్బాడ పంచాయతీకి వచ్చిన నిధుల్లో 2014 నుండి అనేక అవినీతి జరిగిందని ఆరోపించారు. దీనిపై ప్రశ్నించే వారిని బెదిరిస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ప్రస్తు సర్పంచి ఈర్లి రాజేశ్వరి ఆమె భర్త ఈర్లి రాజాబాబు పంచాయతీలో అవినీతికి పాల్పడి పంచాయతీకి చెడ్డ పేరు తీసుకొచ్చారని విమర్శించారు. దీనిపై సమాచార చట్టం ద్వారా వివరాలు సేకరించి, తగు

ఫిర్యాదు చేసేందుకు వచ్చిన సిపిఐ నేత గంగాభవాని

ఆధారాలతో ఫిర్యాదు చేసినా చర్యలేతీస్కపోవడం సరికాదన్నారు. సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై ఆర్‌డిఒకు స్పందనలో ఫిర్యాదు చేశామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాకిరెడ్డి దేవుడు, గ్రామస్తులు పాల్గొన్నారు

# ఉప ముఖ్యమంత్రిగా ఏడాది పూర్తి

## వైసిపి శ్రేణులతో సంబరాల్లో ముత్యాలనాయుడు

కేక్ కట్ చేస్తున్న ఉప ముఖ్యమంత్రి బూడి

ప్రజాశక్తి -మాడుగుల : స్థానిక ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడుకు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధిశాఖతో పాటు ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా మంగళవారం సంబరాలు చేసుకున్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపముఖ్యమంత్రి బూడి పాల్గొని కేకు కట్ చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలతో సంతృప్తికరమైన పాలన సాగుతోందని హర్షం వెలిబుచ్చారు.పాలన తనకు సంతృప్తిని ఇచ్చిందని, మరిన్ని కార్యక్రమాలు చేయడమే ముందున్న లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా మంత్రి బూడిని పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు సత్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి పెదబాబు, జెడ్‌పిటిసి రమణమ్మ, ఒఎస్‌డి పోలినాయుడు, సేనాపతి కొండలరావు పాల్గొన్నారు.

## కొత్తకోటలో తాగునీటికి కటకట

సరిగా నీరు రాని కుళాయి వద్ద పడిగాపులు పడుతున్న మహిళలు

ప్రజాశక్తి -రావికమతం: మేజర్ పంచాయితీ కొత్తకోటలో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొంది. గ్రామంలో రూ 7 కోట్లు నిధులతో చేపట్టిన జలజీవన్ మిషన్ పనులు కొనసాగుతుండగా, ఇంటింటికి వేసిన కుళాయిలు నిరుపయోగంగా మారాయి. గ్రామీణ తాగు నీటి సరఫరా అధికారుల నిర్వాకంతో సిసి రోడ్లు ధ్వంసం కాగా, సుమారు మూడు అడుగుల లోతులో వేసిన పైపులైన్‌తో తాగునీరు సరఫరా కావడం లేదు. దీంతో ఎస్‌సి కాలనీ, గుమ్ముడు వీధి, శీలం వీధి, గట్టా వీధి. గట్రేడ్డి వీధి, గొల్ల వీధి తదితర ప్రాంతాలలో తాగునీటికి కటకట తప్పడం లేదు. మండుటెండల్లో బిందెడు నీటికి ఇతర ప్రాంతాలకు వెళ్లక తప్పడం లేదు. అధికారులు, నేతలు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## కోనెం చెరువు సుందరీకరణకు చర్యలు

ప్రజాశక్తి - రావికమతం : మండలంలో కవగుంట పంచాయతీ బుడ్డిబంద గ్రామంలో రావికమతం నుంచి కింతలి వెళ్లే ఆర్అండ్‌బి రోడ్డు పక్కనే ఉన్న కోనెం చెరువు సుందరీకరణ పనుల చేపట్టనున్నట్లు సర్పంచ్ దాసరి సూర్యకుమారి వరహాలు తెలిపారు. మంగళవారం ఆ చెరువును ఇఒపిఆర్‌డి రమణయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, కోనెం చెరువు గట్టును వెడల్పుచేసి, గట్టుపై పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు నాటి పార్కులా తీర్చిదిద్దడంతోపాటు చెరువులో పుష్కలంగా నీరు ఉండేలా చర్యలు చేపట్టి ఆహ్లాదకర వాతావరణం కల్పించడం, ఇక్కడకు వచ్చేవారు కాసేపు సేదదీరేందుకు వీలుగా అన్ని పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. పంచాయతీ కార్యదర్శి మహేష్, గృహ సారధులు వీరభద్రరాజు, నాగేశ్వరరావు పాల్గొన్నారు

## గ్రామసభలు రాజ్యాంగబద్ధంగా నిర్వహించాలి

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్ : ఈనెల 14 నుండి నిర్వహించే గ్రామసభలు రాజ్యాంగబద్ధంగా జరిపించాలని,. గ్రామసభలకు అన్నిశాఖల అధికారులు హాజరయే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు షేక్ జిలాని కోరారు. ఈ మేరకు ఎంపిడిఒ జయ మాధవికి వినతిపత్రం అందించారు. గ్రామసభలపై ముందుగా అన్ని పంచాయితీలలో దండోరా వేయించి సమాచారం ఇవ్వాలని కోరారు. ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై. మాకిరెడ్డి పాల్గొన్నారు.

## కక్షపూరిత వేధింపులు మానుకోవాలి

**- మాజీ మంత్రి అయ్యన్న**

అయ్యన్నపాత్రుడు

**ప్రజాశక్తి- నర్సీపట్నం టౌన్ :** ఈనాడు, మార్గదర్శిపై ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూ కేసులు నమోదు చేయడం దుర్మార్గమని ముఖ్యమంత్రి మాజీమంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆరోపించారు. మంగళవారం మీడియాకు పంపిన వీడియోలో మాట్లాడుతూ 1962లో మార్గదర్శి చిట్‌ఫండ్స్, 1974లో ఈనాడు పేపరుతో స్థాపనపాటు ప్రియ ఉత్పత్తులు, టూరిజం ప్రోత్సాహానికి రామోజీ ఫిల్మ్‌సిటీ, చిత్ర నిర్మాణంతో ఎంతోమందికి ఉపాధి, సామాజిక సేవలో భాగంగా 55 పాఠశాలలు, నాలుగు వృద్ధాశ్రమాలు, పెదపారపూడి లాంటి గ్రామాలను దత్తత తీసుకొని దాదాపు రూ.10 కోట్లతో అభివృద్ధి, కోవిడ్ వేళ రూ.20కోట్ల విరాళాలు అందజేత, చేయడం, కొవిడ్ సమయలో 20 కోట్లు, హైదరాబాద్ వరదల సమయంలో రూ.5 కోట్లు ఇలా ప్రతిసారీ తెలుగు రాష్ట్రాల ప్రజలకు అండదండగా ఉంటున్న రామోజీరావు,ను ఎ1గా, శైలజను ఎ2గా చేర్చి సిఐడి కేసులు నమోదు చేయడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా సిఎం జగన్ తుగ్లక్ చర్యలు మానుకుని, కక్షపూరిత చర్యలు, వేధింపులు వంటి సైకో పనులు మానుకోవాలని హితవు పలికారు. దీన్ని తెలుగు ప్రజలంతా ఖండించాలని కోరారు.

## పారిశుధ్య కార్మికులకు అండ

మాట్లాడుతున్న సిఐటియు నేత గనిశెట్టి

**ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ :** పంచాయతీ పారిశుధ్య కార్మికులకు అండగా నిలిచి, వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని సిఐటియు జిల్లా గౌరవాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ అన్నారు. మంగళవారం స్థానిక యూనియన్ కార్యాలయంలో పంచాయతీ కార్మికుల సమస్యలపై ఎపి గ్రామ పంచాయతీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్( సిఐటియు) డివిజన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ నర్సీపట్నం డివిజన్‌లోని అన్ని మండలాల్లో పంచాయతీ పారిశుధ్య కార్మికులకు ఏడాదిగా వేతనాలు చెల్లించడం లేదన్నారు. తక్షణమే వేతనాలు చెల్లింపుతోపాటు పిఎఫ్ ఇఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించాలని, యూనిఫాం, చెప్పులు, సబ్బులు, నూనె ఇవ్వాలని కోరారు. పారిశుధ్య కార్మికులతోనే నీటి పథకం మోటారు, వీధిలైట్లు నిర్వహణ వంటి అదనపు బాధ్యతలు చేపట్టడం దుర్మార్గమన్నారు. తక్షణమే పంచాయతీ పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు డి సత్తిబాబు, కార్యదర్శి అడిగర్ల రాజు, యూనియన్ నాయకులు నాగరాజు, రాజు, లోవరాజు, వెంకన్న, వీరమ్మ పాల్గొన్నారు.

## ఇళ్ల బిల్లులు చెల్లించేదెన్నడో..?

### రోలుగుంట మండల సర్వసభ్య సమావేశంలో ప్రశ్నించిన సభ్యులు

సమావేశంలో మాట్లాడుతున్న అధికారి

**ప్రజాశక్తి-రోలుగుంట :** ఇళ్ల బిల్లుల చెల్లింపులో సంబంధిత హౌసింగ్ శాఖాధికారుల నిర్లక్ష్యం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని కొమరవోలు సర్పంచ్ గొర్లె చెల్లమ్మనాయుడు, కుసర్లపూడి సర్పంచ్ మడ్డు అప్పలనాయుడు, హౌసింగ్ ఎఇ ప్రేమానందంను నిలదీశారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి యర్రంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇళ్లు నిర్మించి, ప్రవేశానికి సిద్ధంగా ఉన్నా, బిల్లులు చెల్లించడం లేదన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే మండలంలోని 24 పంచాయతీ గ్రామాల్లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో మంజూరైన ఇళ్లకు మూడు నెలలుగా బిల్లులు చెల్లించడం లేదన్నారు. అసలు బిల్లులు వస్తాయా లేక అంతే సంగతులా అని లబ్ధిదారులు నాయకులపై ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. దీనిపై ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఎఇ వివరణనిస్తూ, జగనన్న కాలనీ లబ్ధిదారులకు బిల్లులు అవుతున్నాయని, మిగతా ఇళ్లకు బిల్లులు ఆగిపోవడం వాస్తవమేనన్నారు. ఉపాధి హామీ పథకం ఎపిఒ సూర్యమణి మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకొని పనివేళల్లో మార్పులపై కూలీల్లో అవగాహనకు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు సహకరించాలని కోరారు. ఉద్యానవనశాఖ అధికారి రాధిక మాట్లాడుతూ వైయస్సార్ తోట బడి పథకంలో మండలంలో ఆరు పంచాయతీ గ్రామాల్లో మామిడి, జీడిమామిడి మొక్కలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కూరగాయల విత్తనాలు 50 శాతం సబ్సిడిపై ఇస్తామన్నారు. అన్ని శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ధర్మశ్రీ

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ధర్మశ్రీ

**ప్రజాశక్తి-రోలుగుంట :** సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. మంగళవారం రోలుగుంట లో జగనన్న మా భవిష్యత్, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఎంపిపి యర్రంశెట్టి శ్రీనివాసరావు, కొమరవోలు ఎంపిటిసి రామ్, పలు గ్రామాల సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.





నాడు జరిగిన ఓ పోరాటంలో మాట్లాడుతున్న జి.సుబ్బారావు

ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక

ఉద్యమనేత

# కామ్రేడ్ జి.సుబ్బారావు

సంస్మరణ ప్రత్యేక అనుబంధం

Advt. Feature

విశాఖపట్నం | బుధవారం 12-04-2023 | 20 పేజీలు



# కార్మిక, ప్రజా నాయకుడు జి.సుబ్బారావు

- గాజువాకలో పలు కాలనీల నిర్మాణంలో కీలకపాత్ర
- కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటం
- నివాస ప్రాంతాల్లోనూ విశేష కృషి
- సిపిఎం ఇంటి పేరుగా స్థిరపడిన నేత

ప్రజాశక్తి - గాజువాక

జి.సుబ్బారావుగా కాకుండా గాజువాక ప్రాంతంలో సిపిఎం సుబ్బారావుగానే అందరికీ తెలుసు. సిపిఎంనే తన ఇంటి పేరుగా సుస్థితరం చేసుకున్న నేత ఆయన. సుబ్బారావు వస్తే సమస్య పరిష్కారమైపోతుందన్నది ఇక్కడి ప్రజల్లో ఉన్న నానుడి. సిపిఎం నేత గొల్లపల్లి సుబ్బారావు వ్యక్తిత్వం ఎలాంటిదో పై రెండు ఉదాహరణలు చాలు. నిత్యం కార్మికులు, పేద ప్రజల వెంట ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కామ్రేడ్ సుబ్బారావు అనేక ఉద్యమాలు, పోరాటాలు నడిపారు. గాజువాక పారిశ్రామిక ప్రాంత కార్మికుల సమస్యలపైనా, ఇక్కడి నివాస ప్రాంతాల్లో ప్రజల సమస్యలపైనా జి.సుబ్బారావు చేసిన కృషి మరువలేనిది. అందుకే ఆయన కార్మిక, ప్రజా నాయకునిగా గుర్తింపు పొందారు.

జి.సుబ్బారావు 1947 జనవరిలో తూర్పుగోదావరి జిల్లాలో తిరుపతయ్య సత్యవతి దంపతులకు జన్మించారు. అక్కడే ప్రాథమిక, హైస్కూల్ విద్యతో పాటు ఐటిఐ పూర్తి చేశారు. 1973లో బిహెచ్‌పివిలో ఉద్యోగంలో చేరారు. ఆ సమయంలో సిఐటియు విధానాలకు ఆకర్షితులై ఆ యూనియన్‌లో చేరారు. క్రమంగా కమ్యూనిస్టు సిద్ధాంతాలను వంటబట్టించుకొని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం సభ్యత్వం తీసుకున్నారు. సిఐటియు, సిపిఎంలో వివిధ హోదాల్లో పని చేశారు. కామ్రేడ్ సుబ్బారావు బిహెచ్‌పివిలో ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించి సిఐటియులో చేరినప్పటి నుంచి ఆ పరిశ్రమల్లో జరిగిన ప్రతి (మిగతా 12లో...)

# శ్రద్ధాంజలి

## కామ్రేడ్ గొల్లపల్లి సుబ్బారావు గారు

### సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు

మంచితనం, ఉన్నతమైన విలువలు కలిగిన వ్యక్తిగా అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచి,
మీ.. అకాల మరణం మాకు తీరని లోటు..మీ అడుగుజాడలలో నడుస్తూ...
అశయసాధనకై ముందుకు సాగుతాం...

మరదలు : గొల్లపల్లి నాగమణి
తమ్ముడు : శ్రీ జి.వి.వి సత్యనారాయణ
మరదలు : శ్రీమతి నాగమణి
అక్క : లక్ష్మి
చెల్లెళ్ళు : చంద్రావతి, మంగతాయారు
తమ్ముని కుమారుడు : జి.తిరుమల రావు
కోడలు : శ్రీమతి కృష్ణ వేణి
తమ్ముని కుమార్తె : శ్రీమతి సత్య
అల్లుడు : శ్రీ టి.నాగేశ్వరరావు
తమ్ముని కుమార్తెలు : సత్య శ్రావణి, కావ్యశ్రీ
తమ్ముని కుమారుడు : సంపత్ వినాయక్

కుమార్తె : శ్రీమతి రామ సుబ్బలక్ష్మి
అల్లుడు : శ్రీ బి.సుబ్రహ్మణ్యకుమార్
కుమార్తె : శ్రీమతి జ్యోతి
అల్లుడు : శ్రీ పి.వి.ఎస్ భాస్కరరావు
కుమార్తె : పాపలక్ష్మి
వారి కుమారుడు : శ్రీ ఆర్.కామేష్
కోడలు : శ్రీమతి ప్రియాంక
తోడళ్ళుడు : శ్రీ జవ్వల కామేశ్వరరావు
వదిన : శ్రీమతి సుబ్బలక్ష్మి
తోడళ్ళుడు : శ్రీ ఆర్.పట్టేశ్వరరావు
మరదలు : శ్రీమతి భానుమతి
తోడళ్ళుడు కుమారులు : ఆర్.శ్రీనివాసరావు రావు
ఆర్.ఎస్.ఆర్ సోమరాజు
కోడళ్ళు : సత్య, సుధ, ఆదిలక్ష్మి

మేనళ్ళుడు : శ్రీ మర్రెడ్డి శ్రీనివాసరావు
కుమార్తె : శ్రీమతి తిరుమల కుమారి
మేనళ్ళుడు : శ్రీ మర్రెడ్డి బాలాజీ
కుమార్తె : శ్రీమతి గౌరి పార్వతి
మేనళ్ళుడు : శ్రీ బీరుదా వి.వి.సత్య నారాయణ
కుమార్తె : శ్రీమతి జయ
మేనళ్ళుడు : శ్రీ బీరుదా లక్ష్మణ్
కుమార్తె : శ్రీమతి విజయరాణి
మనమరాలు : శ్రీమతి శ్రీ ప్రియ-బి.చైతన్య
స్నేహితుడు: ఎస్.విజయ్ కుమార్ రెడ్డి
ఎస్.విజయ లక్ష్మి
మరియు మనమలు, మనుమరాళ్ళు

# గొల్లపల్లి సుబ్బారావు జ్ఞాపకాల దృశ్యమాలిక

ప్రజా సమస్యలపై పోరాటంలో భాగంగా మహిళలతో మాట్లాడుతున్న కామ్రేడ్ సుబ్బారావు

ఆవిర్భావ దినోత్సవాన సిఐటియు జెండా ఆవిష్కరణలో సుబ్బారావు

గాజువాక ఇనాం భూముల సమస్యలపై పోరాట పాదయాత్రలో నర్సింగరావు, గంగారావులతో సుబ్బారావు

భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై నిర్వహిస్తున్న ర్యాలీలో కామ్రేడ్ సుబ్బారావు

ప్రజాసమస్యలపై వినతిపత్రం అందజేస్తున్న కామ్రేడ్ సుబ్బారావు

జోరు వానలోనూ ప్రజా సమస్యలపై పోరాటంలో కామ్రేడ్ సుబ్బారావు

ఇళ్ల పట్టాల సమస్యలపై ఆందోళనలో అజ శర్మ, ఇతర సిపిఎం నేతలతో కామ్రేడ్ సుబ్బారావు

నీటిఎద్దడిపై నిరసనలో...

గాజువాక జోనల్ కార్యాలయం వద్ద ప్రజా సమస్యలపై ఆందోళనలో కామ్రేడ్ సుబ్బారావు

సిపిఎం ప్రజా సమస్యల సమీకరణలో మాట్లాడుతున్న సుబ్బారావు

సిఐటియు జాతీయ మహాసభ సన్నాహక సమావేశంలో అజశర్మ తదితరులతో కామ్రేడ్ సుబ్బారావు

గాజువాక జోన్‌లో ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయి పోరులో ప్రజలతో కామ్రేడ్ సుబ్బారావు

# ఉద్యమాలతో జీవితం పెనవేసుకున్న జి.సుబ్బారావు

జిఎస్ఆర్ ఆకస్మిక మృతి దిగ్భ్రాంతి కలిగించింది. వారి భార్య మణి, కుమారులు సతీష్ బాబు, శిరీష్ బాబు, ఇతర కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలుపుతున్నాను. సిపిఎం నాయకునిగా సుమారు 45 సంవత్సరాలకుపైగా ప్రజా ఉద్యమాలతోనే జీవితం గడిపిన ఉద్యమకారుడు జి.సుబ్బారావు. బిహెచ్‌పివి ఉద్యోగిగా ఉన్న జి.సుబ్బారావుతో ఎమర్జెన్సీ అజ్ఞాతవాసం కాలంలో నా తొలి పరిచయం ఏర్పడింది. గాజువాక బిహెచ్‌పివితో ప్రారంభమైన ఉద్యమం రాష్ట్రంలోనే ప్రజా ఉద్యమం బలంగా విస్తరించడంలో జిఎస్ఆర్ పాత్ర మరువలేనిది. ఎమర్జెన్సీ నాటి నుంచి రిటైర్ అయ్యేవరకు బిహెచ్‌పివిలో జరిగిన ప్రతి ఉద్యమంలోనూ జిఎస్ఆర్ పాత్ర కీలకం. సిఐటియు గుర్తింపు యూనియన్‌గా ఉన్న కాలంలో యాజమాన్యం అక్రమ లాకౌట్ విధించింది. జిఎస్ఆర్‌తో సహా ముఖ్య నాయకులంతా సస్పెండ్ అయ్యారు. జిఎస్ఆర్ కార్యకర్తలందరినీ ధైర్యంగా ముందుండి నడిపించి నిర్బంధం నుంచి బయటపడ్డారు. పార్టీతో పాటు ప్రజా సంఘాలను ముందుండి నడిపించారు.

నాడు చిన్న గంట్యాడలో ఆఫీసును నిర్మించడంలోనూ, గాజువాక ప్రజాశక్తి ఏజెన్సీ రాష్ట్రంలో రెండో స్థానం సాధించడంలోనూ జిఎస్ఆర్ కృషి ఎంతైనా ఉంది. గత 30 సంవత్సరాల నుండి గాజువాక మున్సిపాలిటీలో మాత్రమే కాకుండా విశాఖ నగరంలోని మున్సిపల్ కార్మికుల ఉద్యమాన్ని ముందుండి నడిపించారు. 1979లో విశాఖ స్టీల్‌ప్లాంట్ నిర్మాణం ప్రారంభం కావడంతో బిహెచ్‌పివి కార్యకర్తలు విశాఖ స్టీల్ కాంట్రాక్టు కార్మికుల ఉద్యమంలో రాత్రింబవళ్లు పని చేశారు. వారిని నడిపించడంలో జిఎస్ఆర్ ముందున్నారు. గాయత్రి కంపెనీ నిర్బంధాన్ని ఎదుర్కోవడానికి అహర్నిశలు కృషి చేశారు. వేలాది మంది పని చేసే ఆటో నగర్ కార్మికులను ఐక్యం చేసి భారీ పోరాటాలకు జిఎస్ఆర్ నాయకత్వం వహించారు.

**- సిహెచ్.నర్సింగరావు,**
**సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



గాజువాక కర్ణవానిపాలెంలో ఏర్పాటు చేసిన సుందరయ్యకాలనీ అన్ని కాలనీలకు ఆదర్శప్రాయం. స్థానికులకు, పేదలకు ఉచితంగా ఇండ్ల స్థలాలు ఇప్పించడంలో నిజాయితీగా జిఎస్ఆర్ కృషి చేశారు. పోలీసుల అక్రమ నిర్బంధాన్ని ఎదిరించి పోరాడారు. దశమికొండ, స్వతంత్రనగర్, కాలనీలను నిలబెట్టడానికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. నివాసప్రాంతాల్లో ప్రజలకు ఎవరికి ఏ కష్టమొచ్చినా నేనున్నానని జిఎస్ఆర్ ముందుండి నడిపించారు. అలాగే షీలానగర్ కాలనీ ఏర్పడిన నుంచీ ఆ కాలనీ సమస్యల పరిష్కారానికి పలు పోరాటాలు నడిపారు. రోడ్లు, కమ్యూనిటీ హాళ్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కామ్రేడ్ సత్యవతితో కలిసి ఎంతగానో కృషి చేశారు. ఆ ప్రాంత ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ఆయన ఆశయ సాధన కోసం పోరాడటమే మనం అర్పించే నిజమైన నివాళి.



ఇనాం భూ సమస్యపై జరిగిన పోరాటంలో మాట్లాడుతున్న సిహెచ్.నర్సింగరావు (ఫైల్ ఫొటో)

నాటి సభకు హాజరైన ప్రజలు

# నిత్య శ్రామికుడు సుబ్బారావు

గాజువాక సత్తిరాజు భవన్‌లో ట్రేడ్ యూనియన్ కార్యకర్తల శిబిరం 1985లో జరిగింది. ఆంధ్రా స్టీల్ కార్పొరేషన్‌లో పనిచేసే కీర్తిశేషులు బొట్టా నర్సింగరావు, జి.పోలేశ్వరరావు, కె.పెంటారావు, నేను క్లాసులకు హాజరయ్యాం. సుబ్బారావు వచ్చి వర్గాలు, వర్గ పోరాటాలపై క్లాసులో బోధించారు. నాటి నుంచి సుబ్బారావు కన్ను మూసేవారకు వివిధ వేదికల ద్వారా కలిసి పనిచేశాం.

సిఐటియు రాష్ట్ర కమిటీ, విశాఖ జిల్లా కమిటీ, పార్టీ జిల్లా కమిటీ, మున్సిపల్ ఎఫ్‌సి, గాజువాక పార్టీ, సిఐటియు జోన్ కమిటీలు ఇలా పలు కమిటీల్లో కలిసి పనిచేశాం. పార్టీ, ట్రేడ్ యూనియన్ నిర్వహించిన పలు పోరాటాలు, ఆందోళనల్లో పాల్గొన్నాం. దీంతో సుబ్బారావు పని పద్ధతులను తెలుసుకునే అవకాశం ఏర్పడింది. ఆయన నిత్య శ్రామికుడు. రాష్ట్ర, జిల్లా, గాజువాక, మున్సిపల్ యూనియన్, షీలానగర్ ఏరియా బాధ్యతలు చూస్తూ ప్రజల వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి తనదైన శైలిలో కృషిచేశారు. ఎవరు ఏ సమస్య చెప్పినా నాకు సంబంధం లేదు అని చెప్పడం నేను వినలేదు. మొన్న అంత్యక్రియల్లో పాల్గొన్న ఒక రాజకీయ పార్టీ ప్రధాన నాయకుడేమన్నారంటే.. గాజువాకలో ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు పరిష్కరించలేని సమస్యలు సిపిఎం సుబ్బారావు దగ్గరకు వెళ్తే పరిష్కారమయ్యేవని చెప్పారు. ప్రజల కోసం ఎలా కష్టపడి పనిచేయాలో సుబ్బారావు జీవితంలో చూపించారు. అందుకే సుబ్బారావు ప్రజల మనిషయ్యాడు.

ఆరు నెలల క్రితం సుబ్బారావు తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. ఆరిలోవ హెల్త్ సిటీలోని ఒక ప్రయివేటు ఆసుపత్రిలో ఐసియులో పెట్టి వైద్యం చేయించాల్సి వచ్చింది. ఇంటికి వచ్చాక మరలా సీరియస్ అయితే షీలానగర్‌లోని ఆసుపత్రిలో చేర్పించారు. కుటుంబ సభ్యులతో సహా అందరం ఆందోళన చెందాం. సుబ్బారావు చిన్నబ్బాయి శిరీష్ ఆరిలోవ ఆసుపత్రి ఐసియులో సుబ్బారావుతో జరిగిన సంభాషణ గురించి మాకు చెప్పినదేమిటంటే.. నాన్న గారూ మీ ఆరోగ్యం బాగా క్షీణించిందని డాక్టర్లు చెప్పారు. మీరు మాకు కావాలి. పార్టీకి అవసరం. ఇంతవరకు మీ పని గురించి మేము చెప్పలేదు. మీ ఆరోగ్య పరిస్థితి రీత్యా ఇప్పుడు మా మాట మీరు వినాలి. కొంత విశ్రాంతి తీసుకొని ఆరోగ్యం చూసుకొని పనిచేయడంటే.. అని విషయాలు విని రాష్ట్ర కమిటీ మీటింగ్ ఉంది ఎల్లుండు విజయవాడకు టికెట్ రిజర్వేషన్ చెయ్యారా అన్నారంట. తిరిగి ఏమనాలో అర్థం కాలేదని శిరీష్ చెప్పారు.

నేను సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉండగా రెండేళ్లక్రితం ఒక ముఖ్య సమావేశంలో సుబ్బారావుకు వయసు పైబడినా ప్రజలు, కార్మికుల కోసం ఆయన కష్టపడే విధానాన్ని ప్రతి ఒక్కరమూ చూసి నేర్చుకోవాలని నేను ప్రతిపాదించాను. అందరూ అంగీకరించారు. కానీ, సుబ్బారావు లేచి నాకు వయసు పైబడిందంటే ఒప్పుకోను. దానిని తొలగించాల్సిందని పట్టుబడితే వయసు పదం తొలగించాం. తనకు వయసు పైబడిందన్న విషయాన్ని కూడా గమనించని విధంగా ఆయన పని ఉండేది.

సుబ్బారావు భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న జగ్గునాయుడు తదితరులు (ఫైల్ ఫోటో)

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఒక విప్లవకర పార్టీ. ఈ దేశ సంపద కొద్ది మంది వ్యక్తుల సొత్తుకారాదు. ప్రజలందరి హక్కు కావాలి. ఒక మనిషి వేరొక మనిషిని దోపిడీ చేసే వ్యవస్థ పోవాలి. దోపిడీ రహిత సమాజం దేశంలో నెలకొల్పాలన్నది సిపిఎం లక్ష్యం. ఈ లక్ష సాధనకు దేశంలోని ఏ పార్టీకి లేనటువంటి ఉన్నతమైన నిర్మాణ పద్ధతులను నిర్దేశించుకుంది. వీటిని పార్టీలో అందరమూ పాటించాల్సిందే. ఏ ఒక్కరమూ అతీతులం కాము. కారాదు. నాణేనికి ఇరువైపులా బొమ్మబొరుసులా ప్రతి వ్యక్తికీ బలమైన అంశాలుంటాయి. బలహీన అంశాలుంటాయి. ప్రజల కోసం శ్రమించడంతో పాటు పార్టీ నిర్మాణ పద్ధతులను ఆకళింపుచేసుకొని అమలుచేయడం పార్టీలో క్రమశిక్షణకు గీటురాయి. కుళ్లుతున్న ఈ బూర్జువా రాజకీయ వ్యవస్థలో ఇతర పార్టీలకన్నా ఉన్నతంగా సిపిఎం నిలవడానికి ఈ విధానం ఒక కీలకాంశంగా ఉంది. దీన్ని అన్ని స్థాయిల్లోనూ కంటికి రెప్పలా కాపాడుకోవాలి.

సిపిఎం లక్ష్యాన్ని అంగీకరించి పార్టీలో చేరడం వేరు. ఆ లక్ష్య సాధన కోసం ఎన్ని ఆటుపోట్లు వచ్చినా ఎదుర్కొని తుది శ్వాస వరకు అంకితమై పనిచేయడం వేరు. సుబ్బారావు ధన్యజీవి. తన తుది శ్వాసవరకు ఎర్ర జెండా బాట విడవలేదు. ఈ బాటే ఆయనను ప్రజల మనిషిని చేసింది. వేలాది మంది హృదయాల్లో స్థానాన్ని ఇచ్చింది. తన గుండెపై ఎర్ర జెండాను కప్పుకొని అంతిమయాత్రకు అనుమతినిచ్చింది. సుబ్బారావులోని సద్గుణాలను, కష్టించే తత్వాన్ని ప్రతి ఒక్కరమూ అలవర్చుకోవాలి. పార్టీ లక్ష్య సాధనకు పునరంకితం కావాలి. పార్టీ శ్రేయోభిలాషులు, అభిమానులు, సుబ్బారావు బంధుమిత్రులు ఇందుకు తమ వంతు సహాయసహకారాలు అందించడమే ఆయనకు ఘనమైన నివాళి అర్పించినవారమవుతామని విన్నవించుకుంటూ... సుబ్బారావు అంతిమయాత్ర, సంతాప సభల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సిపిఎం విశాఖ జిల్లా కమిటీ తరుపున హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ....

**- ఎం.జగ్గునాయుడు**
**సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి**

శ్రద్ధాంజలి

కామ్రేడ్ జి.సుబ్బారావు గారు

గౌరవ అధ్యక్షులు : ఆటోనగర్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)

మంచితనం, ఉన్నతమైన విలువలు కలిగిన వ్యక్తిగా అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచి,
మీ అకాల మరణం మాకు తీరని లోటు..మీ అడుగుజాడలలో నడుస్తూ...ఆశయసాధనకై ముందుకు సాగుతాం...

VASSIWA

VISAKHA AUTONAGAR SMALL SCALE INDUSTRIALLISTS WELFARE ASSOCIATION (VASSIWA) Reg.No.550/90
AUTONAGAR, VISAKHAPATNAM.

A.K.BALAJI
President
VASSIWA
LALITHA METALS
Plot No.A-1&2, A.P.I.E
AUTO NAGAR, VSP.
Cell : 98481 88822

D.VINOD
Secretary
M/s.NIRMALA INDUSTRIES
Autonagar, Visakhapatnam.

E.KRISHNA PRASAD,
Vice-President
M/s.SAKUNTALA ENGG WORKS
Autonagar, Visakhapatnam.

B.N.RAO, Treasurer
M/s.SAI RAM CRONITE ALLOY CASTINGS
Autonagar, Visakhapatnam.

V.SRINIVASA RAJU
Joint secretary
M/s.SRUJANA ENGG WORKS
Autonagar, Visakhapatnam.

P.V.RAM PRASAD
Executive Member
M/s.V.S.ANOOHYA SYSTEMS & CASTINGS
Autonagar, Visakhapatnam.

A.SATYANARAYANA RAJU
Executive Member
M/s.ALLURI INDUSTRIES
Autonagar, Visakhapatnam.

NAGI REDDY
Executive Member
M/s.VENKATARAMANA PIPES
Autonagar, Visakhapatnam.

P.DIWAKAR, Joint Secretary
M/s.DHEERAJ ENGINEERING WORKS
Autonagar, Visakhapatnam.

CH.NOOKA RAJU, Executive Member
M/s.JAIVEER ENTERPRISES
Autonagar, Visakhapatnam.

PRABHAKAR ISO TECH
B-Block, Autonagar, Visakhapatnam.

DEVI GENERAL ENGINEERING WORKS
Pedagantyada, Visakhapatnam

# అలుపెరుగని పోరాట యోధుడు

- కె.ఉమామహేశ్వరరావు
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు)

అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు జీవితాంతం అలుపెరుగని పోరాటం చేసే యోధులు కొద్ది మంది మాత్రమే ఉంటారు. ఆ కోవకు చెందిన వారే కామ్రేడ్ గొల్లపల్లి సుబ్బారావు. ఉద్యమంలో ఆటంకాలు, ఎదురుదెబ్బలు ఎన్ని ఎదురైనా మొక్కవోని దీక్షతో ఎత్తిన జెండా దించకుండా కడవరకు పేదల గుండెల్లో చిరస్మరణీయుడుగా నిలిచిన ఎర్రజెండా ముద్దుబిడ్డ కామ్రేడ్ సుబ్బారావు.

**కామ్రేడ్ సుబ్బారావు ఇంటి పేరుగా సిపిఎం**

గాజువాక ప్రాంతంలో కామ్రేడ్ సుబ్బారావు ఇంటి పేరు గొల్లపల్లి స్థానంలో సిపిఎం అని స్థిరపడింది. సిపిఎంనే ఇంటిపేరుగా గుర్తింపు పొందడం సుబ్బారావుకే సాధ్యమైంది. తన సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో పేదలకు సంబంధించి వ్యక్తిగత సమస్యలు, కుటుంబ సమస్యలు, పోలీస్ స్టేషన్, ఎమ్మార్వో ఆఫీస్, మున్సిపల్ కార్యాలయం ఇలా ఏ సమస్య ఎదురైనా సిపిఎం సుబ్బారావు దగ్గరికి వెళ్తే పరిష్కారం లభిస్తుంది అనే నానుడి గాజువాక ఏరియాలో ప్రభలంగా ఉండటం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనం. సమస్యల పరిష్కారంలో ఆయన చూపే చొరవ, సమయస్ఫూర్తి, అధికారుల్లోనూ, పేద ప్రజల్లోనూ ఆయన స్థానాన్ని పదిలంగా నిలబెట్టింది. కార్యక్రమాల నిమిత్తం విశాఖ వెళ్లిన సందర్భంలో ఆయన ఇంటికి ఆహ్వానించి తీసుకెళ్లేవారు. ఈ సందర్భంగా నేను గమనించిన ప్రత్యేక విషయం ఏమిటంటే... వివిధ సమస్యలతో బాధపడేవారు ఆయన సహాయ సహకారాల కోసం ఉదయం ఐదు గంటలకే ఆయన ఇంటి వద్ద వేచి ఉండేవారు. ఓపికతో, ఓర్పుతో వారికి నచ్చజెప్పి పంపడం, అధికారుల జోక్యాన్ని కోరి సమస్యలు పరిష్కరించటం అనేక సందర్భాలలో నేను గమనించాను. ఆయన ప్రజలతో నిత్య సంబంధాలు కలిగి ఉండేవారు. అదే ఆయనకు చివరిదాకా ఊపిరిగా నిలిచింది.

**ఉద్యమాలే ఊపిరిగా...**

కామ్రేడ్ సుబ్బారావుతో నాకున్న పరిచయం రాష్ట్ర విభజన తర్వాత మరింత దగ్గరగా ఆయనతో కలిసి పనిచేసే అవకాశం కలిగింది. మున్సిపల్ యూనియన్ కార్యకలాపాలలో ఉమ్మడి రాష్ట్ర ఉద్యమంలో కూడా ఆయనకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. రాష్ట్ర సంఘానికి కోశాధికారిగా పని చేశారు. విభజన తర్వాత కూడా ఒక పర్యాయం కోశాధికారిగా పనిచేశారు. 2019లో గాజువాకలో జరిగిన మహాసభలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైనారు. ఈ రెండు కారణాల రీత్యా నాకు ఆయనతో మరింత సాన్నిహిత్యం ఏర్పడింది. అప్పటికే తన వయసు 74 ఏళ్లు. ఈ కాలంలో అనేక సమ్మెలు పోరాటాలు జరిగాయి. ఏ సందర్భంలో కూడా తన వయస్సును లెక్కచేయకుండా యువకులతో పోటీపడి ఉద్యమంలో ముందుండేవారు. మున్సిపల్ కార్మికుల జీవితాలు బాగుపడాలంటే వారి ఉద్యోగాలు పర్మినెంట్ కావాలి. అందుకోసం ప్రత్యక్ష ఆందోళన పోరాటాలతో పాటు కోర్టుల్లో కేసులు వేసి అయినా కార్మికులను పర్మినెంట్ చేయించాలన్న పట్టుదల ఆయనలో నిలువెల్లా ఉండేది. 2020 సెప్టెంబర్‌లో కరోనా మహమ్మారి ఉధృతంగా ఉన్న దశలో యువతీ యువకులే దూరప్రాంతాలకు ప్రయాణం చేయాలంటే భయపడుతున్న తరుణంలో అవేమీ లెక్క చేయకుండా విశాఖ నుండి గుంటూరు వరకు ప్రయాణించి హైకోర్టు లాయర్‌తో సంప్రదింపులు జరిపి కోర్టులో కేసు వేయించడానికి ఆయన చూపిన చొరవ మరువలేనిది. ఆ కోరిక నెరవేరకుండానే ఆయన మన నుండి దూరం కావడం అత్యంత బాధాకరం.

**సుబ్బారావు సతీమణి మణి సేవలు మరువలేనివి**

కామ్రేడ్ సుబ్బారావు 77 ఏళ్ల వయసులో కూడా చురుకుగా పనిచేయడానికి కారణం ఆయన సతీమణి మణి అందించిన సేవలు, సహకారం వెలకట్టలేనివి. ఇంటికి ఎవరు వచ్చినా విసుగు, విరామం లేకుండా ఆమె కూడా వారి సేవల్లో మునిగిపోయేవారు. వండేదానికి, పెట్టే దానికి తీరికే ఉండేది కాదు. మున్సిపల్ యూనియన్ విశాఖ నగర ఆఫీస్ బ్యారర్స్ మీటింగ్ సుబ్బారావు ఇంటి వద్ద జరుగుతుందంటే ఫుల్ అటెండెన్స్ ఉండేది. దీనికి ప్రత్యేక కారణం కార్యకర్తల పట్ల ఆయన చూపే ప్రేమ, ఆప్యాయతతో పాటు ప్రత్యేకించి కామ్రేడ్ మణి చూపించే ఆదరణ కార్యకర్తలకు ఉత్సాహాన్ని నింపేది. కార్యకర్తల పట్లే కాదు వారి ఇంటికి ఎవరు వచ్చినా ఆ రకమైన ఆదరణ చూపుతూ తల్లిలా ఆదరించే మహోన్నతమైన వ్యక్తి కామ్రేడ్ మణి.

**కామ్రేడ్ సుబ్బారావు జీవితం నేటి యువతరానికి ఆదర్శం**

కామ్రేడ్ సుబ్బారావు మున్సిపల్ యూనియన్‌లోని యువతరాన్ని ఆదరించడంలోనూ, ప్రోత్సహించడంలోనూ ముందుండేవారు. అదే సందర్భంలో ఎవరైనా తప్పుగా మాట్లాడినా లేదా ఉద్యమానికి నష్టం తెచ్చే పద్ధతులో వ్యవహరించినా ఏమాత్రం సహించేవారు కాదు. అటువంటి వారికి తమ తప్పును గుర్తించేటట్లు చేయటంతో పాటు భవిష్యత్తులో అలా జరగకుండా చూసుకోవాలని నచ్చజెప్పడంలో కూడా ఆయన సమయస్ఫూర్తితో వ్యవహరించేవారు. తనకు ప్రజల్లో ఉన్న ఆదరణ, అధికారుల్లో ఉన్న గుర్తింపు గౌరవం చూసుకొని ఎప్పుడు గర్వం ప్రదర్శించే వారు కాదు. సాదా సీదా జీవితాన్ని గడిపారు. ఆయన మాటల్లోనే చెప్పాలంటే "ఎర్రజెండా కప్పుకొని చావడమే నా జీవిత ఆశయం" అని అనేవారు. చివరకు ఆయన కోరుకున్నదే జరిగింది. అందుకే ఆయన జీవితం చిరస్మరణీయం. నేటి యువతరానికి ఆయన జీవితం ఆదర్శమయం. కామ్రేడ్ సుబ్బారావు ఆశయ సాధనకు కృషి చేయడం ద్వారానే ఆయనకు మనం నిజమైన నివాళి అర్పించిన వారం అవుతాం. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేద్దాం.


## ఉద్యమ నేతకు అశ్రునివాళి



అలుపెరగని యోధుడుగా మీరు సాధించిన విజయాలు ఒకచరిత్ర... మీరు వెలిగించిన చిరుదీపాలే మాకు మార్గదర్శకాలు !
నిజాయితీతో, సమరశీలతతో, సమయస్ఫూర్తి, పట్టుదలతో చేసిన త్యాగాలు, ఉద్యమ కర్తవ్యాలను
జివిఎంసి కార్యకర్తలు, నాయకులకు, అందరూ మున్ముందుకు తీసుకువెళ్ళినప్పుడే అతనికి మా ఇచ్చే నిజమైన నివాళి....

కామ్రేడ్ జి.సుబ్బారావు గారు
గౌరవ అధ్యక్షులు : గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్

పి.వెంకటరెడ్డి గౌ॥ అధ్యక్షులు
టి.నూకరాజు అధ్యక్షులు
ఊరుకూటి రాజు ప్రధాన కార్యదర్శి
యమ్. సూరీడు కోశాధికారి
బి.రత్నం వర్కింగ్ ప్రెసిడెంట్
వి.కృష్ణారావు ఆర్గనైజింగ్ సెక్రటరీ
ఎం.వి.ప్రసాద్‌రావు డిప్యూటి జనరల్ సెక్రటరీ
గొలగాని అప్పారావు సీనియర్ వైస్ ప్రెసిడెంట్

వైస్ ప్రెసిడెంట్స్: ఎస్.ఇంధివర
బి.రాజు (భీమిలి)
ఎస్.రామప్పడు (మధురవాడ)
సిహెచ్.శేషుబాబు (మధురవాడ)
పి.అప్పలరాజు (జగదాంబ)
ఎస్.రమణ (కంచరపాలెం)
ఆర్.లక్ష్మణమూర్తి (మల్కాపురం)
ఓ.అప్పారావు (కంచరపాలెం)
వి.మహేశ్వరి (కంచరపాలెం)
ఇ.ఆదినారాయణ (యు.జి.డి)
డి.శంకరరెడ్డి (నీటి సరఫరా)
బి.శ్రీనివాసరావు (మలేరియా)
సిహెచ్.కిరణ్‌కుమార్ (పార్కులు)
పి.అనిల్ కుమార్ (క్లాప్ డ్రైవర్)
ఎన్.అజయ్ (అనకాపల్లి)

కార్యదర్శులు :
జె.ఆర్.నాయుడు (మద్దిలపాలెం)
జి.వరలక్ష్మి (మద్దిలపాలెం)
ఎం.ఈశ్వరరావు (జగదాంబ)
పి.వెంకటలక్ష్మి (జగదాంబ)
కె.రమణ (మల్కాపురం)
ఎన్.ఉమా (మల్కాపురం)
ఎస్.గణేష్ (గాజువాక)
ఎన్.మీనాక్షి (గాజువాక)
బి.రాము (గాజువాక)
కె.సత్యవతి (అగనంపూడి)
జి.లలిత (పెందుర్తి)
ఆర్.శ్రీనువాస్ (నైట్ ప్యాకేజీ)
కె.వెంకటరావు (నీటి సరఫరా)
పి.రాజశేఖర్ (వెటర్నరీ)
పి.సురేష్ (క్లాప్ డ్రైవర్)

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పోరేషన్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రిజి.నెం. డి/1877/2001
డోర్. నెం. 10-4-17/3, జివియంసి ప్రధాన కార్యాలయం ఎదురుగా, రామ్‌నగర్, విశాఖపట్నం. ఫోన్ 9490300035, 9490098805

# తెగువగల నాయకుడు సుబ్బారావు

కామ్రేడ్ జి.సుబ్బారావు నిస్వార్థ, త్యాగధనుడు. నాలుగు దశాబ్దాలకు పైగా కలిసి పనిచేశాం. అడ్డంకులను, ఆరోగ్యాన్ని సహితం లెక్క చేయకుండా నిత్యం ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా భావించేవాడు. వృత్తి రీత్యా పనిచేసే బిహెచ్‌పివి యాజమాన్యం సస్పెండ్ చేసినా, ఏ మాత్రం వెరవక, అదే అవకాశంగా చేసుకుని, పూర్తి సమయాన్ని కార్మికోద్యమాలకే వెచ్చించిన ధైర్యవంతుడు. గాజువాక ప్రాంతంలో వివిధ తరగతుల ప్రజల తలలో నాలుకగా నిలిచాడు. ముఖ్యంగా ఆటోనగర్, జివిఎంసి కార్మికులను సంఘటితం చేయడంలో ఆయన పాత్ర మరువరానిది.

బిపి, సుగర్, గుండె సంబంధిత వ్యాధులతో పోరాడుతునే, మరోపక్క ప్రజా పోరాటాలకు కూడా పూర్తి సమయాన్ని వెచ్చించిన మనో ధైర్యం ఆయనది. ఆరోగ్యం బాగాలేదు కదా! తిరగడం కొంత తగ్గించవచ్చు కదా! అని ఒకసారి నేను సలహా ఇస్తే, ప్రజల మధ్య అలా తిరిగితేనే ఆయన ఆరోగ్యం బాగుంటుందని ఆయన భార్య మణి బదులిచ్చారు. అదీ వారి నిబద్ధత.

తప్పు ఎక్కడ జరిగిందని భావించినా, దానిని సరిచేయడానికి గట్టిగా పోరాడేవాడు. అది ప్రజలకు చెందినదైనా, తను పనిచేసే సంస్థలోనైనా తుదిదాకా ఫైట్ చేసేవాడు. అది ఆయన ప్రత్యేకత.

వ్యక్తిగతంగా నాకు ఆప్తుడు. ఆయన కష్ట సుఖాలను మనసు విప్పి చెప్పుకునే సాన్నిహిత్యం నాతో ఉండేది. చనిపోవడానికి ఐదు రోజుల ముందు కూడా ఫోన్‌లో మాట్లాడాడు. తీవ్ర ఆరోగ్య సమస్యలున్నా, ప్రాణమున్నంత వరకూ ప్రజల మధ్యనే ఉండడం అరుదుగా జరుగుతుంది. కామ్రేడ్ సుబ్బారావు లేని లోటు తీర్చలేనిది. ఆయనకు విప్లవ జోహార్లు.

**- ఎ.అజ శర్మ,**
**ప్రధాన కార్యదర్శి,**
**ఉత్తరాంధ్ర అభివద్ధి వేదిక**

# మార్క్సిస్ట్ పార్టీకి ఒక ప్రజా సైనికుడు

సుబ్బారావుతో నాకు 1980వ సంవత్సరం నుంచి పరిచయం ఉంది. ఆయనపై నాకు ముందుగా కలిగిన అభిప్రాయం ఏమిటంటే ఏదైనా ఒక విషయాన్ని కచ్చితంగా నిలదీసి అడుగుతాడు. ఆ ధైర్యం నాకు బాగా నచ్చేది. తర్వాత పార్టీ జిల్లా కమిటీలలో ఆయనను 1988లో తీసుకున్నాక కలిసి పనిచేశాం. గాజువాక డివిజన్‌కు ఆయన కార్యదర్శిగా ఉన్నపుడు నేను జిల్లా కార్యదర్శిగా ఉన్నాను. ఆయన ఎల్లప్పుడూ సాధారణ ప్రజానీకం తో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండేవాడు. వారి తాలూక అనేక సమస్యలపై అధికారులతో నిత్యం రాయబారాలు నడిపేవాడు. అధికారులతో కూడా విస్తృతమైన సంబంధాలు ఉండేవి. పోలీస్, తహశీల్దార్, మునిసిపాలిటీ ఏ శాఖ ద్వారా సమస్య అయినా సరే పరిష్కారం కోసం కృషిలో ముందు వరసలో ఆయనే ఉండేవాడు. అలా నిరంతరం కష్ట పడేవాడు. అతనికి ఎంతో కాలంగా హృదయ సంబంధిత సమస్య ఉంది.. మందులు వేసుకుంటూనే ఉద్యమాల్లో పాల్గొనే వారు. ఆరోగ్య సమస్యలు ఉన్నప్పటికీ ఏనాడూ పని విషయంలో వెనుకడుగు వేయలేదు. ఉద్యోగ విరమణ అనంతరం ఉద్యమ కార్యకర్తగా, ప్రజా సేవకునిగా జీవితాంతం గడిపారు. మార్క్సిస్ట్ పార్టీకి ఆయన ఒక ప్రజా సైనికుడిగా పని చేశారు.

**-ఎంవివిఎస్ శర్మ,**
**ప్రజాశక్తి పూర్వ సంపాదకులు**

నాడు జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంవివిఎస్.శర్మ

# అనుభవాలు మరువలేనివి

విద్యార్థి ఉద్యమంలో పని చేసినప్పటి నుంచి కామ్రేడ్ సుబ్బారావుతో పరిచయముంది. సత్తిరాజు భవన్‌లో నిర్వహించిన విద్యార్థి సంఘం శిక్షణ తరగతులకు ఆయన సహకరించారు. నేను నగర కార్యదర్శిగా వున్నప్పుడు, ఆయన గాజువాక పట్టణ కార్యదర్శిగా పనిచేశారు. ఇద్దరమూ జిల్లా కమిటీలో ఉన్నాం. ప్రజల సమస్యలపై నికరంగా పని చేసేవారు. మున్సిపల్ యూనియన్‌కు ఆయన అధ్యక్షునిగా పనిచేసిన కాలంలో నేను గౌరవాధ్యక్షునిగా ఉన్నాను. మున్సిపల్ యూనియన్ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. ఆయనతో కలిసి పని చేసిన కాలంలోని అనుభవాలు మరువలేనివి.

**- కె.లోకనాథం,**
**సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి**



నాడు జరిగిన భెల్ కార్మికుల పోరాటంలో మాట్లాడుతున్న తపన్‌సేన్

# మాది 45 ఏళ్ల ఉద్యమ సంబంధం

విశాఖ ప్రభుత్వరంగ సంస్థ బిహెచ్‌పివిలో 1977 నాటికి కార్మిక ఉద్యమం ఉత్తుంగ తరంగమై ఎగిసిపడుతున్న రోజులవి. సిఐటియు బలీయమైన పెద్ద సంస్థగా 70 శాతం పైగా కార్మికుల వెన్నుదన్నుతో యూనియన్ ఎన్నికల్లో సత్తా చాటిన నాటి రోజుల్లో పార్టీ సభ్యత్వం స్వీకరించారు. ఎన్నికల్లో గెలిచాను. ఇటు బిహెచ్‌పివి సంస్థలోనూ, పార్టీ, సిఐటియు కమిటీల్లో సుబ్బారావుతో కలిసి పనిచేశాను.యూనియన్ బాధ్యతల్లో ఉన్నప్పుడు సుబ్బారావుతో అనుబంధం పెరిగింది. నగరంలో నా నివాసముండడంతో జగదాంబ దరి పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళ్లి సేవలందించేవాడిని , తర్వాత 1985లో జి సుబ్బారావు, రాజేంద్ర ప్రసాద్‌లతో కలిసి పార్టీ జిల్లా కమిటీలకు ఎన్నికై సుదీర్ఘ కాలం పాటు ఉమ్మడిగా పనిచేశాం.ప్రధానంగా గాజువాక పారిశ్రామిక ప్రాంతంలో, అక్కడ నివాస ప్రాంతంల్లోనూ, స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు కార్మికుల్లోనూ, మున్సిపనల్ కార్మికుల్లోనూ, ఆటోనగర్‌లోనూ ఉద్యమాభివృద్ధికి జి.సుబ్బారావు విశేషకృషి చేశారు. గాజువాక డివిజన్ పార్టీ కార్యదర్శిగా సుదీర్ఘకాలం పని చేశారు. బిహెచ్‌పివి పరిరక్షణ ఉద్యమానికి సుబ్బారావు సహాయ సహకారాలు అందించే వారు. సుదీర్ఘ కాలం పాటు పార్టీకి, సిఐటియుకు చేసిన సేవలు మరువలేనివి.కామ్రేడ్ జి సుబ్బారావు మరణానికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, ఆయన భార్య మణి, కుమారులకు సంతాపం తెలియజేస్తున్నా.

**ఎస్. జ్యోతీశ్వరరావు**
**సిఐటియు నేత,**
**విశాఖ జిల్లా**

# సుబ్బారావు చేతుల మీదుగా సిపిఎం సభ్యత్వం

బిహెచ్‌పివిలో ఉద్యోగంలో చేరిన నాటి నుండి ఎర్రజెండా అన్నా, కామ్రేడ్స్ అన్నా నాకు అభిమానం, గౌరవం. ఎల్‌ఎంఎస్ విభాగంలో పనిచేస్తున్నప్పుడు తవిటయ్య, జె. కోటేశ్వరరావు, కాట్రగడ నరసింహారావు, రంగారెడ్డి, కె.ఆర్ నారాయణ తదితర కామ్రేడ్స్‌తో మంచి సంబంధాలుండేవి. బిహెచ్‌పివిలో సిపిఎం, సిఐటియులో చురుగ్గా పనిచేస్తున్న 1977లో ప్రత్యక్ష కార్యకర్తగా మారాను. చట్టివానిపాలెంలోని తన ఇంట్లోనే జి.సుబ్బారావు నాకు పార్టీ సభ్యత్వం ఇచ్చి, ప్రమాణం చేయించారు. పార్టీలో సభ్యుడినైనా, కొన్నాళ్లపాటు ఎటువంటి బాధ్యతలు అప్పగించకపోవడంతో, సుబ్బారావును అడిగితే అప్పుడు ప్రజాశక్తి వారపత్రిక పంపిణీ బాధ్యతను అప్పగించారు. అప్పటినుండి జి.సుబ్బారావుతోనూ, ఆయన భార్య మణితో మా కుటుంబం సంబంధాలు కలిశాయి. నేను రిటైర్ హైదరాబాద్‌లో స్థిరపడి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బాధ్యతల్లో ఉన్నప్పుడు సుబ్బారావు ఎపుడు హైదరాబాదు వచ్చినా నన్ను కలవకుండా వెళ్లేవారు కాదు. నేను కూడా విశాఖ వచ్చినప్పుడు సుబ్బారావును కలిసివెళ్లేవాడిని. పార్టీతో, సిఐటియు కార్మికవర్గం, పట్టణ పేదప్రజానీకంతో, నిత్యం ఉద్యమాలతో మమైకమైన ధన్యజీవి మా సుబ్బారావు.

77 ఏళ్ళు దాటుతున్న సమ వయస్కులం. నేను ఏడాదిలో రెండుసార్లు ఆపరేషన్లు చేసినా కోలుకున్నాను. సుబ్బారావు మరణంతో మంచి మిత్రుడు, ఆప్తుడిని కోల్పోయాను..త్వరలోనే విశాఖ వచ్చి సుబ్బారావు కుటుంబాన్ని కలిసి పరామర్శిస్తాను. ఆయన భార్య మణి, ఇతర కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపం.

**శాఖమూరి నాగేశ్వరరావు**
**సిపిఎం సీనియర్ కార్యకర్త,**
**హైదరాబాద్**

## ఎర్రజెండా ముద్దు బిడ్డడు

కష్టజీవుల కంటి పాపడు
ఎర్రజెండా ముద్దు బిడ్డడు
కామ్రేడా... సుబ్బారావు
అందుకో.. మా జోహార్లు
అరుణ అరుణ.. జోహార్లు

అచ్చమైన పలకరింపు
స్వచ్ఛమైన చిరునవ్వు
ఆత్మీయ బంధువా
అందుకో.. మా జోహార్లు
అరుణ అరుణ జోహార్లు!

ఉద్యమాల వేగుచుక్క
ఎర్రపూల.. పోరు మొక్క
సుత్తి కొడవలి జెండలోన
సుక్కవై నిలచినావా!
కామ్రేడా సుబ్బారావు
అందుకో... మా జోహార్లు!

ఆశయాల తోట లోన
ఉద్యమాల బాట లోన
అలుపెరుగని వీరుడా
శ్రమజీవుల సూర్యుడా
కామ్రేడా సుబ్బారావు
అందుకోండి మా జోహార్లు!

జనం కోసం జాగృతి కోసం

రణం చేసిన ధీరుడా
మరువలేదు.శ్రామికలోకం
మీరు చేసిన త్యాగ ఫలం
అమరుడా.. సుబ్బారావు
అందుకోండి మా జోహార్లు
విప్లవాల విప్లవాల వందనాలు
ఎర్రపూల చందనాలు.

**- ఎస్‌జిఎమ్.బాషా**

శ్రద్ధాంజలి

కామ్రేడ్ జి.సుబ్బారావు గారు
గౌరవ అధ్యక్షులు : గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్
మంచితనం, ఉన్నతమైన విలువలు కలిగిన వ్యక్తిగా అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచి,
మీ అకాల మరణం మాకు తీరని లోటు..మీ అడుగుజాడలలో నడుస్తూ...
అశయసాధనకై ముందుకు సాగుతాం...

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్
(సి.ఐ.టి.యు. అనుబంధం) రిజి.నెం. డి/1079/89
డోరు నెం. 10-4-17/3, జివియంసి ప్రధాన కార్యాలయం ఎదురుగా, రామ్‌నగర్, విశాఖపట్నం. ఫోన్ 9490300035, 9490098805
ఎస్. త్రినాధ్‌రావు - అధ్యక్షులు
పెతకంశెట్టి వెంకటరెడ్డి - ప్రధాన కార్యదర్శి
ఎర్రంశెట్టి ఏసురాజు - వర్కింగు ప్రెసిడెంట్
ఆర్. రవి - వర్కింగు సెక్రటరీ
బండి వెంకటరమణ - అడిషనల్ సెక్రటరీ
కోరంగి బుద్ధ - కోశాధికారి
బంగారి దేవుడమ్మ - కార్యదర్శి 1
మళ్ళ ఆదినారాయణ - కార్యదర్శి 2

జి.వి.యమ్.సి. వాటర్ ఫిల్టరేషన్ ప్లాంటు వర్కర్సు యూనియన్
(సి.ఐ.టి.యు. అనుబంధం) రిజి.నెం. డి/1310/1993
డోరు నెం. 28-6-8, ఎన్.పి.ఆర్ భవన్, యల్లమ్మతోట, జగదాంబ జంక్షన్, విశాఖపట్నం-20. సెల్ : 9490098805, 9542866719
పెతకంశెట్టి వెంకటరెడ్డి - అధ్యక్షులు
బి.ఆనందకుమార్ - ప్రధాన కార్యదర్శి
డి.శంకర రెడ్డి
కె.వెంకటరావు
బి. త్రినాథ్‌రావు
సిహెచ్.మోహన్‌రెడ్డి
కె.సూరిబాబు
సిహెచ్.రామకృష్ణరాజు
ఓ.సత్యనారాయణ
ఇ.ఆదినారాయణ
పి.చిన్న
వై.వి.చలపతి
కె.చినబాబు
కె.కనకరాజు
ఇ.ఈశ్వరరావు
కె.సతీష్
గండి రమణ
ఎ.కె.బి.ఎస్ రవి కుమార్
పి.సతీష్
జి.అన్నారావు
శంకర్
నాయుడు
గణేష్

జి.వి.యమ్.సి. కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (క్లాప్ డ్రైవర్స్)
(సి.ఐ.టి.యు. అనుబంధం)
డోరు నెం. 28-6-8, ఎన్.పి.ఆర్ భవన్, యల్లమ్మతోట, జగదాంబ జంక్షన్, విశాఖపట్నం-20. సెల్ : 9490098805
పెతకంశెట్టి వెంకటరెడ్డి గౌరవ అధ్యక్షులు
పి.అనిల్ కుమార్ - అధ్యక్షులు
పి.సురేష్ - కార్యదర్శి
ఎస్.కె.రఫీ
వి.అప్పలరాజు
ఎం.గణేష్
బి.స్వామి
కె.రవి
ఎన్.సతీష్
జె.శివకుమార్
ఎస్.ఆదినారాయణరావు
ఎ.అభి
వై.ఈశ్వరరావు
ఎస్.చిన్నబాబు
బి.రామకృష్ణ
జె.అప్పన్న

# సుబ్బారావు మృతి మున్సిపల్ ఉద్యమానికి కుదుపు

సిపిఎం సీనియర్ నాయకులు, కామ్రేడ్ సుబ్బారావు మరణంతో మున్సిపల్ ఉద్యమానికి ఒక కుదుపు వచ్చినట్టయింది. సుబ్బారావుకు వెంకటరెడ్డి ఆత్మ అని పిలుస్తుంటారు. నా వయసు 67. కామ్రేడ్ సుబ్బారావు వయస్సు 77. మున్సిపల్ వర్కర్స్ మమ్మల్నిద్దర్నీ చూస్తే ముచ్చట పడుతుంటారు. సిఐటియు, సిపిఎం ఉద్యమంలో మా ఇద్దరికీ 1984 నుంచి పరిచయం ఉంది. 1992లో దేశ ప్రధానమంత్రి పివి.నరసింహారావు విశాఖ పర్యటన సందర్భంగా సింహాచలం, గాజువాక కొండలపై ఉన్న నివాసాలను కూల్చాలని ఆదేశాలు ఇచ్చినప్పుడు గాజువాక కొండలపైన నివసించే పేదలను సుబ్బారావు సమీకరించి చేసిన పోరాటం నన్ను చైతన్యపరిచింది. మర్నాడు పేపర్లో చూసి గోపాలపట్నం జోన్ కార్యదర్శిగా గోపాల పట్నం కొండవాలు 275 సర్వేనెంబర్‌లోని పేదలను సమీకరించి వెయ్యి మందితో పెద్ద ర్యాలీ చేశాం. కొండలపై నున్న ఇళ్లను కూల్చకుండా సిపిఎం విజయం సాధించింది. ప్రజలు, కార్మికుల సమస్యలపై వెంటవెంటనే సుబ్బారావు స్పందించేవారు. శత్రువు గానీ, రాజకీయ శత్రువు గానీ సమస్యపై వస్తే మనసులో ఏది పెట్టుకోకుండా సహాయం చేసేవాడు. అది ఇంటి హద్దుల సమస్యా, భార్యాభర్తల మధ్య గొడవ అయినా, అది పోలీసు స్టేషన్ తగువైనా వెళ్లి పరిష్కరించేవాడు. అందుకే రాజకీయ శత్రువులు, పోలీసు అధికారులు కూడా సుబ్బారావును అభిమానించేవారు. విలేకర్లు సుబ్బారావును బాబాయ్ అని పిలిచేవారు. గాజువాకలో భూ పోరాటాలు చేసి కాలనీలు నిర్మించడంలో సుబ్బారావు ప్రముఖ పాత్ర వహించారు. మేము గోపాలపట్నం జోన్‌లో భూ పోరాటాలు ద్వారా కాలనీలను నిర్మించటం, వాటిని నిలబెట్టే ఉద్యమంలోనే మా ఇద్దరి మధ్య సాన్నిహిత్యం ఏర్పడింది.

**జీవీఎంసీలో మాలో ఒకరిమే కనుక కనబడితే మీ ఫ్రెండు ఏడి? రాలేదా అనేవారు. ఇద్దరూ ముసలి వాళ్లు. అయినా యువకులు కంటే చురుగ్గా పనిచేస్తున్నారని ఆశ్చర్యపడుతుంటారు. యజమానులు, అధికారుల వద్దకు చర్చలకు వెళ్ళేటప్పుడు అనుసరించాల్సిన వ్యూహాలు, ఎత్తుగడలు విషయంలో మేమిద్దరం సమన్వయంతో మెలిగేవాళ్లం. సమస్యలపై చర్చలలో నేను ఫలానా జీవో, ఫలానా ప్రభుత్వ సర్క్యులర్, ఫలానా చట్టం ఇలా చెబుతోంది. మీరు ఎందుకు అమలుచేయరని నేను గౌరవ కమిషనర్, అధికారులతో వాదనలు చేసేటప్పుడు వారు ఇగో ఫీలయ్యేవారు. అప్పుడు సుబ్బారావు సమయస్ఫూర్తిగా, డిప్లమసీగా మాట్లాడి కవర్ చేసే వారు. మా ఇద్దరిది మంచి కాంబినేషన్ అని అధికార్లు అంటుంటారు. అతని మంచి అనుభవాలను ట్రేడ్ యూనియన్, పార్టీ కార్యకర్తలు అనుసరించాలని కోరుతున్నాను.**

జివిఎంసి ఎదుట నిరసన తెలుపుతున్న సుబ్బారావు, మున్సిపల్ కార్మికులు

2005లో విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పడినప్పుడు నేను జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) బాధ్యతలు తీసుకున్నప్పుడు అప్పటికే గాజువాక మున్సిపల్ కార్మికుల సమస్యలపై పనిచేసే అనుభవం ఉన్న సుబ్బారావును ప్రెసిడెంట్‌గా, నేను ప్రధాన కార్యదర్శిగా మున్సిపల్ ఉద్యమాన్ని నిర్మించాం. ఉమ్మడి రాష్ట్రంలోనే అతిపెద్ద యూనియన్‌గా నిర్మించాం. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా 7,000 సభ్యత్వంతో అతిపెద్ద యూనియన్‌గా ఉంది. స్థానిక పోరాటాలు సందర్భంగా అనేక విజయాలు, హక్కులు సాధించాం. సుబ్బారావు మరణము అతని కుటుంబానికే కాకుండా సిఐటియు, సిపిఎం ఉద్యమానికి, ముఖ్యంగా మున్సిపల్ ఉద్యమానికి తీరని లోటు. ఆ లోటును పూరించడానికి అతను నిజాయతీ, సమర శీలత, సమయస్ఫూర్తి, పట్టుదలతో చేసిన త్యాగాలు, ఉద్యమ కర్తవ్యాలను జీవీఎంసీ కార్యకర్తలు, నాయకులు అందరూ మున్ముందుకు తీసుకెళ్లినప్పుడే అతనికి ఇచ్చే నిజమైన నివాళిగా భావిస్తున్నాను.

**- పి.వెంకటరెడ్డి.**
**గౌరవాధ్యక్షులు.**
**జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్**
**(సిఐటియు)**

మున్సిపల్ కార్మికుల రాష్ట్ర మహాసభల సందర్భంగా నిర్వహించిన మహా ప్రదర్శనలో సిహెచ్.నర్సింగరావు, సుబ్బారావు, వెంకటరెడ్డి తదితరులు

# సుదీర్ఘ అనుబంధం మాది

కామ్రేడ్ సుబ్బారావుతో దాదాపు నాకు 50 ఏళ్ల సుదీర్ఘ ఉద్యమ అనుబంధం ఉంది. కుటుంబపరంగా ఆత్మీయ సంబంధాలున్నాయి. ఆయన అలుపెరగని పోరాట యోధుడు. అనారోగ్యానికి గురైనప్పుడైనా, నిద్రలో ఉన్నప్పుడైనా, ఆకలిగా ఉన్నప్పుడైనా.. ఏ సమయంలో ప్రజలు వచ్చి సమస్యలు చెప్పినా.. వాటి పరిష్కారానికి రాత్రింబవళ్లుకృషి చేశారు. ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు అవి ఓట్ల రూపేణా ప్రతిబింబించకపోయినా, తక్కువ ఓట్లు వచ్చినా, తన సేవలు ఉపయోగించుకున్న వారంతా ఓట్లు వేయకపోయినా.. నిరాశ, నిస్పృహ చెందలేదు. నిరంతరం ప్రజా సమస్యలపై కృషి చేశారు. గాజువాకలో ఈ 50 ఏళ్లలో అన్ని రంగాల కార్మికుల సమస్యలపైనా ఆయన పోరాటం సలిపారు. రాసాలమ్మ కాలనీ, దశమికొండ, స్వతంత్ర నగర్, సుందరయ్యనగర్, అరుణోదయ కాలనీ, భానోజీ తోట కాలనీల్లో ఇళ్ల స్థలాల కోసం జరిపిన పోరాటంలో అగ్ర భాగాన నిలబడ్డారు. పేదలకు భూములు, ఇళ్ల పట్టాలు సాధించిపెట్టారు. కొండలపై ఇళ్లు తీసివేయాలని ప్రభుత్వం ఆదేశించిన సమయంలో పేదల పక్షాన పెద్ద ఎత్తున పోరాడారు. తాగునీరు, రోడ్లు, ఇతర స్థానిక సమస్యలపైనా నిరంతరం ఉద్యమించారు. ఆ కామ్రేడ్‌కు నా లాల్ సలామ్.

**ఎన్.రాజేంద్రప్రసాద్, సిపిఎం సీనియర్ నాయకులు**

# సుబ్బారావు పోరాట దృశ్యాలు

వృద్ధులు, వికలాంగుల పింఛన్ల కోసం జరిగిన పోరాటంలో..

ఇళ్ల స్థలాలు, పట్టాల పోరాటం పోస్టర్‌ను ఆవిష్కరిస్తూ..

విశాఖ డెయిరీ కార్మికుల పోరాటంలో..





## నిబద్ధతగల వ్యక్తి సుబ్బారావు

జి.సుబ్బారావు నిబద్ధత కలిగిన వ్యక్తి. తనికి స్వార్థం ఎప్పుడూ ఉండేది కాదు. ప్రజలకు, కార్మికులకు ఏదో చేయాలనేదే ఆయన తపన. ఆయన ప్రజల మనిషి. నిత్యం ప్రజల్లో ఉండే వ్యక్తి. అలాంటి వ్యక్తి చనిపోవడం బాధాకరం. నాపై విధానపరంగా పోరాడి ఉండొచ్చు గాని వ్యక్తిగతంగా చాలా మంచి వ్యక్తిగా నేను భావిస్తున్నాను. పార్టీ ఇచ్చిన లైన్ ప్రకారం పని చేశారు.

**- తిప్పల నాగిరెడ్డి, గాజువాక ఎమ్మెల్యే.**

## అలుపెరుగని బాటసారి

ఏదో సందర్భంలో పుస్తకాల్లో అలుపెరిగిన బాటసారి అని చదివాను. అది సిపిఎం సుబ్బారావుకి సరిగ్గా సరిపోతుంది. ఎందుకంటే ఎప్పుడూ ఆయన ఖాళీగా కనిపించరు. నిత్యం ఏదో కంపెనీలో, ఆఫీసులు చుట్టూ ఏదో సమస్యపై తిరుగుతూనే కనిపించేవారం. గాజువాక ప్రజలకు మంచి సేవ చేశారు. ఆయన సేవలు చిరస్థాయిగా నిలుస్థాయి.

**-పల్లా శ్రీనివాసరావు, గాజువాక మాజీ ఎమ్మెల్యే.**

సుబ్బారావు భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

సుబ్బారావు భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

## మామగారు అని పిలిచేవాడిని

సిపిఎం సుబ్బారావును నేను ఎప్పుడూ ఏం మామగారు అని పిలిచేవాడిని. ఆయన కూడా తనతో మంచిగానే ఉండేవారు. సిద్ధాంత పరంగా వేర్వేరు అభి ప్రాయాలు ఉన్నప్పటికీ వ్యక్తిగతంగా ఆయనంటే చాలా ఇష్టం. ఆయన ఎప్పుడూ ప్రజల కోసం పనిచేసే వ్యక్తి. అలాంటి వ్యక్తి చనిపోయిన విషయం తెలిసి చాలా బాధపడ్డాను. చనిపోయిన 5 రోజుల ముందే జీవీఎంసీ దగ్గర ఇద్దరం కలిశాం. ఏం మామగారు అని పలకరిస్తే ఆయన అల్లుడు బాగున్నారా? అని ప్రతిస్పందించారు. నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు పోరాడిన వ్యక్తి సుబ్బారావు.

**- చింతలపూడి వెంకట్రామయ్య, గాజువాక మాజీ ఎమ్మెల్యే**







# కార్మిక పక్షపాతి సుబ్బారావు

కామ్రేడ్ గొల్లపల్లి సుబ్బారావు బిహెచ్‌పివిలో ఉద్యోగం చేసుకుంటూ స్థానికంగా పరిశ్రమల్లోనూ, గాజువాక ప్రాంతంలోనూ కార్మికులు, ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాడారు. బిహెచ్‌పివిలో కార్మిక నాయకునిగా, బయట సిపిఎం నాయకునిగా ఆ ప్రాంతంలో ప్రజల ఆదరణను పొందారు. సిపిఎం గాజువాక పట్టణ కార్యదర్శిగా, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులుగా, గాజువాక అధ్యక్షులుగా, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులుగా, ఆటోనగర్ యూనియన్ అధ్యక్షులుగా ఇలా అనేక బాధ్యతలు నిర్వహించారు. అధికారులతోనూ, ప్రజలతోనూ పోలీసులతోను ఎంతో సఖ్యంగా ఉంటూ ఎవరిని నొప్పించకుండా సమస్యలను సామరస్యంగా పరిష్కరించేవారు. తను అనుకున్నది అయ్యేవరకు పట్టుదలగా కృషి చేసేవారు. ఎవరు సహాయం అడిగినా కాదనకుండా చేతనైనంత సహాయం, సహకారం సుబ్బారావు చేసేవారు. ప్రజలు, కార్మికులు చెప్పింది పూర్తిగా వినడం ఆయనకున్న మంచి అలవాటు. ఆయన నాయకత్వంలో మున్సిపల్ కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు చేసి విజయం సాధించారు. ఆయనకు అప్పజెప్పిన ఏ బాధ్యతనైనా చిత్తశుద్ధిగా చివర వరకు నిర్వహించేవారు. ఆయనకు ఎన్ని భిన్నాభిప్రాయాలు ఉన్నా ఉమ్మడి నిర్ణయానికి కట్టుబడి చివర వరకు పని చేశారు. ఇతర రాజకీయ పార్టీలు, గ్రామ సంఘాలు పరిష్కారం చేయలేని సమస్యలపై సుబ్బారావు దగ్గరికి వెళ్ళమని చెప్పి వారే పంపేవారు. ఆయన నాయకత్వంలో ఆటోనగర్, గాజువాక ప్రాంతాల్లో అనేక పోరాటాలు జరిగాయి. గాజువాక ప్రాంతంలో భూపోరాటాలు నిర్వహించి అనేక కాలనీలు ఏర్పాటుచేసి పేదలకు ఇళ్ళు కల్పించారు. విశాఖ డెయిరీ వెదజల్లుతున్న కాలుష్యంపై పెద్ద ఎత్తున పోరాడారు. శీలానగర్ ముంపు సమస్యపైనా, ఇఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు కోసం పెద్ద ఎత్తున కృషి చేశారు. కార్మికులు, పేద ప్రజల తరపున నిరంతరం పోరాడేవారు. అటువంటి కామ్రేడ్ లేని లోటు ఎవరూ పూడ్చలేనిది. ఆయన అనుసరించిన మార్గంలోనే మరిన్ని కార్మిక, ప్రజా పోరాటాలు నిర్వహించడమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి.

**ఆర్‌కెఎస్‌వి.కుమార్,**
**సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి**




# నిబద్ధతగల కామ్రేడ్ సుబ్బారావు

కామ్రేడ్ సుబ్బారావుతో గత 20 సంవత్సరాలుగా పరిచయం ఉంది. సిఐటియులో కలిసి పనిచేశాం. కార్మికుల సమస్యల పరిష్కారం పట్ల పూర్తి నిబద్ధతతో ఉండే వారు. ఎవరి సమస్య అయినా తనదనుకునేవారు. విఇపిజెడ్ పోరాటం జరిగినప్పుడు గాజువాక ఆఫీసులో సమావేశాలకు, కార్యక్రమాలకు, అక్కడ ఏర్పాట్లు చూసేవారు. అప్పుడే సుబ్బారావును దగ్గరుండి చూశాను. అమ్మా రమా అంటూ పిలిచేవారు. వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ ప్రారంభం నుంచి పిల్లలకు అవసరమైన భోజనాలు, స్నాక్స్ అడిగినప్పుడంతా ఏర్పాటు చేసేవారు. పిల్లలకు బాగా పెట్టాలి అనే వారు. ఏదీ అడగకపోతే మరచిపోయావా అంటూ నవ్వే వారు. తనకు ఉన్న పరిచయాలన్నింటినీ ప్రజా ఉద్యమానికి ఉపయోగించడం ఆయన నుంచి నేర్చుకోవచ్చు. ఆయన ఆకస్మిక నిష్క్రమణ కార్మిక, ప్రజా ఉద్యమాలకు తీరని లోటు. ఆయన ఎత్తిన జెండాను సగర్వంగా ఎగురవేయడమే ఆయనకిచ్చే నివాళి.

**- డాక్టర్ కోరెడ్ల రమాప్రభ,**
**సామాజిక కార్యకర్త**

# ప్రజల మనిషి.. సుబ్బారావు

కామ్రేడ్ జి.సుబ్బారావు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారు. ఇనాం భూ సమస్యపైనా, ఆటోనగర్‌లో పనిచేసే కార్మికుల సమస్యలపైనా, భవన నిర్మాణ కార్మికులు, ముఠా కార్మికుల సమస్యలపైనా పని చేశారు. సమస్యలు పరిష్కారమయ్యేంత వరకూ నిద్రపోయేవారు కాదు. అలుపెరగని ఆ శ్రమజీవి మరణించడం పార్టీకి, ముఖ్యంగా గాజువాక పారిశ్రామిక ప్రాంతానికి తీరని లోటు.

**ఎం.రాంబాబు,**
**సిపిఎం గాజువాక జోన్ కార్యదర్శి**





# కార్మిక, ప్రజా నాయకుడు జి.సుబ్బారావు

ప్రజా చైతన్య యాత్రలో సుబ్బారావు

(మొదటి పేజీ తరువాయి..)

ఉద్యమంలోనూ కీలకపాత్ర వహించారు. బిహెచ్‌పివిలో సిఐటియు గుర్తింపు యూనియన్‌గా ఉన్నప్పుడు యాజమాన్యం విధించిన అక్రమంగా లాకౌట్‌కు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో సుబ్బారావు సస్పెండ్ కాగా, ఆయన ఎక్కడా వెనక్కి తగ్గకుండా నిర్బంధాన్ని ఎదుర్కొన్నారు. బిహెచ్‌పివిలో ఉద్యోగం చేస్తూనే గాజువాక పరిసర ప్రాంతాల్లో ప్రజలు, కార్మికుల సమస్యలపై అనేక ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించారు. గాజువాక ఆటోనగర్‌లో 1976 సంవత్సరంలో కార్మికుల జీతాలు, ఇతర సౌకర్యాలపై సుబ్బారావు నాయకత్వంలో నిర్వహించిన పోరాటాలు సిఐటియుకు బలం చేకూర్చాయి. 1980-82 స్టీల్‌ప్లాంట్ క్రాంటాక్టు లేబర్ సమస్యలపై సుదీర్ఘ పోరాటం నడిపి, వారికి కనీస వేతనాలు సాధించడంలో ముఖ్య భూమిక వహించారు. స్టీల్‌ప్లాంట్ నిర్మాణ సమయంలో షీలానగర్ నుండి స్టీల్‌ప్లాంట్‌కు రైల్వే ట్రాక్ ఏర్పాటు చేయగా, షీలానగర్‌లో భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం విషయంలో రాజీలేని పోరాటం నడిపి విజయం సాధించారు. కణితి రిజర్వాయర్ నిర్మాణ సమయంలో కార్మికుల జీతాల విషయంలో అన్యాయం జరుగుతుంటే దానిపై ఉద్యమాన్ని నడిపారు. ఈ సమయంలో చాలాసార్లు పోలీసుల నిర్బంధానికి గురయ్యారు. చివరికి వారికి జీతాలు సాధించడంలో సక్సెస్ అయ్యారు. కణితి, పెదగంట్యాడ యార్డుల్లో కార్మికులకు జీతాలు చెల్లించడంలో తీవ్ర జాప్యం జరుగుతున్న సమయంలో సుబ్బారావు జోక్యం చేసుకోవడంతో సకాలంలో జీతాలు చెల్లించడంతోపాటు, జీతాలు కూడా పెరిగాయి. గాజువాక ఆటోనగర్లో సాహుల సిలిండర్ కంపెనీ కార్మికులకు జీతాలు చెల్లించకుండా యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తే పది రోజులపాటు సమ్మె చేసి కార్మికులకు జీతాలతో పాటు కనీస సౌకర్యాలు సాధించారు. గంగవరం పోర్టు నిర్వాసిత మత్స్యకారులకు అండగా పెద్ద ఎత్తున జరిగిన పోరాటంలో సుబ్బారావు కీలకంగా వ్యవహరించారు. ఈ సమయంలో 145 రోజులపాటు జైలు జీవితాన్ని గడిపారు. సర్వే నెంబరు 274లోని వెంకన్నపాలెం, భానోజీ కొండపై పేదలకు ఇళ్ల స్థలాల కోసం చేసిన పోరాటంలో ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించడంతో పది రోజులపాటు జైలుకు వెళ్లారు తిరిగి వచ్చిన తరువాత పోరాటాన్ని కొనసాగించారు. ఫలితంగానే చాలామందికి వాంబే గృహాలు మంజూరయ్యాయి. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా (మిగతా 15లో...)

### కాలనీల ఏర్పాటులో కీలక పాత్ర

గాజువాక పారిశ్రామికంగా అభివృద్ధి చెందడంతో రాష్ట్రంలోనూ, దేశంలోనూ వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు గాజువాక ప్రాంతానికి పనుల కోసం రావడంతో ఇక్కడ నివాస సమస్య తీవ్రతరమైంది. ప్రధానంగా అతి తక్కువ వేతనాలతో పని చేసే అసంఘటితం కార్మికులు ఇంటి అద్దెలు చెల్లించిలేక తీవ్ర ఇబ్బంది పడేవారు. వీరందరికీ శాశ్వత నివాసాల కోసం రాసాలమ్మ కాలనీ, సుందరయ్య కాలనీ, స్వతంత్ర నగర్, దశమకొండ, ఎర్రగడ్డ కాలనీ, ఉప్పర కాలనీ తదితర కాలనీలను ఏర్పాటు చేయడంలో సుబ్బారావు ముఖ్య భూమిక వహించారు. ఈ ప్రాంతాల్లో సుబ్బారావు పేదల చేత పాకలు వేయిస్తే ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది వచ్చి తొలగించే వారు. మళ్లీ అదే రోజు రాత్రికి మళ్లీ పాకలు నిర్మింపజేసేవారు. ఇలా రోజూ ఉదయం ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది పాకలను తొలగించడం, సుబ్బారావు ఆధ్వర్యాన రాత్రి సమయంలో పాకలను నిర్మించడం చేసేవారు. దీంతో రోజూ ఘర్షణ వాతావరణం నెలకొనేది. ఈ సమయంలో పోలీసు కేసులను ఎదుర్కొన్నారు. పోలీసులు, అధికారులు ఎన్ని ఇబ్బందులు పెట్టినా సుబ్బారావు పేదలను విడిచిపెట్టకుండా వారందరికీ పట్టాలు ఇచ్చేవరకు పోరాటాన్ని కొనసాగించారు. ఆ పోరాటాల ఫలితంగానే శాశ్వత కాలనీలు ఏర్పాటయ్యాయి.

జివిఎంసి పరిధిలో పారిశుధ్య కార్మికుల సమస్యలపై సుబ్బారావు నేతృత్వంలో చేసిన పోరాటం స్థిరస్థాయిగా నిలిచిపోతుంది. పారిశుధ్య కార్మికులకు కనీస వేతనాలు, ఇతర సౌకర్యాలు సాధించడానికి చేసిన పోరాటాలు అనేక విజయాలు సాధించాయి. మున్సిపల్ కార్యాలయం ఎదురుగా సిఐటియు, ప్రజా సంఘాల భవన నిర్మాణంలో సుబ్బారావు కీలకపాత్ర వహించారు.

దశిమికొండ వాసులతో సుబ్బారావు


శ్రద్ధాంజలి
మంచితనం, ఉన్నతమైన విలువలు కలిగిన వ్యక్తిగా అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచి, మీ అకాల మరణం మాకు తీరని లోటు మీకు అరుణాంజలి ఘటిస్తూ...
కామ్రేడ్ జి.సుబ్బారావు గారు
సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు
బి.వి.రామాంజనేయరావు
అఖిల భారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు

శ్రద్ధాంజలి
మంచికి, మానవత్వానికి మారుపేరుగా నిలిచి అందరి హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించిన కా॥ జి.సుబ్బారావు గారు అకస్మిక మరణానికి చింతిస్తూ... మీ కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ...
కామ్రేడ్ జి.సుబ్బారావు గారు
సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు, గాజువాక
A.VEERRAJU
Sri Venkateswara Colony Development and Welfare Association.
Venkateswara Colony, Sheela Nagar

శ్రద్ధాంజలి
మంచితనం, ఉన్నతమైన విలువలు కలిగిన వ్యక్తిగా అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచి, మీ అకాల మరణం మాకు తీరని లోటు... మీ అడుగుజాడలలో నడుస్తూ... మీ.. ఆశయసాధనకై ముందుకు సాగుతాం...
కామ్రేడ్ జి.సుబ్బారావు గారు
సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు, గాజువాక
ఎం.మాధవి, జి.రాధ, డి.శ్రీదేవి, పుష్ప, బి.బేబి, జె.ఇందిర (టీచర్), బి.మణి, దేముడమ్మ
షీలానగర్ ఐద్వా స్థానిక కమిటీ

అరుణాంజలి
ఉన్నతమైన విలువలు కలిగిన వ్యక్తిగా అందరి హృదయాలలో చిరస్మరణీయ స్థానం పొంది, కాంట్రాక్ట్ వర్కర్స్ సమస్యలపై మార్మోగిన గళం...
శ్రీ జి.సుబ్బారావు గారి అకాల మరణానికి చింతిస్తూ... వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ఘటిస్తూ...
కామ్రేడ్ జి.సుబ్బారావు గారు
సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు, గాజువాక
LIFE INFRA ENGINEERS
C.Govinda Krishna
Y.S.Bharat
E.Sri Harirao
& Staff
Address: Flat no:101, Life Shiva Sadan Apartment, Abid Nagar, Akkayyapalem, Visakhapatnam-530016 Cell : 7901544445

శ్రద్ధాంజలి
సిపిఎం ఉద్యమనేతగా అలుపెరగక పోరాడిన ఆదర్శనేత, ఎంత కష్టమైనా పోరాడి ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం పొందిన కా॥ జి.సుబ్బారావు గారికి అరుణాంజలి ఘటిస్తూ.. మీ కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము.
కామ్రేడ్ జి.సుబ్బారావు గారు
సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు, గాజువాక
శంబంగి శ్రీనివాసరావు, ఆవు సీతారామయ్య, శంబంగి కృష్ణమూర్తి, దాసరి శ్రీనివాస్ (శ్వేతశ్రీ), గొర్గి సింహాచలం, గళ్ళ రామలక్ష్మి, కనిశెట్టి పద్మ, మజ్జి సిమ్మన్న, వేమూరి రవి, సిరసపల్లి దేవి, దానేటి కృష్ణ (బుజ్జి), మహంకాళి గంగాధర్
అరుణోదయకోలనీ సంక్షేమ సంఘం (71వ వార్డు)
రిజిస్టర్డు నెం. 428/2016

అరుణాంజలి
మంచితనం, ఉన్నతమైన విలువలు కలిగిన వ్యక్తిగా అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచి, మీ అకాల మరణం మాకు తీరని లోటు... మీ అడుగుజాడలలో నడుస్తూ... ఆశయసాధనకై ముందుకు సాగుతాం...
కామ్రేడ్ జి.సుబ్బారావు గారు
సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు-గాజువాక
ఎస్.రాజేంద్ర ప్రసాద్, సిహెచ్.సత్యనారాయణ, పి.వై.వి.రమణ రావు, కె.సింహాద్రి రాజు, పి.సుభద్ర దేవి, బి.సత్యవతి
చినగంట్యాడ యూనిట్ - గాజువాక

# పేదల పెన్నిధి... గొల్లపల్లి సుబ్బారావు

## పేదలకు సాయపడాలన్నదే తపన

1975, మే నెల మూడో తేదీన మా వివాహం జరిగింది. నాలుగున్నర దశాబ్దాలు దాటిన మా బంధంలో ఎప్పుడూ పేదల పక్షాన నిలబడాలి, వారికి సేవ చేయాలన్నదే తపన తప్ప, మరో ఆలోచన ఉండేది కాదు. అర్ధరాత్రి అపరాత్రి అని తేడాలేదు. ఏ వేళలోనైనా ఎవరొచ్చి తలుపు తట్టినా, వారి సమస్య విని సాయం చేసేవారు.. కుటుంబ బాధ్యత అంతా నేనే చూసేదానిని. మా తండ్రి సర్పంచ్ కావడం వల్ల ఆ ప్రభావం అప్పట్లోనే కనిపించేదికాదు. ఆయన కోసం ఇంటికి వచ్చిన వారికి మర్యాద చేయడమే నాకు నిత్యకృత్యం. చిన్నప్పటి నుంచి వచ్చిన అలవాటు కావడంతో ఏం ఇబ్బంది అనిపించేదికాదు. ఎంతమంది ఇంటికి వచ్చినా సరే, మర్యాద చేయడమే చిన్నప్పటి నుండి అలవాటైన లక్షణం.అదే పరిస్థితి పెళ్లయిన తర్వాత కూడా కొనసాగడంతో కొత్తగా వచ్చిన బాధ్యతగానీ, ఒత్తిడిగానీ అనిపించేదికాదు. ఆయన ఎప్పుడూ పార్టీ సమావేశాలు, ప్రజాసమస్యలంటూ బయటే ఉండేవారు. ఆయనను మీటింగ్ సుబ్బారావు అని పిలిచేవారు. ఇంట్లో ఉండే సమయం చాలా తక్కువ. బయట ఎన్ని సమస్యలు, ఒత్తిళ్లు ఉన్నా, దాని ప్రభావం ఇంట్లో చూపేవారు కాదు. చిరాకు పడడం, కోపగించుకోవడమనేది ఏనాడూ ఆయన ముఖంలో కనిపించేదికాదు. ఎప్పుడూ పార్టీ సిద్ధాంతం కోసమే చెప్పేవారు. పార్టీ సిద్ధాంతం కోసం పనిచేయాలని అనేవారు. ప్రజల కోసం పనిచేసిన ధన్యజీవి ఆయన.

– గొల్లపల్లి మణి, భార్య

## మా నాన్నే మాకు రోల్ మోడల్

మా నాన్నే మాకు ఒక రోల్ మోడల్‌గా నిలిచారు. క్రమశిక్షణకు మారుపేరు ఆయన. సొసైటీలో ఎలా ఉండాలో నేర్పారు. చదువు అంటే చాలా ఇష్టం. మా చదువు మీద దృష్టి పెట్టారు. ఆయన ప్రత్యేకమైన ఆశయం కోసం పనిచేస్తున్నారు. మేము కూడా ఆయన ఆశయాన్ని వమ్ము చేయకుండా, దాన్ని దృష్టిలో పెట్టుకుని ముందుకు వెళుతున్నాం. మా నాన్నగారు కుటుంబం కంటే పార్టీకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారు. తాము కూడా ఎల్లప్పుడూ ఆయనకు చెడ్డ పేరు రాకుండా చూసేవాళ్లం. అనుకున్న దాని కోసం ఎంత నిబద్ధతతో పనిచేయాలో మేము ఆయనను చూసే నేర్చు కున్నాం. అనుసరిస్తున్నాం.. మాకు ఎలా బతకాలని నేర్పింది ఆయనే. సుబ్బారావు కొడుకుగా పుట్టడం అదష్టంగా భావిస్తున్నాను. ఆయన ఆశయాలను ముందుకు తీసుకు వెళ్తాము.

–జి.సతీష్‌బాబు, పెద్ద కుమారుడు

## స్నేహపూర్వకంగా ఉండేవారు..

మా నాన్నతో నేను చాలా స్నేహపూర్వకంగా ఉంటాను. ఇంట్లో ఎప్పుడూ ఆయన మాకు స్వేచ్ఛనిచ్చేవారు. చదువు, క్రమశిక్షణ నేర్పారు. సిపిఎం గొప్పతనం గురించి చెప్పేవారు. పార్టీ లక్ష్యాలు చెప్పేవారు. ఆయనలో మచ్చుకైనా స్వార్థం గుణం కనిపించేది కాదు. కష్టించి పనిచేసేవారు. నా ఇంజనీరింగ్ చదువు కోసం డబ్బులు లేకపోతే, సరే కెనరా బ్యాంకు రుణం తీసుకువచ్చి చదివించారు. చదువుపై ఆయనకు ఉన్న మమకారం అలాంటిది.. అనవసరం ఖర్చులు, అప్పులు చేయడమంటే నాన్నకు ఇష్టం ఉండదు. జీవితంలో క్రమశిక్షణగా బతకాలని చెప్పేవారు. తుదిశ్వాస విడిచే వరకు అలానే జీవిస్తూ, ప్రజలకు సేవ చేస్తూనే బతికారు. ఇంట్లో వాళ్లకంటే, ప్రజల కోసం అనుక్షణం తపించేవారు. అటువంటి మహానుభావుడికి బిడ్డగా పుట్టం అదష్టంగా భావిస్తున్నాను. – జి శిరీష్‌బాబు, చిన్న కుమారుడు

## కోపగించుకోవడం తెలీదు..

ఇంట్లో ఎవరైనా తెలిసో, తెలియకో ఏదైనా తప్పు చేసినా, ఇబ్బంది కలిగించినా వారిని కసురుకోవడంగానీ, కోప్పడడం గానీ ఎపుడూ చేయలేదు. కోపమంటే ఆయనకేంటో తెలీదు. పిల్లలు, మనవరాళ్లను ఎంతో ప్రేమగా, అభిమానంగా చూసుకునే వారు. చిన్న కోడలిగా, కుమార్తె బిడ్డ మనుమరాలిగా ఆయనంటే నాకు ఎంతో గౌరవం, ప్రేమతో కూడిన అభిమానం, భయం. చదువంటే ఆయనకు చాలా ఇష్టం. ఎవరైనా చదువుకు వెళ్లమంటూ మారాం చేస్తే చాలు... సొంతవాళ్లయినా, పరాయివాళ్లయినా, వారితో మాట్లాడి, ఒప్పించి చదువుకొనేలా చేసేవాళ్లు. ఎవరికైనా ఏదైనా కష్టమొచ్చినా, అనారోగ్య సమస్యలు వచ్చినా విలవిల్లాడిపోయేవారు. అన్నీ తానై చూసుకునే వారు. ఎవరికైనా చేతనైన సాయపడడమే తప్ప ఇబ్బంది పెట్టకూడదన్న భావనకు ఇదే నిదర్శనం. తాతగారు లేకపోవడం మా కుటుంబానికి, ఆయనంటే అభిమానించేవారికి ఇష్టపడే వారికి తీరనిలోటు. అంతమంచి వ్యక్తిని మరిచిపోవడం ఇప్పట్లో సాధ్యం కాదు. ఆయన జ్ఞాపకాలు,స్మృతులు జీవితాంతం మాతోనే ఉంటాయి.

– అనూష, చిన్నకోడలు, మనుమరాలు

గాజువాక పారిశ్రామిక ప్రాంతంలో పోరాట శిఖరం జి.సుబ్బారావు. స్థానిక ప్రజల, కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఆయన నిరంతరం పోరాటాలు నడిపారు. ఎన్నో విజయాలు సాధించారు. సుందరయ్య కాలనీ, భానోజీ తోట, స్వతంత్ర నగర్, దశిమికొండ కాలనీల నిర్మాణంలో ఆయన కీలకపాత్ర పోషించారు. అందరితో సన్నిహితంగా మెలిగేవారు. అందరి మనసునూ దోచుకున్నారు. నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి కడవరకూ పని చేశారు. పేదలకు సాయపడాలన్న ఆయన ఆకాంక్షకు కుటుంబీకుల నుంచి నిరంతరం ప్రోత్సాహం లభించింది. ఆయన మృతి వార్త కుటుంబీకులను శోకసంద్రంలో ముంచింది. పేదల పెన్నిధిగా పేరుగాంచిన సుబ్బారావుగారు తమకు రోల్ మోడల్‌గా నిలిచారని వారి కుటుంబీకులు తెలిపారు. సుబ్బారావు గురించి కుటుంబీకుల మాటల్లో చెప్పాలంటే..



## గొప్ప అభ్యుదయవాది

మా మామయ్య సుబ్బారావు గొప్ప అభ్యుదయవాది. పార్టీకే అంకిత భావంతో పనిచేశారు. కష్టపడే గుణం కలిగి ఉన్న వ్యక్తి. ప్రజలకు ఉపయోగపడేటట్లు ఉండేవారు. అందర్నీ కలుపుకోయే మనస్తత్వం. ఎప్పుడూ ప్రజలకు ఏదో చేయాలని తపన. మరొక ఆలోచన ఉండేది కాదు. ఆయన ఎక్కడ ఉన్నా సరే ప్రజలు ఈ కోసమే ఆలోచించే వ్యక్తి. కరోనాలాంటి సమయంలో కూడా ఒక రోజు కూడా ఇంట్లో ఉండలేదు. నిబద్ధత కలిగిన వ్యక్తి. పేదల బతుకులు మారాలంటే కమ్యూనిజం ఒకటే దేశానికి అవసరమని నమ్మిన వ్యక్తి. దానికోసమే పనిచేశారు.

– సుబ్రహ్మణ్య కుమార్, అల్లుడు

## ఇతరుల అభిప్రాయాలు గౌరవించేవారు..

కామ్రేడ్ సుబ్బారావు కూతురునని చెప్పుకోవడానికి నాకు గర్వంగానూ, గౌరవంగానూ ఉంది. తన సిద్ధాంతాలు, విధానాల పట్ల రాజీ పడే పరిస్థితి లేకున్నా, ఎదుటివారి అభిప్రాయాలకు ఎంతో విలువనిచ్చేవారు, గౌరవించేవారు. నగరంలోని స్టీల్‌ప్లాంట్‌లోనే మేమున్నప్పటికీ, ఇక్కడున్న మేము ఇంటికి వచ్చామంటే ఆయనకు ఎంతో సందడి. పిల్లలు, మనుమలు, మనుమరాళ్లంటే అయనకు ఎంతో అభిమానం, ప్రేమ. ఆర్‌ఎస్‌ఎస్ భావాలున్న అల్లుడు సుబ్రహ్మణ్యకుమార్, మా నాన్న కలిసేటప్పుడు వారి మధ్య ఎపుడూ పార్టీపరమైన విధానపరమైన చర్చ వచ్చేదికాదు. ఒకవేళ అటువంటి చర్చ వచ్చినా పరస్పరం గౌరవించుకునే ధోరణి ఉండేదేగానీ, అల్లుడు కదాయని, తన విధానాలు, భావాల పట్ల రాజీ పడే ధోరణి లేని ముక్కుసూటి మనిషి. చిన్నతమ్ముడు పెళ్లి సమయంలో 42రోజుల పాటు నాన్నగారు జైలులో ఉన్నపుడు ఆయన సూచనల మేరకు అన్ని బాధ్యతల్ని నేనే చూశాను. తనకష్టాన్ని, అనారోగ్య సమస్యలను ఎపుడూ ఇంట్లో ఉన్నవాళ్లమైనా మాకు చెప్పేవారు కాదు. అమ్మ ఏదైనా అన్నా ఆ విషయాలన్నీ మాదగ్గర దాచకుండా చెప్పేసేశారు. మనస్సులో ఎటువంటి కల్మషం, దాపరికం లేని నిష్కలంక స్వభావమున్న వ్యక్తి. అదే సమయంలో పిల్లలుగా మాకేమైనా కష్టమొస్తే, అన్నీ తానే అయి సమస్యను పరిష్కరించేవారు. నాన్నగారు లేనిలోటు తీర్చలేనిది. ఆయన పిల్లలుగా సమాజంలో ఉన్న గౌరవంతో అవాంఛిత సమస్యలేవీ మా దరికి రావు, వచ్చినా నాన్నగారి పేరు చెబితే పరిష్కారమైపోతాయి.

– రామలక్ష్మి, కుమార్తె

## కూతురి కంటే బాగా చూసుకునే వారు

తాను పెద్దకోడలినే అయినప్పటికీ, కోడలినన్న భావన ఆయనలో ఎపుడూ కనిపించేదికాదు. సొంత కూతురి కంటే ఎక్కువగానే చూసుకునే వారు. కొడుకులు, కూతుళ్లు, కోడళ్లు, మనుమలు అంటే ఆయనకు ఎంతో ప్రేమ, అభిమానం. గౌరవం కూడాను. పిల్లలకూ మా మామయ్య గారంటే అంతే గౌరవం. ఇతరుల పట్ల కూడా అదే గౌరవ భావం చూపేవారు. ఆ లక్షణాలన్నీ ఆయన పిల్లలు ,మనుమల్లోనూ వచ్చాయి. ఇతరులకు చేతనైన సాయం చేయాలన్న ఆలోచనతోనే ఎపుడూ ఉండేవారు. నిజాయితీ గల వ్యక్తి. ఆయన బిడ్డలుగా నా భర్త, మరిది కూడా నిజాయితీతోనే ఉద్యోగాలు నిర్వర్తిస్తున్నారు. అవినీతి, అక్రమాలనేవి మా ఇంటి దరిదాపుల్లో కూడా వినిపించవు. ఎవరైనా సొంతవారైనా, అతిథులైనా ఇంటికి వచ్చారంటే ముందుగా వారికి భోజనం పెట్టమనేవారు. ఇంట్లో ఉన్న ఆహార పదార్థాలతో ముందుగా వారి ఆకలి తీర్చాలని ఎపుడూ అంటుండేవారు. అటువంటి వ్యక్తికి కోడలు, ఇంటి సభ్యురాలిని కావడం ఎంతో గర్వంగా, గౌరవంగా ఉంది.

– శిరీష, పెద్దకోడలు

## ఆపన్న హస్తం కోల్పోయాం...



తోడళ్లుడినైనా రక్తం పంచుకు పుట్టిన సోదరుడి కంటే ఎక్కువగానే ఆదరించారు. మా కుటుంబంలో ఇద్దరు పిల్లలు, వారి కుటుంబంలో ఇద్దరు పిల్లలున్నా నలుగురిని సమానంగా, ఒకే పంథాలో పెంచారు. పిల్లలు బాల్యం నుంచి వారి చదువులు, ఉద్యోగాలు, చివరకు నేడు పెళ్లిళ్లు, తర్వాత మనుమలు ఇలా అన్నీ మా తోడళ్లుడైన సుబ్బారావు సలహాలు, సూచనల మేరకు, వారి కనుసన్నల్లోనే జరిగాయి. నేడు మేము ఇంత క్షేమంగా, ఆనందంగా ఉన్నామంటే అది ఆయన చలవే. ప్రతిరోజూ మా క్షేమ సమాచారాలు, అవసరాలు తెలుసుకోవడం, అవసరమైన సలహాలు సూచనలు ఇచ్చేవారు. దీంతో అన్న, తండ్రి, గురువు అనే భావనతోనే ఆయన్ను చూసేవాళ్లం, గౌరవించేవాళ్లం. ఆయన కూడా అదే రీతిన మమ్మల్ని చూసుకునేవారు. ఇప్పటివరకు మా పిల్లలు, మనుమల అవసరాల కోసం నేను పాఠశాలలకు, డాక్టర్ వద్దకు వెళ్లే అవసరం లేకుండా అంతా ఆయనే చూసుకునే వారంటే, మా పట్ల ఎంత ప్రేమానురాగాలు ఉన్నాయో మాటల్లో చెప్పలేం. ఇంటా,బయటా ఏ సమస్య వచ్చినా ఆయన కనుసన్నల్లోనే పరిష్కరించబడేది.

మాకు సర్వస్వం ఆయనే. నేడు ఆయన లేరనే వాస్తవాన్ని జీర్ణించుకోలేకపోతున్నాం. మాకు సహకార హస్తాన్ని, వెన్నెముకను కోల్పోయాం. అధికారులు, స్నేహితులు, పెద్దవాళ్లు ఇలా ఎక్కడికి వెళ్లినా వారందరికీ నన్ను తోడళ్లుడిగా పరిచయం చేసి, నిలబడే చోట, వారి పక్కనే కూర్చొనే వాతావరణం కల్పించి, అందరిలోనూ గౌరవాన్నిచ్చేవారు. 1979 నుంచి 44ఏళ్లుగా కొనసాగిన మా బంధం నేడు దూరమైంది. భౌతికంగా దూరమైంది ఒక్కరే అయినా, సర్వం కోల్పోయామన్న భావన కలుగుతోంది.

రెడ్డిమిశెట్టి పట్టేశ్వరరావు, తోడల్లుడు,
సూర్యావతి (భానుమతి) మరదలు

# గంగవరం పోరాటంలో సుబ్బారావు పాత్ర మరువలేనిది

కామ్రేడ్ సుబ్బారావు అనారోగ్యంతో మరణించినప్పటికీ ఆయన ప్రజా, కార్మికోద్యమంలో చిరస్మరణీయంగా జీవించి ఉంటారు. గంగవరం మత్స్యకారుల పోరాటంలో సుబ్బారావు పాత్ర మరువలేనిది. అప్పుడప్పుడే నేను కార్యకర్తగా పనిచేస్తున్న రోజుల్లో 2005 అక్టోబర్ నుంచి 2006 మార్చి వరకు గంగవరం మత్స్యకారుల పోరాటం ఉధృతంగా నడిచింది. గంగవరం మత్స్యకారుల పోరాటంలో సిపిఎం ప్రధాన భూమిక పోషించింది. ఈ పోరాటం ఉధతంగా జరుగుతున్న రోజుల్లో సుబ్బారావు రాత్రి పగలు నిరంతరం ప్రజల్లో ఉండేవారు. పార్టీ కార్యకర్తలను చురుకుగా పని చేయించడంలో ఆయన ప్రధాన పాత్ర పోషించారు. గంగవరం ప్రజలను కదిలించడంలోనూ ఆయన ఉపన్యాసాలు కూడా ఆకట్టుకునేలా ఉండేవి. ఉద్యమ కార్యచరణను రూపొందించడంలోనూ, పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి, పార్టీ కార్యకర్తలు నిరంతరం ప్రజల్లో ఉండేలా చూసేవారు. ర్యాలీలు, పాదయాత్రలు, రాస్తారోకోలు, నిరసనలు, ధర్నాలు, చలో కలెక్టరేట్ కార్యక్రమాలు, అధికారులు, ఎమ్మెల్యేలు, ఎంపీలను అడ్డుకోవడం, సముద్రం ఒడ్డున బోట్లు బదలాయింపును అడ్డుకోవడం, రిలే నిరాహార దీక్షలు, పోర్టు పనులు నిలుపుదల చేయడం వంటి అనేక కార్యక్రమాల్లో సుబ్బారావు ప్రత్యక్షంగా పాల్గొని ఉద్యమం జయప్రదానికి ఎంతో కృషి చేశారు. గంగవరం మత్స్యకారుల ఉధృత పోరాటానికి దిగివచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారులు దపదపాలు చర్చలు నిర్వహించేవారు. ఆ చర్చల్లో సుబ్బారావు ప్రత్యక్షంగా పాల్గొనడంతో పాటు కార్యకర్తలు ఏమి మాట్లాడాలో అనే విషయాన్ని ముందుగానే దిశా నిర్దేశం చేసేవారు. 2006 మార్చి 27న పోలీసులు తెల్లవారుజామునే గంగవరం గ్రామాన్ని చుట్టుముట్టారని తెలిసి సుబ్బారావు పొద్దున్నే వచ్చి కార్యకర్తలతో కలిసి దీక్షా శిబిరంలో కూర్చున్నారు. దీక్షా శిబిరంలో కార్యకర్తలను, మత్స్యకారులను చెదరగొట్టి సుబ్బారావు అరెస్టు చేసి ఈడ్చికెళ్లారు. ఆయనతో పాటు 65 మంది మీద సుమారు 36 కేసులు పెట్టారు. ఈ పోరాటంలో మాతోపాటు సుబ్బారావు 45 రోజులు పాటు జైలు జీవితం గడిపారు. జైల్లో 10 రోజులు గడిచిన తర్వాత బెయిలు ఎప్పుడు వస్తుందని జైల్లో అతనితోపాటు ఉన్న మత్స్యకారులు ఆయన్ని పదే పదే అడుగుతూ ఉండేవారు. బెయిల్ రావడానికి ఇంకా కొంత సమయం పడుతుందని, మీరు కంగారు పడకండి అంటూ ధైర్యం చెప్పేవారు. పార్టీ సైద్ధాంతిక పుస్తకాలు తెప్పించి వారిని చదవమని ఇచ్చేవారు. అప్పుడప్పుడే పార్టీ సైద్ధాంతిక పుస్తకాలు చదువుతున్న నాకు అనేక పదాలకు అర్థాలు తెలియనప్పుడు ఆయన్ని అడిగి తెలుసుకునేవాడిని. ఈ రకంగా జరిగిన గంగవరం చారిత్రాత్మక పోరాటంలో సుబ్బారావు పాత్ర చాలా ప్రముఖమైనది. గంగవరం నాలుగు గ్రామాల ప్రజలకు సుబ్బారావు తెలియని వారంటూ ఉండరు. గంగవరం ఉద్యమం కాలంలో గంగవరంలో పార్టీ పెరగడానికి, మాలాంటి కార్యకర్తలు తయారు కావడానికి సుబ్బారావు చేసిన కషి ఎనలేనిది. 2016 సంవత్సరంలో నా భార్య అనారోగ్యంతో ఉన్నప్పుడు ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని చెబితే ఆయన ఒక హాస్పిటల్లో నా భార్యకు ఉచితంగా వైద్యం చేయించారు. సుబ్బారావు భౌతికంగా లేకపోయినా ఆయన జ్ఞాపకాలు, ఉద్యమ స్ఫూర్తి ఎప్పటికీ చిరస్థాయిగా నిలుస్తాయి. జోహార్ కామ్రేడ్ సుబ్బారావు...

**2006 మార్చి 27న పోలీసులు తెల్లవారుజామునే గంగవరం గ్రామాన్ని చుట్టుముట్టారని తెలిసి సుబ్బారావు పొద్దున్నే వచ్చి కార్యకర్తలతో కలిసి దీక్షా శిబిరంలో కూర్చున్నారు. దీక్షా శిబిరంలో కార్యకర్తలను, మత్స్యకారులను పోలీసులు చెదరగొట్టి సుబ్బారావును అరెస్టు చేసి ఈడ్చికెళ్లారు. ఆయనతో పాటు 65 మంది మీద సుమారు 36 కేసులు పెట్టారు. ఈ పోరాటంలో సుబ్బారావు చాలా రోజులు జైలు జీవితం గడిపారు.**

**- కొవిరి అప్పలరాజు**
**సిఐటియు స్టీల్‌జోన్ ప్రధాన కార్యదర్శి**

# సవాళ్లు ఎదురైనా చలించని నాయకుడు

సుబ్బారావు విప్లవకారుడని బిహెచ్‌పివిలో యాజమాన్యం ముద్ర వేసింది. ఉత్సాహంగా పనిచేస్తూ కార్మికులను చైతన్య పరుస్తున్న క్రమంలో సుబ్బారావును విధుల నుంచి బిహెచ్‌పివి యాజమాన్యం సస్పెండ్ చేసింది. ఆ సమయంలో కూడా ఆయన బిహెచ్‌పివిలోనూ, స్టీల్‌ప్లాంట్‌లో జరుగుతున్న ఉద్యమాలకు సమయాన్ని కేటాయించేవారు. అలాగే హిందుస్థాన్ జింక్ కమిటీ నిర్మాణంలోనూ కీలక పాత్ర పోషించారు. ఎలాంటి ఒత్తిడులు ఎదురైనా వాటిని లెక్క చేయకుండా నిరంతరం సమస్యల మీద పోరాడుతూనే ఉండడం సుబ్బారావు ప్రత్యేకత. పదవీ విరమణ అనంతరం పూర్తిగా మున్సిపల్ ఉద్యోగులు, వర్కర్ల యూనియన్‌లలో కీలకంగా పనిచేస్తూ యూనియన్ నిలదొక్కుకోడానికి తీవ్రంగా కృషి చేశారు.

**- ఎం.కృష్ణమూర్తి,**
**సిపిఎం సీనియర్ నాయకులు**

# గొప్ప స్నేహశీలి సుబ్బారావు

30ఏళ్ల అనుబంధం మాది. ఆయన గొప్ప స్నేహశీలి. ఆయన మరణం చాలా బాధాకరం. 1989లో ఆయన ఇద్దరి పిల్లలను విజయవాడలో మా స్కూలులో సుబ్బారావు చేర్పించారు. తర్వాత ఆయనకు ప్రజా ఉద్యమాల్లో అవసరం రీత్యా విశాఖపట్నంకు వచ్చేశారు. ఆ తర్వాత కూడా ఏటా 70 నుంచి 80 మంది పిల్లలను విజయవాడ నేతాజీ స్కూల్‌లో చేర్పించారు. సిపిఎం పార్టీ హెూల్ టైమర్స్ పిల్లల్లో అనేక మంది మా స్కూల్‌లోనే విద్యనభ్యసించారు. అలా మా మధ్య బంధం మరింత బలపడింది. సుబ్బారావు జీవితం చివరిలో కొంత మదన పడినట్లు తెలిసింది. అందుకే ఆయన ఆరోగ్యం క్షీణించిందని భావిస్తున్నాను.

**తిరుపతిరెడ్డి నేతాజీ,**
**– నేతాజీ స్కూల్స్ అధినేత**







# కార్మిక, ప్రజా నాయకుడు జి.సుబ్బారావు

(12వ పేజీ తరువాయి..) ఉన్న సమయంలో పెంచిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా సుబ్బారావు నాయకత్వంలో ప్రజలను సమీకరించి గాజువాక జంక్షన్‌లో ప్రతిరోజూ చేపట్టిన ఉద్యమ తీరు అందర్నీ ఆశ్చర్యపరిచింది. నాడు ప్రజల్లో చైతన్యం నింపడానికి సుబ్బారావు విశేష కృషి చేశారు. వడ్లపూడి గ్రీన్‌బెల్ట్ స్థలంలో బంకు నిర్మాణం జరుగుతున్న సమయంలో దాన్ని నిలపడానికి గట్టి పోరాటం చేశారు. ఆ సమయంలో లాఠీఛార్జి జరిగిన ఎక్కడా భయపడకుండా పోరాటాన్ని కొనసాగించారు.

గాజువాక ఇనాం భూ సమస్య టిడిపి హయాంలో వెలుగులోకి వచ్చింది. ఫలితంగా నాడు గాజువాకలోని భూముల్లో నిర్మాణాలు జరగకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో సుబ్బారావు నేతృత్వంలో సుదీర్ఘమైన పాదయాత్రలు చేపట్టారు. ప్రతి వీధిలోనూ, ప్రతి కాలనీలోనూ హౌస్ కమిటీ పేరుతో సదస్సులు నిర్వహించి ప్రజలను చైతన్యపరిచారు. చంద్రబాబు ప్రభుత్వం గాజువాక హౌస్ కమిటీ సమస్యపై జీవో నెంబర్ 7 జారీ చేయగా, ఆ జీవోకు వ్యతిరేకంగా పోరాటం నడిపి ఆ జీవో చేసే విధంగా చేయగలిగారు. ఈ పోరాట ఫలితంగా రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత జీవో నెంబర్ 44ను జారీ చేశారు. దీంతో 2000 మందికి పట్టాలొచ్చాయి.

విశాఖ డెయిరీ నిబంధనలకు విరుద్ధంగా విడుదల చేసిన కాలుష్యం వల్ల అక్కిరెడ్డిపాలెం, నాతయ్యపాలెం, మింది గ్రామాల ప్రజలు కాలుష్య బారిపడి తీవ్ర ఇబ్బందులు పడేవారు. నాడు ఈ కాలుష్యానికి వ్యతిరేకంగా సుబ్బారావు ఆధ్వర్యాన అనేక పోరాటాలు చేశారు. ఈ సమయంలో నాడు విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి తులసీరావు పోలీసుల చేత సుబ్బారావుపై నిర్బంధం ప్రయోగించినా ఆయన ఎక్కడా భయపడకుండా పోరాటాన్ని నడిపారు. డెయిరీ చైర్మన్ తులసీరావు షీలా నగర్ దగ్గర విలువైన ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తే దానిని నివారించడంలో సుబ్బారావు కీలకపాత్ర వహించారు. వర్షం పడితే షీలానగర్ వెంకటేశ్వర కాలనీ ముంపునకు గురయ్యేది. ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చేయాలని సుబ్బారావు నాయకత్వంలో చేసిన పోరాట ఫలితంగానే శాశ్వత అవుట్ లేట్ ఏర్పాటు చేశారు. దీంతో ఆ సమస్య పరిష్కారమైంది.

పివి.నరసింహారావు ప్రధానమంత్రిగా ఉండగా కొండలపై నివాసాలను తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో అప్పటి గాజువాక ఎమ్మార్వో బొజ్జనకొండ, అప్పన్నకొండ, కాళికానగర్, శ్రీనగర్ కొండలపై నివాసముంటున్న పేదల గుడిసెలు తొలగిస్తుంటే సుబ్బారావు ఆధ్వర్యాన అడ్డుకోవడం జరిగింది. దీంతో ఇక్కడి పేదలకు ఇళ్ల స్థలాలు వచ్చి శాశ్వత నిర్మాణాలు చేపట్టారు.

## కరోనా సమయంలోనూ సేవలు

కరోనా కాలంలో ప్రజలంతా ఇంటి నుంచి బయటకు రావడానికే భయబడిన సమయంలోనూ సుబ్బారావు కార్మికులు, పేదలకు సేవలు అందించారు. ఆయన ఆధ్వర్యాన ప్రతిరోజూ భోజనాలు వండించి, ప్యాకింగ్ చేసి రోడ్డు మీద ఉన్న బిచ్చగాళ్ళు, వలస కార్మికులకు అందించేవారు. పేదల కాలనీల్లో కరోనా టెస్టులు చేయించడానికి, వారికి వ్యాక్సిన్ వేయించడానికి, ముఖ్యంగా షీలా నగర్‌లో టెస్టింగ్ సెంటర్ ఏర్పాటు చేయించడానికి సుబ్బారావు విశేష కృషి చేశారు. కరోనా కాలంలో ఏ రోజూ ఇంట్లో ఉండలేదు. నిత్యం ప్రజల మధ్యనే ఉన్నారు.

## సుబ్బారావు కళ్లు సజీవం

బతికున్నప్పుడు చాలామంది ప్రజలకు ఉపయోగ పడతారు. కాని కామ్రేడ్ సుబ్బారావు బతికున్నప్పుడు నిత్యం ప్రజలు, కార్మికుల పక్షాన ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు చనిపోయిన తరువాత కూడా ప్రజలకు ఉపయోగపడేలా తన కళ్లు దానం చేశారు. సబ్బారావు కోరిక మేరకు ఆయన రెండు కళ్లను ఎల్‌వి ప్రసాద్ ఐ హాస్పిటల్ వారు సేకరించి తీసుకెళ్లారు.

## సుబ్బారావు కుటుంబం

సుబ్బారావుకు భార్య మణి, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఇద్దరు కుమారులు ఇంజనీరింగ్ పూర్తి చేసి ఉద్యోగంలో స్థిరపడ్డారు. కుమార్తెకి స్టీల్‌ప్లాంట్ ఉద్యోగికి ఇచ్చి వివాహం చేశారు.







# సుబ్బారావుతో 30 సంవత్సరాల పరిచయం

సుబ్బారావు గారితో నాకు దాదాపు 30 సంవత్సరాల పరిచయం. పోలీసులు ఆయనపై పెట్టిన అక్రమ కేసులు దాదాపు ఇరవై వరకు వాదించి గెలిపించాను. పార్టీలో నాకున్న అనుబంధంతో నేనెప్పుడూ పార్టీ నాయకులపై పెట్టిన కేసులు వాదించడానికి ఫీజు తీసుకోనూ లేదు. వారు ఇవ్వనూ లేదు. కానీ, సుబ్బారావు గారు మాత్రం ప్రతి కేసూ అయిపోయిన తర్వాత ఎంతో కొంత ఫీజు ఇచ్చేవారు. నేను వద్దని వారిస్తే వినేవారు కాదు. మేము పార్టీ తరపున శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుతూ, లాయర్ల శ్రమను దోచుకోవడం న్యాయం కాదు అనే వారు. ఇది వారి వ్యక్తిత్వానికి ఒక ఉదాహరణ. పార్టీ కార్యకర్తలకూ, సామాన్య ప్రజానీకానికీ ఎప్పుడూ అందుబాటులో ఉండే ఒక నాయకుడు సుబ్బారావు. కొన్ని విషయాల్లో రాజీ పడకుండా వివాదాలను పరిష్కరించేవారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడిన వ్యక్తి. సుబ్బారావు మరణం పార్టీకీ, సామాన్య ప్రజానికానికీ కాకుండా నాకు కూడా వ్యక్తిగతంగా చాలా బాధాకరం. పార్టీ నియమావళి, సిద్ధాం తాలు, పోరా టాలపై ఇద్దరి మధ్య జరిగిన అనేక వాద ప్రతివాదాలు నా కెప్పటికీ గుర్తిండి పోతాయి.

**బివి.రామాంజనేయరావు**
**అఖిల భారత న్యాయ వాదుల సంఘం**
**రాష్ట్ర ఉపాధ్యక్షులు**

## ప్రజా ఉద్యమాల సింధువు

ప్రజా ఉద్యమాల సింధువు
కష్టజీవుల అత్మ బంధువు
ఆత్మీయతే మీ వీలునామా
ఉద్యమమే మీ చిరునామా
పారిశ్రామిక వాడలోన
మరువలేము మీ అడుగు జాడ
మృదు మధుర భాషి
నిరంతర అన్వేషి
కార్మికోద్యమాల ఋషి
ప్రజానాట్యమండలి శ్రేయోభిలాషి
శ్రామిక జన నేస్తమా
ఎర్రజెండా ముఖచిత్రమా
అమరుడా! సుబ్బారావు
అందుకోండి అందుకొండి
మా ప్రజాకళాకారుల
అశ్రునయన స్వర నివాళి!

**- పిఎన్ఎం విశాఖ జిల్లా కమిటీ -**

# నిజాయితీగల నేత సుబ్బారావు

ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు, ఉద్యమాలు జరిపిన నిజాయితీగల నాయకుడు సుబ్బారావు. కార్మికుల సమస్యల పరిష్కారమే పరమావధిగా రాజకీయాలకు అతీతంగా వ్యవహరించేవారు. ఆయన లేనిలోటు ఎవరూ తీర్చలేనిది. ఆయన ఆశయాలతో ముందుకెళ్లడం కార్మికవర్గానికి ముఖ్యం. అసంఘటిత రంగ కార్మికులకు ఆయన చేసిన సేవలు మరువలేనివి. ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను.

**మంత్రి రాజశేఖర్, చైర్మన్,**
**విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ**

# సుబ్బారావు సేవలకు సలామ్

కామ్రేడ్ జి.సుబ్బారావు గారితో నాకు దాదాపు యాభై ఏళ్ళ సుధీర్ఘ ఉధ్యమ అనుబంధం ఉంది. కుటుంబపరంగా ఆత్మీయ సంబంధాలు ఉన్నాయి. బి.హెచ్.పి.విలో జరిగే సి.ఐ.టి.యు, సిపిఐ (ఎం) పార్టీ కార్యకర్తల, అభిమానుల సమావేశాలకు తన సోదరుడైన దివంగత డి.యస్.యన్. మూర్తి గారితో కలిసి ఆ సమావేశాల్లో పాల్గొంటున్న సందర్భాల్లో 1973 నుండి వ్యక్తిగతంగా తనతో సహచర్యం ఏర్పడి ఆయన మరణించేవరకు కొనసాగింది. 5, 6 నెలల క్రితం సుబ్బారావు తీవ్ర అనారోగ్యం పాలై కోలుకుంటూ తన కుమారుడి వద్ద హైదరాబాద్‌లో ఉన్నప్పుడు నేను, నా భార్య కనకదుర్గ, కుటుంబంతో వెళ్ళి పరామర్శించి వచ్చాను. ఇంతలో హఠాత్తుగా ఆయన మరణించినట్లు వార్త విని దిగ్భ్రాంతి చెందాను. మరిన్ని సంవత్సరాలు ఆయన జీవిస్తారని భావించాను. ఫోన్‌లో శ్రీమతి మణిని, వారి పిల్లల్ని పరామర్శించి దు:ఖంతో నా సంతాపాన్ని తెలిపాను. కోరి మరీ పార్టీ సభ్యత్వాన్ని పొందారు సుబ్బారావు. 1975, 80లలో బి.హెచ్.పి.విలో జరిగిన సుధీర్ఘ సమ్మె పోరాటం, లాకౌట్ వ్యతిరేక పోరాటంలోనూ, ప్రభుత్వ రంగ పరిశ్రముల సమ్మె పోరాటాలు పలు పర్యాయాలు జరగ్గా అన్నింటిలోనూ క్రియాశీలక పాత్ర వహించారు. తొలుత ఆటోనగర్‌లో జరిగిన సుధీర్ఘ సమ్మె పోరాటానికి కె.క్రిష్ణారెడ్డితో కలిసి పని చేశారు. స్టీల్‌ప్లాంట్ నిర్మాణ సమయంలో కాంట్రాక్టు కార్మికుల సమ్మె పోరాటాలు, ముఖ్యంగా గాయత్రి కంపెనీ కార్మికులపై పోలీసుల జరిపిన పోరాటాల్లో కూడా ముఖ్య భూమిక వహించారు. హిందుస్థాన్ జింక్, విశాఖ డెయిరీ, మున్సిపల్ కార్మికలు, గాజువాక కొండ ప్రాంతాల ప్రజానీకం స్థలాలు. ఇళ్ళ రక్షణ కొరకు సుందరయ్య, పలు కాలనీల ఏర్పాటులోనూ ప్రత్యక్ష నాయకత్వం వహించారు. షీలానగర్ కాలనీ సమస్యలు, హరిజన జగ్గయపాలెం సమస్యల పరిష్కారంలో గట్టి కృషి చేశారు. 1985లో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడిగా గాజువాక డివిజన్ కమిటీ కార్యదర్శిగా, సభ్యుడిగా సుధీర్ఘ కాలం సి.పి.ఐ (ఎం) అభివృద్ధికి కృషి చేశారు.విశాఖ మున్సిపల్ కార్మికుల నాయకుడిగా పనిచేస్తూ ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్ యూనియన్ అధ్యక్షుడిగా కూడా కార్మిక సమస్యల పరష్కారానికై పలు సమ్మె పోరాటాలు నడిపారు. గాజువాక పట్టణ పేదలు, అసంఘటిత కార్మికులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తెస్తూ కృషి చేశారు. గాజువాక జె.సత్తిరాజు భవన్ స్థల సేకరణ, నిర్మాణంలోనూ, ఇప్పుడు పనిచేస్తున్న సి.ఐ.టి.యు ఆఫీసులు ఆయన కృషికి, ప్రత్యేక శ్రద్ధతో చేసిన దానికి నిదర్శనాలు . సుబ్బారావు 2 ఏళ్ళ క్రితం మున్సిపల్ ఎన్నికల్లో పోటి చేసినప్పుడు ఆయన ప్రచారంలో పాల్గొన్నాను. సుబ్బారావుతో నాకు సుధీర్ఘ అనుబంధం, కలిసి పని చేసిన అనుభవాలు తెరలు తెరలుగా జ్ఞప్తికి వస్తున్నాయి. సుబ్బారావు అకాల మరణం బాధా కరం, విచా రకరం. నా నివాళి, శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను.

**- జంపాల శ్రీమన్నారాయణ,**
**సిపిఎం విశాఖ జిల్లా కమిటీ మాజీ సభ్యులు, సీనియర్ నాయకులు, హైదరాబాద్.**


అరుణాంజలి



సిపిఎం ఉద్యమనేతగా
అలుపెరగక పోరాడిన ఆదర్శనేత,
ఎంత కష్టమైనా పోరాడి సాధించి
ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం పొందిన
కా॥ జి.సుబ్బారావు గారికి
అరుణాంజలి ఘటిస్తూ.. మీ కుటుంబ సభ్యులకు
మా ప్రగాడ సానుభూతితెలియజేస్తున్నాము.

కామ్రేడ్ జి.సుబ్బారావు గారు
సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు
గౌరవ అధ్యక్షులు : గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్

వై.కమల | వై.అరుణ
వై.వీరభద్రరావు | ఎస్.కె.బాజ్జీ
వై.రమేష్

ఆటోనగర్ స్థానిక శాఖ



శ్రద్ధాంజలి

సిపిఎం ఉద్యమనేతగా
అలుపెరగక పోరాడిన అదర్శనేత,
ఎంత కష్టమైనా పోరాడి
ప్రజల హృదయాల్లో
సుస్థిర స్థానం పొందిన
కా॥ జి.సుబ్బారావు గారికి
అరుణాంజలి ఘటిస్తూ..
మీ కుటుంబ సభ్యులకు మా ప్రగాడ
సానుభూతి తెలియజేస్తూ...

కామ్రేడ్ జి.సుబ్బారావు గారు
సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు-గాజువాక

M.V.R. DEGREE & PG COLLEGE
(An Institution of Priyadarshini Education Academy)
Affiliated to Andhra University
Recognised by APSCHE & UGC NAAC Re-Accredited College
Shamika Nagar, Gajuwaka, Visakhapatnam - 26. A.P.
Ph : 0891-2516124, 2512891, 9866661134 / 35 / 36,
Website : www.mvreducation.com
E-Mail : mvrcolleges@yahoo.com



శ్రద్ధాంజలి

అను నిత్యం తపిస్తూ, అధ్యయనం చేస్తూ,
చైతన్య పరుస్తూ,
నిత్యం మా ముందు కదలాడే మిత్రమా
కా॥ జి.సుబ్బారావు గారు మీరు లేనిలోటు
పూడ్చలేనిదని తెలుసు... అయినా మీ స్ఫూర్తి మమ్మల్ని
ముందుకు నడిస్తూనే ఉంటుంది.
కామ్రేడ్ మీకివే మా కన్నీటివీడ్కోలు

కామ్రేడ్ జి.సుబ్బారావు గారు
సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు, గాజువాక

| | | |
|---|---|---|
| NAIDU GCS Chief Patron | RAJU PSN Vice President | SATYAVATHI Y Secretary |
| KRISHNA MOHAN K Jr. Secretary | SUBBARAJU SVS Treasurer | SRINIVAS A Member |
| SATYA RAO S Member | SRINIVASA RAO SDVS Member | VENKATESWARA RAO N Member |

SUWA
SHEELANAGAR UPKEEP & WELFARE ASSOCIATION
Regd. No. 170 / 2011
COLONY VASULU

# సుబ్బారావు అంతిమ యాత్ర దృశ్యాలు

సుబ్బారావు అంతిమయాత్రలో పాల్గొన్న నాయకులు, అభిమానులు

సుబ్బారావు భౌతికకాయం వద్ద నివాళి అర్పిస్తున్న లోకనాథం, జగ్గునాయుడు

సుబ్బారావు భౌతికకాయం

సంతాపం తెలుపుతున్న నాయకులు, కార్యకర్తలు, స్థానిక వాసులు

సంతాప సభలో మాట్లాడుతున్న జగ్గునాయుడు

సుబ్బారావు అంతిమయాత్రలో భాగంగా సాగుతున్న బైకు ర్యాలీ


## శ్రద్ధాంజలి

సిపిఎం ఉద్యమనేతగా
అలుపెరగక పోరాడిన అదర్శనేత,
ఎంత కష్టమైనా పోరాడి
ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం పొందిన
కా॥ జి.సుబ్బారావు గారికి
అరుణాంజలి ఘటిస్తూ..
మీ కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ
సానుభూతి తెలియజేస్తూ...

కామ్రేడ్ జి.సుబ్బారావు గారు
సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు-గాజువాక

మీ
డా॥ ఎం.రమేష్ కుమార్
కుటుంబ సభ్యులు
మరియు సిబ్బంది

Dr. Manchala Ramesh Kumar
M.B.B.S. Dip.Diab (Yugoslavia)
Post Doctoral
C.C. Diabetic Foot Surgery (AIMS)

MVR DIABETES - FOOT CARE & EMERGENCY HOSPITAL
100 Feet Road, Opp. GVMC Zone-VI Office, Chinagantyada, Gajuwaka,
Visakhapatnam-26. Ph: 98488 42728, 98488 46598

## శ్రద్ధాంజలి

కార్మిక ఉద్యమనేతగా
అలుపెరగక పోరాడిన అదర్శనేత,
ఎంత కష్టమైనా పోరాడి
ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం పొందిన
కా॥ జి.సుబ్బారావు గారికి
అరుణాంజలి ఘటిస్తూ..
మీ కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ
సానుభూతి తెలియజేస్తూ...

కామ్రేడ్ జి.సుబ్బారావు గారు
సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు-గాజువాక

M/s A. APPALA SURI & CO.
CIVIL ENGINEERING CONSTRUCTION
D.No.27-46-46/10, SF-301, Sunrise Apartments, 'Y'Junction
Old Karnavanipalem, Gajuwaka, Visakhapatnam-44
Cell : 98663 13394, 90002 72961
E-mail : appalasuri123@gmail.com

# శిష్యురాలినని చెప్పడం గర్వంగా ఉంది...

షీలానగర్‌లో మొదటిసారి మా గృహప్రవేశం సందర్భంగా నన్ను మన పార్టీ సభ్యురాలేనని సుబ్బారావుకు శరత్‌చంద్ర పరిచయం చేశారు. అప్పటినుంచి పార్టీ, కుటుంబం, యూనియన్ పరంగా కలిసే అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 1998లో రెండు నెలలపాటు తాగునీటి సమస్య ఉత్పన్నమైతే మున్సిపల్ కార్యాలయం వద్దకు రెండు బస్సుల్లో వెళ్లి ధర్నా చేశాం. ఎల్‌ఐజి హౌసింగ్ కాలనీని రైల్వేశాఖ తీసుకుంటుందని తెలిసి పెద్ద ఆందోళన చేపట్టాం. హెచ్‌జె.పాలెం, విసి కాలనీలో వరదముంపు సమస్యపై పోరాడాం. హైవే స్థలాల సమస్యలపై ఆందోళన చేపట్టాం. నగరంలో ఎక్కడ ఏ సమస్య వచ్చినా పరిష్కారంలో సుబ్బారావు భాగస్వాములయ్యేవారు.

ఐద్వా జిల్లా అధ్యక్షురాలిగా నేను ఉన్నప్పుడు జివిఎంసికి ఎస్.పుణ్యవతి వచ్చినప్పుడు నేనెలా పనిచేస్తున్నానని సుబ్బారావు అడిగినప్పుడు, మీ శిష్యురాలే కదా, మీలాగానే పనిచేస్తోందని పుణ్యవతి అన్న క్షణాలు ఇప్పటికీ నేను మరిచిపోలేను. అదీ సుబ్బారావుతో ఉద్యమాలు, పోరాటాల పరంగా మాకున్న బంధం. 2019లో షీలానగర్ అసోసియేషన్(ఎస్‌యువిఎ) అధ్యక్షులుగా సుబ్బారావు, కార్యదర్శిగా నేను పనిచేశాం. ఇటీవల కాలంలో ఆరోగ్యసమస్యలు వచ్చినా అనేక సమస్యలపై పోరాటంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని మిగిలిన వారిలో ఉత్తేజాన్ని నింపేవారు. సుబ్బారావు కు టుంబంతో మా కుటుంబానికి సాన్నిహిత్య సంబంధం ఉంది. ఆయన ఆశయసాధనకు కృషి చేస్తా.

**వై.సత్యవతి, జిల్లా కార్యదర్శి**
**ఐద్వా, విశాఖపట్నం.**

# గురువు, మార్గదర్శి

గాజువాక జోన్ సిఐటియులో మా ఇద్దరి బంధం విడదీయలేనిది. ఆయన యూనియన్ జోన్ కార్యదర్శిగా ఉన్నపుడు, నేను సభ్యుడిగా ఎక్కడికి వెళ్లినా ఇద్దరం కలిసే వెళ్లేవాళ్లం. తమ్ముడిగా చూసుకున్నారు. సొంతవారికైనా, కార్మికుడికైనా ఏ కష్టం వచ్చినా వెంటనే అక్కడ ప్రత్యక్షమై తన సొంతపనిగా భావించి పరిష్కరించేవారు. సమస్యలపై అవగాహన, వాటి పరిష్కారంలో చూపిన చొరవ, చిత్తశుద్ధిని చూసి ఎంతో నేర్చుకునే వాడిని, అతనితో కలిసి వెళ్లినచోట గౌరవ మర్యాదలు దక్కాయి. సుబ్బారావు వచ్చారంటే సమస్య పరిష్కారమైనట్టేనన్న నమ్మకం అందరిలోనూ ఉండేది. అదే విధంగా పనులు చేసేవారు, చేయించే వారు. తాను ఎక్కడికైనా వెళ్లలేని పరిస్థితుల్లో ఆ పనికి తనను పురమాయించేవారు. అక్కడికి వెళ్లి సుబ్బారావు పేరు చెబితే ఆటోమేటిక్‌గా సమస్య పరిష్కారమైపోయేది. చివరకు అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉన్న సమయంలోనైనా, లేకుంటే కార్మిక సమస్యల కోసం జరిపిన పోరాటంలో భాగంగా జైలుకు వెళ్లిన సందర్భంలోనైనా, ఆయన లేని పరిస్థితుల్లో ఆయన సూచనల మేరకు అక్కడికి వెళ్లి సమస్యలను పరిష్కరించేలా నన్ను ప్రోత్సాహించారు. నేటికీ సమాజంలో కొన్నిచోట్ల గౌరవ మర్యాదలు ఉన్నాయంటే, అవి సుబ్బారావు సహచరుడిని కావడం వల్లేనని చెప్పుకోవడం నాకు గర్వంగానే ఉంటుంది. జీవితాంతం గుర్తుంచుకోదగిన సహచరుడిని కోల్పోవడం చాలా బాధాకరం. ఆయన ఆశయసాధనకు కృషిచేస్తూ జీవితాంతం గుర్తు పెట్టుకోవడమే ఇపుడు కర్తవ్యం.

**కెవి.రమణ, సిఐటియు నేత**
**గాజువాక డివిజన్**

# నిఖార్సైన కమ్యూనిస్ట్ సుబ్బారావు

దాదాపు 12 సంవత్సరాల క్రితం మా బంధువులపై వారి కోడలు గాజువాక పోలీసుస్టేషన్‌లో 498 ఎ కేసు పెట్టారు. దీంతో మా బంధువులు విజయవాడ నుంచి గాజువాక వచి నాకు ఫోన్ చేశారు. నేను సుబ్బారావుకు ఫోన్ చేసి విషయం చెప్పారు. బంధువులు కోడలిని బాగా చూసుకునేవారని, ఆస్తి పంచలేదని కేసు పెట్టినట్లు వివరంగా చెప్పాను. సిఐ రాగానే ఫోన్ చేయండి నేను వస్తానని సుబ్బారావు చెప్పారు. సిఐ రాగానే ఫోన్ చేశాం. అదిగో సుబ్బారావు వస్తున్నారు అన్నాను నేను. తెల్ల బట్టలతో వెంట కొంతమంది మందిమాగాదులతో వస్తారని మా బంధువులు ఊహించుకున్నారు. ఎక్కడ సుబ్బారావు గారు? అని బంధువులు ప్రశ్నించారు. అదిగో ఆ వస్తున్న వారే సుబ్బారావు అని చెప్పాను. సింపుల్‌గా స్పీడ్‌గా సుబ్బారావు వచ్చేశారు. వస్తూ వస్తూనే రండమ్మా అని సిఐ రూంలోకి తీసుకెళ్లారు. సిఐ లేచి నిలబడి సుబ్బారావు గారూ నమస్కారం.. రండి కూర్చోండి అన్నారు సిఐ. సిఐ మాతే ఒకటే మాట చెప్పారు. 'అమ్మా నా రూమ్ లోకి ఎవరైనా సరే పర్మిషన్ తీసుకొని రావాల్సిందే. ఒక్క సుబ్బారావు గారే ఎప్పుడంటే అప్పుడు పర్మిషన్ లేకుండా రావచ్చు. ఆయన నిజాయతీకి నేను ఇచ్చే గౌరవం ఇది అని చెప్పారు'. ఈ మాట విని మా బంధువులు ఆశ్చర్యపోయారు. కూర్చుని మాట్లాడి పది నిమిషాల్లో వివాదాన్ని సెటిల్ చేశారు. ఇలాంటి నిజాయతీపరుల వల్ల సిపిఎం ప్రతిష్ట పెరుగుతుంది అనటంలో ఎంత మాత్రం సందేహం లేదు. సుబ్బారావు నిజాయతీ, నిబద్ధతకు ఎవరైనా సెల్యూట్ చేయాల్సిందే. ఆరోగ్యం సహకరించకపోయినా, డాక్టర్లు రెస్ట్ తీసుకోమన్నా లెక్క చేయకుండా పోరాటంలో పాల్గొన్న నిఖార్సైన కమ్యూనిస్ట్ సుబ్బారావు. ఆయనకు నా శ్రద్ధాంజలి.

**- ఎం.అన్నపూర్ణ,**
**కాకాని నగర్**







# అజాత శత్రువు సుబ్బారావు

సుదీర్ఘకాలం ప్రజాసేవలో సుబ్బారావు పనిచేశారు. ఏ సమయంలోనైనా సరే కార్మికులు, కర్షకులు ఏ సమస్యతో వెళ్లినా పరిష్కరించేందుకు ముందుండేవారు. తక్కువ వేతనాలతో పనిచేసే అసంఘటిత రంగ కార్మికుల సమస్యలపై అత్యధిక సమయం కేటాయించేవారు. పేద ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, ప్రజానాయకుడిగా పేరు ప్రఖ్యాతులు సాధించుకున్నారు. అందరితో కలిసిమెలిసి, ఉన్నంతలో సమస్యల పరిష్కారానికి అజాతశత్రువుగా కృషి చేసేవారు. కూర్మన్నపాలెం పరిధిలోని రాసాలమ్మ కాలనీ, రాజీవ్‌నగర్ తదితర ప్రాంతాలలో పేదవాళ్లకు ఇళ్ల పట్టాల పంపిణీలో అక్రమాలు, ముడుపుల బాగోతం లేకుండా, అధికారులకు కేవలం కొబ్బరి బోండాలు ఖర్చు మాత్రమే పెట్టి అందరికీ పట్టాలు అందించారు. ఆ సమయంలో నేనూ అక్కడే ఉన్నాను.

**కెఎం.శ్రీనివాసరావు,**
**జిల్లా అధ్యక్షులు, సిఐటియు**

# సమస్యల పరిష్కారంలో దిట్ట

స్టీల్‌ప్లాంట్ కార్మికుల సమస్యలపైనా, రెవెన్యూ, పోలీస్ శాఖలతో ఎవరికి, ఎటువంటి సమస్యలు వచ్చినా వాటిని పరిష్కరించేందుకు సహకరించేవారం. వ్యక్తిగతంగా నేను చదువుకునే సమయం నుంచి ఆయన నాకు తెలుసు. అప్పట్లో బిహెచ్‌పివిలో ఉద్యోగం చేసేవారు. తర్వాత కాలంలో సుందరయ్య కాలనీలో పార్టీ నిర్మాణం కోసం, కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం ఆయనతో కలిసి పనిచేశాను. గాజువాక పరిసర ప్రాంతాల్లో యూనియన్ అభివృద్ధికి ఎంతగానో తోడ్పడ్డారు.

**రామస్వామి.**
**స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి**

# మీటింగుల సుబ్బారావు

మూడున్నర దశాబ్ధాలుగా జి సుబ్బారావు నాకు తెలుసు. బిహెచ్‌పివిలో ఉద్యోగం చేసే సమయంలో ఆయనను మీటింగుల సుబ్బారావు అనేవారు. సిఐటియు, సిపిఎంలో వివిధ స్థాయిలలో పనిచేశారు. సిపిఎం జిల్లా కమిటీలోనూ, సిఐటియు జిల్లా ఆఫీస్ బ్యారర్‌గా సుబ్బారావుతో కలిసి పనిచేసిన అనుబంధం ఉంది. మున్సిపల్ కార్మికుల రాష్ట్ర నాయకుడిగా ఆయన చేసిన కృషి మరువలేనిది. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నా, కార్మిక సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేసిన నిజమైన కార్మిక నాయకుడు. ఓ మంచి నాయకుడిని కోల్పోయాం. సుబ్బారావు ఆశయసాధన దిశగా ముందుకెళ్దాం.

**జె.అయోధ్యరాం,**
**సిఐటియు, స్టీల్ జోన్ గౌరవాధ్యక్షులు**

# అలుపెరుగని కమ్యూనిస్టు

సుబ్బారావుతో 1970 నుంచి పరిచయం ఉంది. అప్పట్లో ఆయన ఉద్యోగం చేసేవారు. నేను కళాశాలలో చదువుకునేవాడిని. తర్వాత 1986, 87 సమయంలో ఆయన సిఐటియు, నేను సిపిఐ తరపున గాజువాక నియోజకవర్గంలో పనిచేశాం. గాజువాక పారిశ్రామిక ప్రాంతంలో వామపక్ష పార్టీలను ప్రజల్లోకి తీసుకువెళ్లి బలపరిచాం.. గాజువాక పంచాయతీగా ఉన్నప్పుడే పారిశుధ్య కార్మికులతో యూనియన్ ఏర్పాటుచేసి, వారి కోసమే మూడు దశాబ్ధాలుగా పనిచేశారు. అలుపెరగని కమ్యూనిస్టు సుబ్బారావు. అందరూ పండుగల జరుపుకునేందుకు ఇంట్లో ఉంటే, ఆయన మాత్రం ప్రజా సమస్యలపై రోడ్లపై కూర్చొని నిరసనలు తెలిపేవారు.

**ఎజె. స్టాలిన్, సిపిఐ నేత, కార్పొరేటర్**

# కార్మిక బాంధవుడు సుబ్బారావు

ఏదైనా సమస్య వచ్చిందంటే, అది పరిష్కారమయ్యే వరకు పోరాడే నైజం సుబ్బారావుది. పేదలు, సామాన్యులకు అందుబాటులో ఉంటూ, కార్మికుల కష్టాలను దగ్గరుండి చూసి, వాటి పరిష్కారానికి చొరవ చూపే నిజమైన ప్రజా, కార్మిక నాయకుడు. ఆటోనగర్, మున్సిపల్, తోపుడు బళ్లు, ఇలా వివిధ రంగాల కార్మికుల పక్షాన నిలబడి, వారి సమస్యల పరిష్కారానికి పోరాడే నిస్వార్ధ నాయకుడు. దాదాపు మూడు దశాబ్ధాలపాటు సుబ్బారావుతో అనుబంధం కార్మికుల సమస్యలు ఎన్నింటినో పరిష్కరించిన సుబ్బారావుకు నివాళి.

**డి ఆదినారాయణ,**
**జాతీయ ప్రధాన కార్యదర్శి,**
**ఎఐటియుసి**



# అమృతమూర్తికి అశ్రుతాంజలి

జననం : 1947

మరణం 01-04-2023

## కామ్రేడ్ జి.సుబ్బారావు గారు

గౌరవ అధ్యక్షులు : గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్

గౌరవ అధ్యక్షులు : ఆటోనగర్ ఎంప్లాయిస్ యూనియన్

సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు - గాజువాక

మీ దృఢ సంకల్పం, కార్యదక్షత మాకు ఆదర్శనీయం... మీ ఆలోచనా దృక్పథం మాకు స్ఫూర్తిదాయకం.
మీరు పంచిన ప్రేమామృత, మాధుర్యాలు ఎన్నిటికీ మరువలేనివి మీరు మా నుండి భౌతికంగా దూరమైనా...
మీ మధురస్మృతులు మా మదిలో మెదులుతూనే ఉంటాయి.

**భార్య: జి.బి.జి.ఎం. లక్ష్మి (మణి)**

| కుమారులు | కోడళ్ళు |
|---|---|
| జి.సతీష్‌బాబు | జి.శిరీష |
| జి.శిరీష్‌బాబు | జి.అనూష |

**మనవళ్ళు**
జి.ఎస్.ఎస్.ఎస్.సాకేత్, జి.వి.పి.సుషాంత్
జి.ఎస్. అభిరామ్, జి.ఎస్.ఎల్.దీక్షిత

| కుమార్తె | అల్లుడు |
|---|---|
| బి. రామసుబ్బలక్ష్మి | బి.సుబ్రహ్మణ్యకుమార్ |

**మనవళ్ళు**
బి.శ్రీరామ సుధీర్, బి.శ్రీమణి సుభాష్

**మరియు కుటుంబసభ్యులు**

పెద్దకర్మ : తేదీ 12-4-2023 (బుధవారం) మా స్వగృహము నందు మ॥ 12గం॥ల నుండి షీలానగర్, పోస్ట్ ఆఫీస్ గ్రౌండులో పెద్దకర్మ జరుపబడునని తెలియజేస్తున్నాము.